మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 139 గురువారం 8 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌పై సందిగ్ధం

ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో కొంత చర్చ

త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నా యి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశపెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది.

3

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి

విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య

పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

3

గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి

రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు

దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి

దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు

జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం

జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు

పనులు పరిశీలించాక... మీడియాతో చంద్రబాబు

ఏలూరు : గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం

మిగతా 2 లో

పోలవరం 87శాతం పనులు పూర్తి

2

అధికారులతో కలిసి పనులు పరిశీలన

మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

పనులపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

అమరావతికి చట్టబద్ధత కల్పించండి

అమిత్ షాకు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ

పార్లమెంటులో బిల్లు పెట్టాలని విజ్ఞప్తి

జీ-రామ్-జీ పథకం నిధుల వాటాపై

వెసులుబాటు కల్పించాలని విన్నపం

రాష్ట్రానికి కేంద్ర సహకారం

కొనసాగించాలని కోరిన ముఖ్యమంత్రి

2

జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం

అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం

యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం

మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం

విశాఖపట్నం : అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటిశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి

మిగతా 2 లో

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

ప్లాంట్ భూములు ఎవ్వరికీ కేటయించేది లేదు

భోగాపురం క్రెడిట్ కావాలంటే వైకాపా తీసుకోవచ్చు

అన్ని వైఫల్యాల క్రెడిట్ కూడా తీసుకుంటే మంచిది

మీడియాతో లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు

2

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు ఉగ్రవాదుల హతం

వివరాలు 3వ పేజీలో

అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది

భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

వివరాలు 3వ పేజీలో

అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

వడ్డమానులో ప్రారంభించిన మంత్రి నారాయణ

లక్షన్నర వరకు రుణమాఫీకి మంత్రి హామీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణ ప్రారంభమైంది. తుళ్లూరు మండలం వడ్డమానులో మంత్రి నారాయణ ఈ ప్రక్రియను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లోని ఏడు గ్రామాల రైతుల

మిగతా 2 లో

ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

వివరాలు 3వ పేజీలో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

మొదటి పేజీ తరువాయి

సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్దాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు.

రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్వితే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పోలవరం 87శాతం పనులు పూర్తి

అధికారులతో కలిసి పనులు పరిశీలన

మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం

పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

అమరావతి : పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ఏరియల్ సర్వే చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో చంద్రబాబు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశిరచుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు.. విజయవాడకు బయలుదేరనున్నారు.

అమరావతికి చట్టబద్ధత కల్పించండి..

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించిన ఆయన, అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని ప్రధానంగా విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పర్యటనను ముగించుకుని నేరుగా ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు, అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, అమరావతిని ఏపీ రాజధానిగా ఖరారు చేస్తూ పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి చట్టబలం కల్పించాలని కోరారు. ఇలా చేయడం వల్ల రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని ఆయన వివరించారు. అలాగే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన 'జీ-రామ్-జీ' పథకంలోని నిబంధనలపైనా చంద్రబాబు చర్చించారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాను 60:40 నిష్పత్తికి మార్చడం వల్ల, ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని, ఈ విషయంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న సహకారానికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా మద్దతును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు.

అమరావతిలో రెండో విడత భూ సమీకరణ

మొదటి పేజీ తరువాయి

నుంచి ప్రభుత్వం సుమారు 16,666 ఎకరాలను సమీకరించనుంది. ఇందుకోసం ఈ రైతుల నుంచి అయి కార పత్రాలను అధికారులు స్వీకరణ చేపట్టారు. ఈ ఏడు గ్రామాల రైతుల నుంచి స్వీకరించే భూమిని అంతర్జాతీయ క్రీడా పోటీల కోసం వినియోగిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడే ఒలంపిక్స్ నిర్వహణ కూడా జరుగుతుందని అన్నారు. రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అయి కరించారని మంత్రి చెప్పారు.ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని భూ సమీకరణ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. గతంలో భూసమీకరణలో భాగంగా స్థానిక రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇప్పుడు కూడా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ అడిగారని, సిఎం చంద్రబాబుతో ఈ విషయమై మాట్లాడానని

తెలిపారు. ముఖ్యమంత్రి దీనికి అయి కరించారనీ, ఈ నెల 6 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నామని ప్రకటించారు. రూ.1.50 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయనున్నామన్నారు. రైతులు భూములపై తీసుకున్న రుణాలను గతంలో రూ.1.5 లక్షల వరకు మాఫీ చేశారని, ఇప్పుడు కూడా అలాంటి ప్రయత్నం జరగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు. ఎన్ ట్రిబ్యునల్‌కు వెళ్ళడం, నిధులు విడుదల చేయవద్దని వరల్డ్ బ్యాంక్‌కు లేఖలు రాయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. గ్రామాల్లోని అంతర్గత నిర్మాణాలు, రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రావణ్ కుమార్ సూచించారు హరిశ్చంద్రపురం ఈనాం భూములు విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని, తాడికొండ నియోజకవర్గంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 3 గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

మొదటి పేజీ తరువాయి

మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్షించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్ధిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

విశాఖపట్నం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప, మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికే తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ధి పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

విజయవాడ : జిల్లాలోని చందర్లపాడు మండలం విపరింతలపాడులో ఒక మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. ప్రేమ పేరుతో అదే గ్రామానికి చెందిన జాషువా(21) అనే యువకుడు బాలికను మోసం చేశాడు. 14 ఏళ్ల మైనర్ బాలిక.. పక్క గ్రామంలో ప్రభుత్వ వసతీ గృహంలో ఉంటూ జడ్పీహెచ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా సెలవులకు స్వగ్రామానికి వచ్చింది. అదే గ్రామంలో ఉంటున్న జాషువా అనే యువకుడు బాలికను ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. డిసెంబర్ 26న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి అత్యాచారం చేశాడు. అనంతరం ఈ విషయం ఎవరికి చెప్పినా ఇద్దరు కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తా అని బెదిరించాడు. బాలిక ఆనారోగ్యంగా ఉండటంతో ఆమె తల్లి ఏం జరిగిందని ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. తల్లిదండ్రులు గ్రామ పెద్దలను ఆశ్రయించగా అక్కడ రాజీ కుదరకపోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం

మరో నలుగురిని విచారించేందుకు అనుమతి

విజయవాడ : గత కొన్ని నెలల నుంచి సంచలనంగా మారిన విజయవాడ నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురుని విచారించిన ఎక్సైజ్ కోర్టు తాజాగా మరో నలుగురిని విచారించేందుకు అనుమతినిచ్చింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువు, విజయవాడ కేంద్రంగా వెలుగు చూసిన నకిలీ మద్యం రాకెట్‌లో ప్రధాన నిందితులకు సహకరించిన వారిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. తాజాగా నకిలీ మద్యం కేసులో బాలాజీ , తలారి రంగయ్య , సుదర్శన్ , ప్రసాద్ లను శుక్రవారం నుంచి సోమవారం వరకు కస్టడీకి ఎక్సైజ్ కోర్టు అనుమతినిచ్చింది. నిందితుల నుంచి మరింత కీలక సమాచారాన్ని సేకరించాల్సిన అవసరం ఉందని భావించిన ఎక్సైజ్ కోర్టు.. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈ కస్టడీని అనుమతించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన సోదరుడు జోగి రాములను పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నలుగురి కస్టడీ ద్వారా నకిలీ మద్యం కేసులో మరిన్ని కీలక అధారాలు లభిస్తాయని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు.

అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది

భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

న్యూఢిల్లీ : ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికాలోకి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్ : జమ్ముకశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఇద్దరు ముగ్గురు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్టు సమాచారం అందడంతో గాలింపు చర్యలు జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో బిలావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కమద్ నల్లా సమీపంలో ఒక టెర్రరిస్టును స్థానికులు గుర్తించారు. ధన్ను పరోల్ వద్ద కూడా ఉదయం అతన్ని చూసినట్టు అధికారులకు సమాచారం అందింది. దీంతో అదనపు బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఎస్ఓజీతో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు జమ్మూ ఐజీపీ భీమ్ సేన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఏడాది భద్రతా బలగాలు చేపట్టిన తొలి కీలక ఆపరేషన్ ఇదేనని, జమ్మూ ఐజీ, కథువా ఎస్ఎస్పీ శర్మ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారని భద్రతా బలగాలు తెలిపాయి. ప్రస్తుతం ఎదురెదురు కాల్పులు కొనసాగుతున్నాయి.

చైనా, రష్యా, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

తమిళనాట మారుతున్న సమీకరణాలు

అన్నాడీఎంకే కూటమిలోకి పీఎంకే

చెన్నై : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి తో పట్టలి మక్కల్ కట్టి పిఎంకె చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్' అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

కేంద్ర బడ్జెట్‌పై సందిగ్ధం

- ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో కొంత చర్చ
- త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశపెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద పక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూనగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి ● విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

గ్రీన్‌ల్యాండ్ స్వాధీనానికి ఎత్తుగడలు

పావులు కదుపుతున్న ట్రంప్

వాషింగ్టన్: వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్భంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కోనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్భంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

ఉగ్రవాదులకు అడ్డాగా పాక్

పాకిస్థాన్‌లో లష్కరే, హమాస్ నాయకుల సమావేశం

సంచలన వీడియో వైరల్

ఇస్లామాబాద్: ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ నైజం మరోసారి బయటపడింది. ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా, హమాస్ నేతలు ఇటీవల పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో సమావేశమయ్యారు. పాకిస్థాన్ మర్కజే ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) నిర్వహించిన ఈ సమావేశంలో హమాస్ సీనియర్ కమాండర్ నాజీ జహీర్ హాజరయ్యాడు. లష్కరే కమాండర్ రషీద్‌అలీ సంధుతో భేటీ అయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అమెరికా నిషేధించిన రెండు ఉగ్రవాద సంస్థలు ఒకేచోట సమావేశం కావడం సంచలనవుతుండగా, రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది. అమెరికా నిషేధించిన రెండు ఉగ్రవాద సంస్థలు ఒకేచోట సమావేశం కావడం సంచలనవుతుండగా, రెండు ఉగ్రవాద గ్రూపుల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడమే ముఖ్య ఉద్దేశంగా ఈ సమావేశం జరిగినట్టు తెలుస్తోంది.

పాకిస్థాన్‌తో జహీర్ సంబంధాలు

పాకిస్థాన్‌తో నాజీ జహీర్‌కు ఉన్న సంబంధాలు కొత్తవి కావు. 2025లో ఆయన పలువురు హమాస్ నేతలతో కలిసి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) వెళ్లాడు. ఇది పహల్గాం ఉగ్రదాడికి ముందు జరిగింది. పీఓకే పర్యటన సందర్భంగా భారత వ్యతిరేక ర్యాలీలో లష్కరే తొయిబా, జైషే మొహమ్మద్ కమాండర్లతో కలిసి జహీర్ పాల్గొన్నాడు. 2024 జనవరిలో కరాచీని జహీర్ సందర్శించాడు. 2024 ఏప్రిల్‌లో ఇస్లామాబాద్ పర్యటించాడు. ఇస్లామాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సన్మానం అందుకున్నాడు. ఇవేకాకుండా, 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రదాడి జరిపిన తర్వాత వారం రోజులకు నాజీ జహీర్ పాకిస్థాన్‌కు వెళ్లాడు. జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం అధిపతి మౌలానా ఫజల్ ఉర్ రెహ్మాన్‌ను కలిశాడు.

సంపాదకీయం

ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్!

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పుంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరి స్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుం టూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారింది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉ క్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వ-రలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదిరితే మళ్లీ బ్రిటిష్ తరహా సా-మ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.



కంచర్ల అచ్యుత్ రావు

ఎడిటర్

రష్యా నుంచి భారత్‌కు- రూ.15లక్షల కోట్ల విలువైన చమురు దిగుమతులు

ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తరువాత- రష్యా నుంచి భారీగా పెరిగిన భారత్ చమురు దిగుమతులు

రష్యా నుంచి భారత్ చేసుకుంటున్న చమురు దిగుమతుల గురించి ఐరోపాకు చెందిన ప్రముఖ థింక్ ట్యాంక్ 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్' (CREA) తాజాగా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించిన నాటి నుంచి భారత్ సుమారు 144 బిలియన్ యూరోలు (రూ.15 లక్షల కోట్లు) విలువైన ముడి చమురును దిగుమతి చేసుకున్నట్లు తెలిపింది. అంతేకాదు 2022 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా చమురు విక్రయాల ద్వారా రష్యా దాదాపు 1 ట్రిలియన్ యూరోల ఆదాయాన్ని ఆర్జించినట్లు ఆ సంస్థ అంచనా వేసింది.

రెండో స్థానంలో భారత్

సీఆర్ఈఏ నివేదిక ప్రకారం, రష్యా నుంచి చమురు కనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 2026 జనవరి 3 వరకు చైనా మొత్తంగా 293.7 బిలియన్ యూరోల విలువైన శిలాజ ఇంధనాలను రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇందులో 21.3 బిలియన్ యూరోల చమురు, 42.7 బిలియన్ యూరోల బొగ్గు, 40.6 బిలియన్ యూరోల విలువైన గ్యాస్ ఉంది. భారతదేశం 162.5 బిలియన్ యూరోల విలువైన ఇంధనాలకు కొనుగోలు చేసింది. అందులో 143.88 బిలియన్ యూరోల చమురు, 18.18 బిలియన్ యూరోల విలువైన బొగ్గు ఉన్నాయి. ఇక యూరోపియన్ యూనియన్ (ఈయూ) మొత్తం 21.81 బిలియన్ యూరోల విలువైన శిలాజ ఇంధనాలను కొనుగోలు చేసింది. అందులో చమురు (106.3 బిలియన్ యూరోలు), గ్యాస్ (108.2 బిలియన్ యూరోలు), బొగ్గు (3.5 బిలియన్ యూరోలు) ఉన్నాయి.

యుద్ధానికి నిధులు అలా వస్తున్యాయ్!

"2026 జనవరి నాటికి రష్యా శిలాజ ఇంధనాల అమ్మకం ద్వారా ఏకంగా 1 ట్రిలియన్ యూరోలను సంపాదించింది. ఈ ఆదాయం ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధానికి నిధులుగా మారుతోంది" అని సీఆర్ఈఏ పేర్కొంది.

ఆంక్షలు ఉన్నా డోంట్ కేర్!

ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమయ్యాక, రష్యాపై అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్ మొదలైన జీ7 దేశాలు, ఈయూ కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధించాయి. అయితే ఈ ఆంక్షలు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానం ద్వారా చేసినవి కావు. దీనితో చైనా, భారత్, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా మొదలైన దేశాలు రష్యా నుంచి చమురును, ఇతర శిలాజ ఇంధనాలను కొనుగోలు చేస్తున్నాయి. అంతేకాదు నాటో సభ్య దేశమైన టర్కీ, ఈయూకు చెందిన సెర్బియా కూడా అమెరికా తదితర దేశాలు పెట్టిన ఆంక్షలను అమలు చేయడానికి నిరాకరించాయి.

దిగుమతులు తగ్గించిన భారత్

గతంలో భారత్ తన ముడి చమురు అవసరాల కోసం ఎక్కువగా మధ్యప్రాచ్య దేశాలపై ఆధారపడేది. కానీ ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలయ్యాక రష్యా చాలా తక్కువ ధరకే చమురు ఎగుమతి చేస్తామని ఆఫర్ ఇచ్చింది. దీనితో భారత్ తన దిగుమతులను 1 శాతం నుంచి ఏకంగా 40 శాతానికి పెంచింది. అయితే 2025 నవంబర్ 22న రష్యా చమురు సంస్థలైన రోస్నెఫ్ట్, లుకోయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించడంతో, భారత్ తప్పని పరిస్థితుల్లో తన దిగుమతులను తగ్గించుకుంది. ప్రస్తుతం భారత్ చమురు కొనుగోళ్లలో రష్యా వాటా 25 శాతానికి పడిపోయింది. ప్రధానంగా యూరోప్‌కు చమురును ఎగుమతి చేసే రిలయన్స్ ఇండస్ట్రీస్ తప్పనిసరి పరిస్థితుల్లో రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేసింది. వాస్తవానికి 2023 జులై నాటికి 189.07 మిలియన్ యూరోల ఉన్న భారత్ చమురు దిగుమతులు, 2026 నాటికి 72.92 మిలియన్ యూరోలకు తగ్గిపోయాయి.

అమెరికా ఆంక్షల ఎఫెక్ట్

అమెరికా ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్, హిందూస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్), మంగళూరు రిఫైనరీ (ఎంఆర్‌పీఎల్) లాంటి సంస్థలు రష్యా నుంచి చమురు దిగుమతులను ఆపేశాయి. అయితే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్) లాంటి సంస్థలు ఆంక్షలు లేని రష్యా సంస్థల నుంచి ఇంకా చమురు కొనుగోళ్లు చేస్తున్నాయి. రష్యా సపోర్ట్ ఉన్న నయారా ఎనర్జీ మాత్రం ఇంకా గణనీయమైన స్థాయిలో చమురు దిగుమతులు చేసుకుంటోంది.

వెండికి హాల్‌మార్కింగ్

- త్వరలో తప్పనిసరి చేసే ఛాన్స్!

భారతదేశంలో వెండి ఆభరణాలకు త్వరలో అధికారిక హాల్‌మార్క్ తప్పనిసరి అయ్యే ఛాన్స్ ఉందని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్ అన్నారు. అయితే అందుకు తగిన మౌలిక సదుపాయాలను ఇంకా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

హాల్‌మార్కింగ్ అనేది బంగారం, వెండి లాంటి విలువైన లోహాల స్వచ్ఛతను ధ్రువీకరిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే, హాల్‌మార్క్‌లో BIS లోగో, ఆభరణాల వ్యాపారి గుర్తింపు, HUID ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉంటుంది. ఇది బంగారం, వెండి లాంటి లోహాల స్వచ్ఛతను తెలుపుతుంది. దీని వల్ల వినియోగదారులు తక్కువ నాణ్యత కలిగిన ఉత్పత్తులు కొనకుండా, మోసపోకుండా రక్షణ లభిస్తుంది.

బీఐఎస్ 79వ వ్యవస్థాపక దినోత్సవంలో మాట్లాడుతూ, గార్గ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లోహాలతో తయారు చేసే ఉత్పత్తుల నాణ్యతకు, జాతీయ అభివృద్ధికి మధ్య ఉన్న సంబంధాన్ని ఆయన విశదీకరించి చెప్పారు.

"అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న తేడా ఏమిటంటే, ఉత్పత్తుల నాణ్యత. ఈ నాణ్యతే ఏకైక నిర్ణయాత్మక అంశం అవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలు మౌలిక సదుపాయాలు, పాలన, పౌర సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, ఆతిథ్యంలో ప్రత్యేకంగా నిలుస్తాయి. అందుకే పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, నమ్మదగిన ఉత్పత్తులను వినియోగదారులు పొందేలా బీఐఎస్ కృషి చేస్తోంది" అని బీఐఎస్ డైరెక్టర్ జనరల్ సంజయ్ గార్గ్

'మన దేశంలో బంగారానికి హాల్‌మార్క్ తప్పనిసరి. ఇప్పటి వరకు 58 కోట్లకు పైగా బంగారు ఆభరణాలకు హాల్‌మార్క్ చేశాం. ప్రస్తుతం మేము నెలకు ఒక కోటి బంగారు నగలకు హాల్‌మార్క్ చేస్తున్నాం' అని సంజయ్ గార్గ్ తెలిపారు.

ప్రస్తుతానికి స్వచ్ఛందమే!

'ప్రస్తుతానికి వెండి హాల్‌మార్కింగ్ స్వచ్ఛంద ప్రాతిపదిక ప్రారంభమైంది. ఇది బాగా ఊపందుకుంటోంది కూడా. బహుశా సెప్టెంబర్ 1 నుంచి వెండి ఆభరణాలకు, వస్తువులకు HUID–ఆధారిత వ్యవస్థ కింద హాల్‌మార్క్ తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఇప్పటి వరకు 23 లక్షలకుపైగా వెండి వస్తువులను ధ్రువీకరించాం. కొనుగోలుదారులు తాము కొన్న వెండి స్వచ్ఛతను ధ్రువీకరించుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది' అని సంజయ్ గార్గ్ పేర్కొన్నారు.

'ప్రస్తుతం వెండి హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేయాలని పరిశ్రమ నుంచి డిమాండ్ ఉంది. కానీ అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే మేము హాల్‌మార్కింగ్‌ను అమలు చేస్తాం' అని సంజయ్ గార్గ్ స్పష్టం చేశారు.

'ప్రస్తుతం దేశంలో కొన్ని చోట్ల హాల్‌మార్క్ చేసిన వెండి ఆభరణాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇవి వెండి ఆభరణాలు, వస్తువుల నాణ్యతను, స్వచ్ఛతను తెలియజేస్తాయి. అంతేకాదు దుకాణదారులపై నమ్మకాన్ని ఏర్పరుస్తాయి. ఒకవేళ హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేస్తే, మరిన్ని జిల్లాలను, రిటైలర్‌లను కవర్ చేయడానికి వీలవుతుంది. దీని వల్ల దేశవ్యాప్తంగా హాల్‌మార్కింగ్‌తో ధ్రువీకరించిన వెండి వస్తువులను కొనడం సులభం అవుతుందని' సంజయ్ గార్గ్ చెప్పారు.

నకిలీ ఆభరణాలను గుర్తించండిలా!

బంగారం ప్యూరిటీలో జరిగే అక్రమాల గుర్తింపునకు కేంద్ర ప్రభుత్వం బీఐఎస్ కేర్ యాప్‌ని తీసుకువచ్చింది. యాప్‌లో లాగిన్ అయ్యాక ఆభరణంపై ఉన్న హెచ్‌యూఐడీ నంబర్ ఎంటర్ చేస్తే దానిని తయారు చేసిన దుకాణం, వారి రిజిస్ట్రేషన్ నంబర్, బరువు, క్యారెట్ వివరాలు, రాళ్ల బరువు, రాళ్ల వివరాలు, ఇలా అన్నీ తెలుసుకోవచ్చు. దుకాణదారులు మోసపూరిత నంబర్ వేసినట్లైతే బీఐఎస్ కేర్ యాప్‌లో ఆభరణానికి సంబంధించిన వివరాలు కనిపించవు. అప్పుడు యాప్‌లోనే బీఐఎస్ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. అయితే బంగారు ఆభరణాల కొనుగోళ్లలో రాళ్లు పొదిగిన ఆభరణాల విషయంలోనూ తస్మాత్ జాగ్రత్త అన్నది నిపుణుల అభిప్రాయం. ముద్దబంగారంలా ఉండే ఆభరణాల కంటే రాళ్లు పొదిగిన నగలు ధగధగ మెరుస్తుంటాయి. అందుకే రాళ్లు పొదిగిన వాటిపై మహిళలు మక్కువ చూపుతుంటారు. అయితే రాళ్లనగల విషయంలో బరువులోని తేడాలు గుర్తించటం కష్టం. గ్రాస్‌వెయిట్, నెట్‌వెయిట్, స్టోన్‌వెయిట్‌ని దుకాణదారులను నమ్మి తీసుకోవటమే తప్ప దానిని గుర్తించటం మాత్రం అసంభవం. అలా గుర్తించాలంటే నగని కరిగించటం తప్ప మరోమార్గం ఉండదు.

ఆధార్ అప్‌డేట్ చేయకపోతే ఎస్‌బీఐ యోనో బ్లాక్?

ఈ మధ్య కాలంలో నిత్యం సైబర్ మోసాలు ఆందోళనకరమైన రేటుతో పెరుగుతున్నాయి. మోసగాళ్ళు డబ్బును దోచుకోవడానికి కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తున్నారు. SBI YONO యాప్ గురించి, "ఆధార్ అప్ డేట్ చేయకపోతే మీ యాప్ బ్లాక్ అవుతుంది" అనే సందేశం ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనికి సంబంధించి ఎస్బీఐ కీలక హెచ్చరిక జారీ చేసింది.

ఏమైందంటే..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) కస్టమర్లను భయపెట్టే విధంగా సోషల్ మీడియాలో ఒక సందేశం చక్కర్లు కొడుతోంది. "మీ ఆధార్ కార్డు వివరాలను వెంటనే అప్ డేట్ చేయండి, లేకుంటే మీ YONO యాప్ ఇవాళే బ్లాక్ అవుతుంద" అనేది ఆ సందేశం సారాంశం. ఈ సందేశాన్ని చూసిన తర్వాత కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. అయితే, ఈ ప్రకటనను ఎస్బీఐ లేదా కేంద్ర ప్రభుత్వం చేయలేదు. ఇది సైబర్ నేరస్థులు వ్యాప్తి చేస్తున్న వదంతులు మాత్రమేనని స్పష్టమైంది.

పీఐబీ వాస్తవ తనిఖీ ..

కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'పీఐబీ ఫ్యాక్ట్ చెక్' బృందం ఈ వైరల్ మెసేజ్ ను పరిశోధించి, అది పూర్తిగా ఫేక్ అని తేల్చింది. ఇలాంటి అనుమానాస్పద లింక్ లు లేదా ఏపీకే ఫైల్ ల ద్వారా KYC అప్ డేట్ లను తాము ఎప్పుడూ అడగమని ఎస్బీఐ స్పష్టం చేసింది.

మోసం ఎలా జరుగుతుంది?

సైబర్ నేరగాళ్లు పంపే ఇటువంటి సందేశాలలో తరచుగా లింక్ లు లేదా ఏపీకే ఫైల్ లు ఉంటాయి. మీరు అలాంటి లింక్ పై క్లిక్ చేస్తే లేదా ఫైల్ ను డౌన్ లోడ్ చేసి ఇన్ స్టాల్ చేస్తే, మీ ఫోన్ SMS, కాంటాక్ట్ లు, గ్యాలరీ హ్యాకర్ల నియంత్రణలో ఉంటాయి. మీ ఫోన్ కు వచ్చే బ్యాంక్ ఓటీపీలను హ్యాకర్లు నేరుగా చూడగలరు. దీని ద్వారా, తెలియకుండానే మీ ఖాతా నుండి మనీ కట్ అవుతుంది.

ఎస్బీఐ చెబుతున్న చిట్కాలు

అధికారిక యాప్‌ను మాత్రమే ఉపయోగించండి: YONO యాప్‌ను Google Play Store లేదా Apple App Store నుండి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోండి.

బ్యాంకు శాఖను సందర్శించండి: మీరు మీ ఆధార్ లేదా KYC ని అప్‌డేట్ చేయాలనుకుంటే, నేరుగా బ్యాంకు శాఖకు వెళ్లండి లేదా అధికారిక వెబ్‌సైట్‌ను ఉపయోగించండి.

సమాచారాన్ని పంచుకోవద్దు: మీ డెబిట్ కార్డ్ పిన్, OTP, CVV వివరాలను ఎవరికీ చెప్పవద్దు లేదా వాటిని సోషల్ మీడియాలో పంచుకోవద్దు.

ఫిర్యాదు చేయండి: మీరు సైబర్ మోసానికి గురైనా లేదా డబ్బు పోగొట్టుకున్నా, వెంటనే 1930 కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయండి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 8 జనవరి 2026
పేజీ : 5

10 కోట్లు డిఎంఎఫ్ నిధులతో కొత్తగా బగులవాడ, మాటూరు,

నేషనల్ హైవే కనెక్టివేట్ రహదారి నిర్మాణం

- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలన

అనకాపల్లి, జనవరి 7 (మనసులో మాట):అనకాపల్లి మండలం బగులవాడ, మాటూరు మీదుగా నేషనల్ హైవే కనెక్టివేట్ రహదారి ని 10 కోట్లు డిఎంఎఫ్ నిధులతో కొత్తగా నిర్మించడం జరుగుతుంది. బుధవారం ఈ రహదారి పనులను మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు. ఈ రహదారి పూర్తయితే మైనింగ్ భారిన పడుతున్న గ్రామాలకు ఎంతో సౌలభ్యం కల్గుతుంది. అంతేకాకుండా మైనింగ్ వల్ల రాకపోకలు సాగించే అతి పెద్ద లారీల బెడద తప్పినట్టు అవుతుంది. మైనింగ్ క్రషర్ల మెటీరియల్ సప్లై చేస్తున్న లారీల వల్ల గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అంతేకాకుండా కెపాసిటి కి మించి త్రిప్పుతున్న భారీ లారీల వల్ల రహదారులు గోతుల మయంగా తయారవుతున్నాయి. వీటన్నిటి దృష్ట్యా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేమ్నాయ ఆలోచనతో ఈ రహదారి ఏర్పాటు కు శ్రీకారం చుట్టడం వల్ల భారీ క్వారీ లారీలు అనకాపల్లి పట్టణం మీదుగా వెళ్ళే పరిస్థితి ఉండదు. దీంతో పట్టణ ప్రజలకు, చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ఎంతో ప్రయోజనం చేకురినట్టయ్యింది. మైనింగ్ ఎక్కువ గా ఉన్న గ్రామాలు కలపుతూ ఈ కొత్త రహదారి నిర్మాణం జరుగుతుంది.బగులవాడ, మాటూరు, సిహెచ్ ఎన్ అగ్రహారం మీదుగా నేషనల్ హైవే కు కనెక్టివేట్ చేస్తూ ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయించడం తో అనకాపల్లి శాసనసభ్యులు రామకృష్ణ కు అన్నిచోట్ల నుంచి అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ రహదారి పనులను ఎమ్మెల్యే రామకృష్ణ పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ల లకు నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నాణ్యత పరిణామాలు పాటించాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశించడం జరిగింది. ఈ రోడ్డులు పనులు పూర్తయితే, ఈ గ్రామాల ప్రజలు క్రషర్ల మెటీరియల్ సప్లై చేస్తున్న లారీలు వల్ల వచ్చే పొల్యూషన్ బారి నుండి విముక్తి కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ, ఎఇ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీబాధితులకు

తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

గంజాయి, నాటు సారా అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

నర్సీపట్నం రూరల్, జనవరి 7, (మనసులో మాట) : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ బుధవారం నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సానుకూలంగా స్పందించాలని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు నిరుపేదల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి వారికి భరోసా కల్పించాలన్నారు.పట్టణంలోని క్రైమ్-ప్రోన్ (నేరాలు జరిగే అవకాశం ఉన్న) ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సాంకేతిక లోపాలు ఉన్న కెమెరాలకు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతర నిఘా ద్వారా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని ఆయన అన్నారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయాలన్నారు. ఈ తనిఖీలో నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్, ఎస్సైలు జి ఉమామహేశ్వరరావు, జే రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన కంటి చూపుతో

ప్రమాదాలు దూరం

రవాణా శాఖ ఉప కమిషనర్ డి. మణికుమార్

విజయనగరం, (మనసులోమాట):డిసెంబర్ 07: కంటి చూపు సక్రమంగా ఉంటే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని రవాణా శాఖ ఉప కమిషనర్ డి. మణికుమార్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు.వాహనాలు నడిపే సమయంలో స్పష్టమైన దృష్టి ఎంతో కీలకమని, కంటి చూపులో లోపాల కారణంగా కొన్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. అందువల్ల వాహన చోదకులు అప్రమత్తంగా ఉండి, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ నేత్ర వైద్య శిబిరంలో సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్లు ఎం. మురళీకృష్ణ, యు. దుర్గాప్రసాద్, వి. వెంకటరావ్, ఎం. శ్రావ్య, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, నవంబర్ 7 (మనసులో మాట):విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో బుధవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీలు, స్వీట్స్ అందజేసి మంత్రి నారా లోకేష్ కు నాగజగదీష్ నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టి కి

అనకాపల్లి ఎఎంసి కాలనీ సమస్యలు

అనకాపల్లి, జనవరి 7 (మనసు లో మాట): విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో బుధవారంతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అనకాపల్లి నియోజకవర్గం మీడియా కో- ఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సంధర్భంగా జీవీఎంసీ 83 వ డివిజన్ పరిధిలో గల ఎఎంసి కాలనీ సమస్యలు మంత్రి లోకేష్ దృష్టి కి భానుచందర్ (అఖి) తీసుకెళ్ళారు. గతంలో ప్రభుత్వం నిర్మించిన అపార్ట్మెంట్ మరమ్మత్తులకు గురైందని, అదే అపార్ట్మెంట్ లో 192 కుటుంబాల వారు నివసిస్తున్నారని అఖి తెలిపారు.

మాజీ సీఎం జగన్ ను కలిసిన నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, జనవరి 7 (మనసులో మాట)నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం తాడేపల్లిలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నం పార్టీ కార్యక్రమలపై గ్రామ కమిటీ, మండల కమిటీలు 11700లు పైగా వేయడం జరిగిందని, అలాగే డిజిటలైజేషన్ కూడా పూర్తవడం జరిగిందని గణేష్ జగన్ కు వివరించారు. నర్సీపట్నం నియోజకవర్గం కమిటీలు పూర్తి చేయడంలో స్టేట్ మొదటి స్థానంలో ఉన్నందున జగన్ గణేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కుమారులు ఆదర్, విజయ్ అవినాష్ పాల్గన్నారు.

రెవెన్యూ క్లినిక్ లో అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి

సత్వరమే పరిష్కరించాలి

రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలనకే ప్రాధాన్యం - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జనవరి 07 (మనసు లో మాట): రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని మరియు రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ డిఆర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పౌర సరఫరాల పై మండల, డివిజన్ ల వారిగా మరియు గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్దీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల ను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేసి మరియు జిల్లాలో 24 మండలాలు మరియు నర్సీపట్నం అనకాపల్లి, యలమంచిలి మున్సిపాలిటీ లో జల వనరులను గుర్తించి డి ఆర్వో కు నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. సుబ్బలక్ష్మి, అనకాపల్లి, నర్సీపట్నం, నక్కపల్లి అడ్డురోడ్డు ఆర్డీఓ లు షేక్ అయిషా, వి వి రమణ, ఎడి సర్వే, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు డి ఎం పి వి ఎస్ ఎన్ మూర్తి, కె జయంతి, అన్ని మండలాల తహసీల్దార్లు, కలక్టరేట్ పరిపాలన అధికారి, మేజిస్ట్రియల్, భూ వ్యవహారాల సూపరింటెండెంట్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, (మనసులోమాట) జనవరి 07: వివిధ శాఖల ద్వారా ప్రభుత్వానికి సమకూరుతున్న ఆదాయాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. రిజిస్ట్రేషన్, గనులు భూగర్భ ఖనిజశాఖ, ఎక్సైజ్ తదితర ఆదాయ సముపార్జన శాఖల అధికారులతో తమ ఛాంబర్‌లో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.345 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, డిసెంబరు నాటికి రూ.240 కోట్లు ఆదాయం వచ్చిందని చెప్పారు. వాస్తవానికి డిసెంబరు నాటికి రూ.250 కోట్లు రావాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్లు, తద్వారా ఆదాయం తగ్గడానికి కారణాలను ఆరా తీశారు. దీనిపై జిల్లా రిజిస్ట్రార్, ఆదాయ సముపార్జనశాఖల నోడల్ అధికారి టి.ఉపేంద్రరావు మాట్లాడుతూ, కొత్తవలస, తెర్లాం, బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో అమ్మకాలు తగ్గాయని చెప్పారు. సంక్రాంతి పండుగ తరువాత రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి లక్ష్యం కంటే అదనంగా ఆదాయాన్ని సమకూరుస్తామని చెప్పారు. గనులశాఖ ఆదాయంపై కలెక్టర్ సమీక్షిస్తూ, ఈ ఏడాది అన్ని రకాలుగా కలిపి రూ.124 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు రూ.61 కోట్లు మాత్రమే సమకూరిందని, ఇది 50శాతం కంటే తక్కువేనని అన్నారు. దీనికి కారణాలను ఆరా తీశారు. కొన్ని గనులు లీజు గడువు ముగియడం వల్ల ఆదాయం తగ్గిందని, ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సూర్యచంద్రరావు వివరించారు. త్వరలో లీజులను పునరుద్ధరించడం జరుగుతుందని ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.1,373 కోట్లు ఆదాయం లక్ష్యం కాగా, డిసెంబరు నాటికి రూ.1,115 కోట్లు వచ్చిందని జిల్లా ప్రొబేషన్, ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఎఎస్ దొర తెలిపారు. జిల్లాలో 169 మద్యం షాపులు, 27 బార్లు ఉన్నాయని, ఐదు బార్లకు టెండర్లు రాలేదని వివరించారు. జిల్లాలో నెలకు సుమారు లక్షా,30వేల మద్యం కేసులు, 55వేల బీర్ కేసులు అమ్ముడవుతున్నాయని తెలిపారు. నాటుసారాను అరికట్టాలని, బెల్టుషాపులను నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సబ్బవరం లో మన పల్లెకు - మన ఎమ్మెల్యే

సబ్బవరం , జనవరి 7, మనసులో మాట : మండల కేంద్రమైన సభవరం శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో బుధవారం“ మన పల్లెకుబి మన ఎమ్మెల్యే“ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్బవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల 1,2,3,4 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చిన దరఖాస్తులు, కూటమి నేతలు ద్వారా ఇచ్చిన దరఖాస్తులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు వాటి పరిష్కార మార్గాలను కనుగొన్నారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, స్మశాన వాటికలు చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి గ్రామీణ ఉపాధి హామీ నిధులు కేటాయిస్తామని, సబ్బవరం లో మురుగునీటిపారుదల సమస్య అధికంగా ఉన్నందున ప్రధాన రహదారికి రెండు పక్కల సీసీ డ్రైన్లు నిర్మిస్తామని ఈ క్రమంలో ఆక్రమణలు తొలగించి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు. సర్వే నెంబర్ 271 లో విద్యుత్ మీటర్ల కేటాయింపు పై జరుగుతున్న అన్యాయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆ సమస్య కోర్టులో ఉందని జిల్లా కలెక్టర్ తో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని స్థానిక నాయకులు కోరగా ఆక్రమణదారులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా ఆక్రమణ తొలగించి ప్రార్ధి నిర్మించి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలోసబ్బవరం ,ఆదిరెడ్డి పాలెం, పెదనాయుడుపాలెం, గొర్లవానిపాలెం, చిన్నగొల్లల పాలనానికి సంబంధించి పలు రకాల సమస్యలను కూ టమినేతలు ఎమ్మెల్యే పంచకర్ల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశా నికి సబ్బవరం ఎంపీటీసీ బి2 బయలు పూడి దేవుడి బాబు అధ్యక్షత వహించగా, ఎంపీడీవో బి పద్మజ, డిప్యూటీ తాసిల్దార్ అప్పారావు, ఇందలి వెంకటరమణ, సాలాపు వేంకటేశ్వర రావు, బలిరెడ్డి అప్పారావు, చొక్కాకుల గోవింద్, సర్గడం రాము, కోటాన అప్పారావు,కర్రి కనకరాజు, కోరాడ శ్రీను, గొర్లి కృష్ణ చైతన్య, పల్ల తాతారావు,గండి దేముడు, బంతికోళ్ల పద్మ,గొర్లి కుమార్ స్వామి, పోతల కనకరాజు, గండి దుర్గా ప్రసాద్, బర్ల రమణ,తాటిపాముల శేఖర్, పల్లె మంగరాజు, ఎం అక్కు బాబు,పలు ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

గొలుగొండ,జనవరి 7, (మనసులో మాట):

గంజాయి నిర్మూలనకు కలసికట్టుగా పనిచేయాలి

- పోలీసులకు ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు

గొలుగొండ,జనవరి 7, (మనసులో మాట): జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరును మెరుగుపరచడంలో భాగంగా, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ బుధవారం కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీస్ స్టేషన్లలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్సై వి.ఋషికేశ్వరరావు, గొలుగొండ ఎస్సై పి.రామారావు ఎస్పీ కి సాదర స్వాగతం పలికారు.నిస్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీపెండింగ్‌లో ఉన్న కేసులుస్టేషన్ రికార్డులు నిర్వహణ తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ,విక్రయాల వంటి కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని వీటి నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలని అధికారులను ఆదేశించారు.నిసైబర్ నేరాలు రోడ్డు భద్రత మహిళల రక్షణ కోసం రూపొందించిన 'శక్తి యాప్ ఇతర మహిళా చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నినేర నియంత్రణలో భాగంగా గ్రామాల్లో మరియు కీలక జంక్షన్లలో సీసీటీవీ కెమేరాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలనికమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. అనంతరం భీమవరం చెక్ పోస్టును సందర్శించిన ఎస్పీగంజాయి తరలింపును అడ్డుకోవడానికి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.నిపాత నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచాలి. రాత్రి సమయాల్లో గస్తీ మరియు తనిఖీలను ముమ్మరం చేయాలి. ఏపోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించి, వారికి తక్షణ సహాయం అందించాలి. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందితో మమేకమైన ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకొని సానుకూలంగా స్పందించారు.

కూటమి ప్రభుత్వ లక్ష్యం

పేదల భూములను కాపాడేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు

కసింకోట, జనవరి 7 (మనసులో మాట): రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. బుధవారం కశింకోట మేజర్ పంచాయతీలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమం, ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ సదస్సులలో భాగంగా రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణి చేపట్టామన్నారు. ప్రభుత్వశీ రాజముద్రతో ముద్రించిన నూతన భూ పట్టాదార్ పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తల్లి,దండ్రులు వారసత్వంగా ఇచ్చిన, కష్టపడి కొనుక్కున్న పేదల భూ పాస్ బుక్కులపై జగన్ రెడ్డి ఫోటో వేయడం మూర్కత్వం అని విమర్శించారు. అన్నారు. రెవెన్యూ సదస్సులలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన కార్యక్రమాలు చేపట్టి భావితరాలకు మేలు కరిగేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

14 న అనకాపల్లి లో
డాక్టర్ కొణతాల రామలింగస్వామి

పురస్కార్ అవార్డుల ప్రదానం

అనకాపల్లి, జనవరి 7 (మనసులో మాట): అనకాపల్లి ఉప్పల చంద్రశేఖరరావు కళ్యాణ మండప ప్రాంగణంలో డాక్టర్ కొణతాల రామలింగ స్వామి మెమోరియల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఈనెల 14 న డాక్టర్ కొణతాల రామలింగ స్వామి పురష్కర్ అవార్డు లను ప్రధానం చేయనున్నట్లు ఆ ట్రస్ట్ ప్రతినిధి, నిర్వహకురాలు కొణతాల లక్ష్మి పార్వతి తెలిపారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, నిరంతరం రైతుల అభ్యున్నతికి పాటుబడిన డాక్టర్ రామలింగ స్వామి ఆశయాలు కొనసాగించేందుకే ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు అమె చెప్పారు. సమాజం లో అందరికి స్ఫూర్తినిచ్చే విధంగా నిస్వార్ధ సేవాభావంతో కార్యక్రమాలు చేపడుతున్న వారికి ఈ విశిష్ట పురష్కారాలు ప్రదానం చేయడం జరుగుతుందని అమె పేర్కొన్నారు. ఉపాధ్యాయ రంగం నుంచి సామర్లకోట కి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తోటకూర సాయి రామకృష్ణ, సంఘ సేవా రంగం నుంచి విజయవాడ హెల్పింగ్ హ్యాండ్ వెంకట ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి చందన వెంకట గంగాధర్ రావు, అనంతపురం జిల్లా అనాధాశ్రమ నిర్వహకులు యర్రగుంట కెష్టారెడ్డి, విశాఖపట్నం జనరేషన్ యువ సంస్థ ప్రతినిధి బోయిన నరేష్ కుమార్, పెందుర్తి సాయి హెల్పింగ్ హ్యాండ్ ప్రతినిధి దాడి శ్రీను, ఉత్తమ విద్యా రంగం నుంచి తూర్పు గోదావరి జిల్లా కి చెందిన షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీత రుత్తల లీల శ్రావణి లకు ఈ పురష్కారాలు ప్రధానం చేయనున్నట్లు లక్ష్మి పార్వతి తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా ఈ విశిష్ట పురష్కారాలు అందజేయడం జరుగుతుందని, ఇంతటి విశిష్టమైన కార్యక్రమం లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ కొణతాల రామలింగ స్వామి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధిలక్ష్మి పార్వతి కోరారు.

పోలీసు పహారాలేదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారా?

ఏఎన్‌పిఆర్ కెమెరాలు ఉన్నాయి జాగ్రత్త

నర్సీపట్నం రూరల్, జనవరి 7, (మనసులో మాట) : సెంటర్ లో పోలీసు పహారాలేదని, ఎవరూ చూడడం లేదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులు తప్పనిసరిగా జరిమానా కట్టి తీరాల్సిందే. ఎందుకంటే మున్సిపాలిటీలోని కూడళ్లలో నర్సీపట్నం పట్టణ పోలీసులు ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటున్నారు.. ఇప్పటికే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాలకు చిక్కిన పలువురు వాహన చోధకులకు జరిమానా విధించారు. ఈ విషయంపై పట్టణ సీఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ, నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదబొడ్డేపల్లి, అబిడ్స్ సెంటర్ కూడళ్లలో ఏర్పాటు చేసిన ఏ ఎన్ పి ఆర్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిని ప్రతిరోజూ గుర్తిస్తున్నామన్నారు. ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వంటి వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారులపై మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం ఈ-చలాన్లు జారీ చేసి, జరిమానాలు విధించి, వెంటనే ఆన్‌లైన్ ద్వారా కట్టించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా, రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరించి,భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించామన్నారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని పట్టణ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో

భర్తీ కానీ ఆర్ఎంఓ పోస్ట్

- సిబ్బందిపై పర్యవేక్షణ లేక కుంటుపడుతున్న రోజువారి ప్రక్రియ
- రోగుల ఫిర్యాదులను పరిష్కరించే నాథుడే కరువాయే



అనకాపల్లి రూరల్, జనవరి 7 (మనసులో మాట): అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో కీలకమైన ఆర్ ఎం ఓ (రెసిడెంట్ మెడికల్ అధికారి) పోస్టు ఖాళీగా ఉండడంతో సాధారణ నిర్వహణ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తి ఇటు ఆసుపత్రి వర్గాలకు అటు రోగులకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కేజీహెచ్ తర్వాత భారీ ఎత్తున పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న అనకాపల్లి జిల్లా ఆసుపత్రి లో అనేక సమస్యలు వేధిస్తున్నాయి. సుదూర ప్రాంతంలో ఉన్న ప్రాంతాలు అలాగే పక్క జిల్లాల నుంచి కూడా నిరుపేదలు వైద్య ఆరోగ్య సేవలు కోసం వస్తుంటారు. ప్రభుత్వం నేరుగా ఈ పోస్ట్ ను భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో కీలకమైన ఆర్ ఎం ఓ పోస్ట్ పూర్తిస్థాయిలో భర్తికానీ వైనం దీంతో అంతర్గతంగా పర్యవేక్షణ కరువై సమస్యలు తలెత్తి, అనేక ఇబ్బందులకు రోగులు గురి కావలసిన దుస్థితి నెలకొంది. వివరాలలోకి వెళితే సూపరింటెండెంట్ కు ముఖ్య సహాయకుడిగా ఉంటూ ఆసుపత్రి నిర్వహణ బాధ్యత క్షేత్రస్థాయిలో చూస్తుంటారు. ఆసుపత్రికి వచ్చే రోగుల చికిత్స, సంరక్షణ, ఇతర సదుపాయాలు అందేలా చూడడం, వార్డులను పర్యవేక్షించడం, సిబ్బందికి డ్యూటీలు వేయడం వారికి అందుబాటులో ఉండి తగు సూచనలు అందజేయడం, మందులు, ఇతర పరికరాలు, సామాగ్రి సరఫరా కొరతలపై నివేదికలు సరి చేసి పై అధికారులకు నివేదించడం, ఎమ్మెల్సీ కేసులు చూడడం, అంబులెన్స్ లను సమన్వయం చేయడం వంటి అనేక కీలక బాధ్యతలు ఆర్ ఎం ఓ పై ఉన్నాయి. ముఖ్యంగా అనకాపల్లి జిల్లాయే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ ప్రమాదాలు జరిగిన ఇక్కడ అత్యాసర విభాగానికి తరలించడం పరిపాటయింది. ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు అత్యవసర విభాగంలో సేవలు బాధ్యత ఉంది. కీలకమైన పోస్టు ఖాళీగా ఉండడంతో అత్యవసర, ప్రసూతి విభాగాలకు కొంచెం ఎక్కువ ప్రమాదకర పరిస్థితులు లో ఉన్న రోగులను మెరుగైన వైద్యం పేరిట విశాఖ, కేజీహెచ్ కు రిఫరల్ చేసేసి చేతులు దులిపేసుకుంటున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉండడం విశేషం. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి కీలకమైన ఆర్ఎంఓ పోస్ట్ ను భర్తీ చేసి వైద్య ఆరోగ్య సేవలు మరింత మెరుగు పరచాలని రోగులు, పట్టణ వాసులు కోరుతున్నారు. డాక్టర్ సంబాన శ్రీనివాసరావు డిసిహెచ్ఎస్ (జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త)ను వివరణ కోరగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కూడా కృష్ణారావు సీనియారిటీ ఉన్న డాక్టర్లతో సంప్రదింపులు జరిపాలన్నారు. ఎక్కువమంది బాధ్యతలు తీసుకోవడానికి ముందుకు రాలేదని, నాలుగో స్థానంలో ఉన్న సివిల్ సర్జన్ జనరల్ ఒకరిని ఎంపిక చేయడం జరిగిందని, సంక్రాంతి పండుగ అనంతరం బాధ్యతలు తీసుకుంటారని ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో త్యాగరాజ ఆరాధన, ఆదిభట్ల నారాయణదాస దివ్యస్మరణ



విజయనగరం : (మనసులోమాట): జనవరి 07: ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో సద్గురు త్యాగరాజస్వామి 179వ ఆరాధన మరియు ఆదిభట్ల నారాయణ దాసుల 81వ దివ్యస్మరణ అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ముందుగా శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల అర్చకులు ఇరువురి చిత్రపటాలకు హారతులు ఇవ్వగా ఉత్సవం ప్రారంభం అయ్యింది. శ్రీ జమ్ము అప్పన్న బృందం నాదస్వరంతో ప్రఖ్యాత వేణుగాన విద్వాంసులు మోడేకుర్తి కామేశ్వరరావు త్యాగరాజ విశేష వేషధారణతో కోట, గురాచారి వారి వీధి, మఠం వీధి, కానుకుర్తి వారి వీధి మీదుగా క్షేమగణపతి సన్నిధానం ఉత్తరాది మఠం, కానుకుర్తి వారి సత్రం వేదిక వరకు తిరువీధి జరిగింది. అర్చకులు భీమసేనాచార్ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమం అనంతరం కార్యక్రమ సౌజన్యమూర్తి డాక్టర్ అయ్యగారి రాఘవరావు త్యాగరాజ జీవిత విశేషాలు తెలియజేయగా కార్యదర్శి మండపాక రవి నారాయణ దాసుగారి విశేషాలు తెలియజేశారు. స్థానిక విద్వాంసులు, విద్యార్థులచే డాక్టర్ కె.ఎ.పద్మప్రియ గారి నిర్వహణలో ఘనరాగ పంచరత్న కృతులు గోష్ఠి గానం జరిగింది. ఇందులో డాక్టర్ ఎం.ఎ.సుషమ, డాక్టర్ భైరవభట్ల విజయాదిత్య, ఇవటూరి మెహెర్లత, భానుమతి, భాస్కరరావు, సుభద్ర సుశీల, శారద, వోలేటి చంద్రిక శైలజ, అంకిత, గోడా శ్రీదేవి, శ్రీవల్లి, సుబ్బారావు, అకాడమీ విద్యార్థులు గాత్రంతో పాల్గొనగా, కామేశ్వర రావు, భానుహర్ష వయొలిన్ పైన, డాక్టర్ మండపాక రవి, సిహెచ్.శ్రీనివాస్, శివకుమార్, మహేశ్వర రావు, పేరి కామేష్ కుమార్ మృదంగం, కంజీరాలతో సహకరించారు. కాళ్ళ నిర్మల భాగవతారిణి నారాయణదాసుగారి కీర్తన గానం చేశారు. ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలు నూతన భవన నిర్మాణం గూర్చి మాట్లాడారు. మధ్యాహ్నం కంచికామకోటి పీఠం ద్వారా గుర్ల మండలం పోలయ్య వలస గ్రామంలో నడుపబడుతున్న శుక్లయజుర్వేద వేదపాఠశాల లో రామాలయంలో కూడా త్యాగరాజ ఆరాధన జరిగింది. అక్కడి ఇంచార్జ్ కన్నతల్లి ఆధ్వర్యంలో వేదగురువులు పూజ, వేదపఠనంతో త్యాగరాజు కు వైదికంగా క్రతువు చేశారు. ఇక సాయంత్రం కార్యక్రమాలలో విద్యార్థుల, విద్యార్థుల లఘుకచేరీలు జరిగాయి. రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు ప్రఖ్యాత చిన్నపిల్లల వైద్యులు అయిన డాక్టర్ డి.వి.శ్రీకాంత్, వల్లీ, ఉసిరికల చంద్రశేఖర్ రావు, త్యాగరాజ సంగీత నృత్యకళాశాల అధ్యక్షులు లక్ష్మీరామదాసు, గురునారాయణ కళాపీఠం వ్యవస్థాపకులు బి ఎ నారాయణ, సద్గురు సంగీతాలయ ఉషాకమేశ్వరి, నారాయణమూర్తి, కాంభట్ల శ్రీధర్, రత్నం, టి.మహేశ్వర రావు, రోటేరియన్లు, సంగీతాభిమానులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఎంతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.

మేజర్ పంచాయతీ మునగపాకను సంక్రాంతికి మెరుగులు దిద్దుతున్నాం

- గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు

మునగపాక, జనవరి 7, మనసులో మాట.. మండల కేంద్రం మునగపాక మేజర్ పంచాయతీని సంక్రాంతి నాటికి సుదూర ప్రాంతాల నుండి వేలాదిమంది సొంత గ్రామాలకు తరలివచ్చే క్రమంలో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి గత వారం రోజులుగా పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రధాన వీధులకు ఇరువైపులా ఉన్న మట్టి దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుందని, అలాగే గ్రామంలోని అన్ని వీధుల్లోనూ వీధిలైట్లు పూర్తిస్థాయిలో వెలిగేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అలాగే కొళాయిలు, పైప్లైన్, డ్రైనేజ్ క్లీనింగ్ పూర్తిస్థాయిలో జరుగుతుందని, పారిశుధ్య కార్మికులతో ప్రతిరోజు పనులు చేపడుతూ సర్పంచ్ దిమ్మల అప్పారావు పర్యవేక్షిస్తున్నారు.

గిరిజన విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ

అరకులోయ, జనవరి 7 (మనసులో మాట):చిన్నజీయర్ స్వామి సహకారంతో వికాస తరంగిణిసంస్థ ఆధ్వర్యంలో అరకులోయ లో గల పివిటిజి (ఏ.పి ఆర్ పి వి టీజీ స్కూల్.) మరియు ఏ పి ఆర్ బాలుర జూనియర్ కళాశాల లో వికాస తరంగిణి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వర్మ , గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లోసురేంద్ర చేతుల మీదుగా 800 మంది గిరిజన విద్యార్థులకు ఉచిత చలి దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ పాడేరు ఏజెన్సీలో వికాస్ తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో 5 వేల చలి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు సంస్థ అధ్యర్యంలో ఉచిత లివైద్య సేవలు అందిస్తున్నామనిప్రకృతి వైపరీత్యాలు ఎక్కడ చంబవించిన అక్కడ సంస్థ పనిచేస్తుందన్నారు.పాడేరు ఏజెన్సీలో చలికాలంలో ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి మేరకు సుమారు 3 వేలకు పైగా చలి దుప్పట్లు ఆదివాసి ప్రాంతాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు.అల్లూరిసీతారామరాజుజిల్లా,మన్యంపార్వతీపురం,అనకాపల్లి జిల్లాలో చినజీయర్ స్వామి సహాయ సహకారంతో 10.వేల దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశామనితెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ విపరీతమైన చలి గాలులు వీస్తున్న పరిస్థితులో గిరిజన సంఘం వినతి మన్నించి చలి దుప్పట్లు ఉచితంగా అందించిన వికాసతరంగిణి సమస్తకు ధన్య వాదములు తెలిపారు. భవిష్యత్ లో ఏజెన్సీలో ఆదివాసులకు మరింత సేవలుఅందించాడానికి ముందుకు రావాలని సురేంద్ర విజ్ఞప్తి చేశారు.ఏపీ ఆర్ పివిటీజీ ప్రిన్సిపల్ చి. హెచ్ రమణ కళాశాల ప్రిన్సిపల్ జి. రామకృష్ణ గిరిజన సంఘం నాయకులు కె.రామారావు,బి.దశరథ్.ఎస్.ఫ్ ఐ మండలకార్యదర్శి ఎస్,ఐసు బాబు,సి ఐ టియు మండల కార్యదర్శి జి.భగత్ రామ్‌కళాశాల లెక్చరర్ చంద్రు పడాల్ సిబ్బంది మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

అనకాపల్లి మై ఫ్రెండ్స్ టీం సేవలు భేష్

టీం ప్రతినిధులు చే పేదలకు దుప్పట్లు పంపిణీ

అనకాపల్లి, జనవరి 7 (మనసులో మాట):అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ జంక్షన్ లో మై ఫ్రెండ్స్ టీం అధ్వర్యంలో బుధవారం పేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడే పెదవులు కన్నా, సాయం చేసే చేతులు మిన్న అనే సిద్దాంతం తో ఏర్పడిన "మై ఫ్రెండ్స్ టీం" ద్వారా సంక్రాంతి వేడుకల దృష్ట్యా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆ టీం ప్రతినిధులు దాడి రవికుమార్, ఆడారి నాగేశ్వరరావు,బుద్ద రాజు, పోలమరశెట్టి చందు చెప్పారు. ప్రతి నాలుగు నెలల కొకసారి ప్రజా ప్రయోజన కార్యక్రమం మై ఫ్రెండ్స్ టీం ద్వారా చేయనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ద రమణాజీ, కర్రి శివుడు, కె .యన్.వీ. సత్యనారాయణ,పీ.వి.జగన్మోహన్ రావు, పెంటకోట సత్యనారాయణ, మల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పలకజీడీ గ్రామంలో ఆధార్ కేంద్రం ప్రారంభం

కొయ్యూరు జనవరి 7 (మనసులో మాట): మండలం లోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీలోని పలకజీడీ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కొయ్యూరు ఎంపీడీఓ, ఐసీడీఎస్ పీఓ నేతృత్వంలో, స్థానిక సర్పంచ్, వీఆర్ఓ, పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆధార్ కేంద్రంలో ఆధార్‌కు సంబంధించిన అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ఆధార్ ఆపరేటర్లు సాయి, శ్రీను తెలిపారు. పంచాయితీలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.అన్ని గ్రామాల ప్రజలకు సమాచారం అందించి, వారిని సమీకరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను సర్పంచ్ రమేష్ అభినందించారు. వీఆర్ఓ, పంచాయితీ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్‌తో పాటు అన్ని గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నేత బాలకృష్ణ వర్ధంతి

నివాళులు అర్పించిన సిపిఎం నేతలు కోటీశ్వరావు, శ్రీనివాసరావు, తేళయ్యబాబు, శ్రీరామ్

అనకాపల్లి, జనవరి 7 (మనసు లో మాట):ఉమ్మడి విశాఖ జిల్లా గ్రామీణ ప్రాంతంలో సిపిఎం ఎదుగుదలకు ఎ. బాలకృష్ణ చేసిన కృషి ఎనలేనిదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వివేకానందనగర్ సిపిఎం కార్యాలయ ప్రాంగణంలో బుధవారం సిపిఎం సీనియర్ నేత, ప్రజా నాయకుడు ఎ.బాలకృష్ణ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బాలకృష్ణ చిత్ర పటానికి పార్టీ సీనియర్ నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, కె.తేళయ్య బాబు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎస్ఈజెడ్, ఎస్ఏఓబి నిర్వాసితుల తరుపున, నల్ల బెల్లం, సుగర్ ఫ్యాక్టరీలు, రైవాడ రైతులు, రైతు, కౌలు రైతుల సమస్యలపైనా బాలకృష్ణ అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావాలకు ఆకర్షితులై చివరి వరకూ తను నమ్మిన ఆశయ సాధనకు కృషి చేశారన్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తానున్నానని వెంటనే భరోసాగా నిలబడేవారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బాలకృష్ణ సతీమణి వరలక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. వెంకన్న, ఆర్ శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, జి. సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

గురువులను సన్మానించిన జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు

నర్సీపట్నంలో ఆత్మీయ సమ్మేళనం

నర్సీపట్నం రూరల్, జనవరి 7, (మనసులో మాట) : తమ విద్యాభ్యాస సమయంలో తమను తీర్చిదిద్దిన గురువులను నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కళాశాలలో 1990-92 విద్యా సంవత్సరాలలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి దేశంలో వివిధ ప్రాంతాల్లో వృత్తి, ఉద్యోగాల రీత్యా స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరంతా విద్యా బుద్దులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. 1990-92 ఇంటర్మీడియట్ బ్యాచ్ నుంచి గొర్లె అజయ్ నాయుడు ప్రముఖ బిజినెస్ మెన్ గా హైదరాబాద్ లో స్థిరపడగా కొరుప్రోలు మురళీ కృష్ణ సేల్స్ టాక్స్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గా విజయవాడ లో పనిచేస్తుండగా, శ్రీలలిత ద్వామా లో అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అధికారిణి గా పనిచేస్తున్నారు. అనేకమంది పూర్వ విద్యార్థులంతా పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉపాధ్యాయులుగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వీరంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడడం పట్ల కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికల్లో కూడా జనసేన జెండా రెపరెపలాడుతుంది

- జనసేన జిల్లా నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం:(మనసులో మాట):జనవరి:7:: స్థానిక ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ నూరు శాతం విజయంసాధిస్తుందని జిల్లా జనసేన నాయకులు అవపాపు విక్రమ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన ఆత్మీయ కలియిక కార్యక్రమంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. జనసేన ఇమేజ్ పెరిగిందని, ముఖ్యంగా యువకులు, మహిళలు డిప్యూటీ సి.ఎం.పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులౌతున్నారని అన్నారు. తాను పదవిలోకి వచ్చిన దగ్గరనుండి విరామమెరుగక శ్రమిస్తున్నతీరు..మాట తప్పని నెఃయిజం పార్టీకి ప్లస్ పాయింట్లని అన్నారు.

రైతులకుకొత్త పట్టాదారు పాస్ పుస్తకం పంపిణి

అరకులోయ, జనవరి 7 (మనసులో మాట):అరకులోయ మండలంలో బొండం పంచాయతీ రేగ గ్రామంలో బుధవారం అరకులోయ తహశీల్దార్ కె.కుమార స్వామి ఆధ్వర్యంలో రేగ,రంపుడువలస,రంగినిగుడ గ్రామాలకు మొత్తం 219 పంపిణీ చేయవలసి ఉండగారేగ గ్రామంలో200 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో రైతులకు పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రద్దుచేసి రాజముద్రతో ముద్రించిన కొత్తపట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అరకులోయ తహశీల్దార్ కె.కుమార స్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొండం పెసాకమిటీఉపాధ్యక్షులు,పెసా అరకులోయ మండల పోరం అధ్యక్షలుసుంకరిఆనందరావు కొంతమంది రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేసా మండల కమిటీ అధ్యక్షులు సుంకరి ఆనందరావు మాట్లాడుతూ రెవెన్యూ సేవలో ఎలాంటి లోపాలు లేకుండా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా నిర్లక్ష్యం లేకుండాఅమలుచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొండం సర్పంచ్ దురియా భాస్కరరావు పాల్గొనిమాట్లాడుతూ గతంలో బొండం పంచాయతీలో మూడు గ్రామాలే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని ఆయా గ్రామాల్లో రీ సర్వే చేయించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రాజముద్రత కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు చేస్తున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పంచాడి గోవింద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, పట్టాసి శంకర్ రావు, విఆర్ఓ నందో, సర్వేయర్ సూర్య, బొండం పంచాయతీ ఉప సర్పంచ్ అప్పన,వీఆర్ఏసంఘంనాయకులు నరాజీ అప్పారావు, గొల్లోరి సుబ్బారావు, ఆయా గ్రామ రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రివాడ గ్రామ యువతకు వాలీబాల్ కిట్ అందజేత

కొయ్యూరు జనవరి 7 (మనసులో మాట): మండలం మర్రివాడ గ్రామ యువతకు కొయ్యూరు పోలీసులు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ బుధవారం గ్రామాన్ని సందర్శించి యువతతో సమావేశమయ్యారు.సమావేశంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, అక్రమ గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై యువత అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామ యువత అభ్యర్థన మేరకు కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువతతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మనసులో మాట కథనానికి స్పందన

చీకటి పుట్టు అంగన్వాడి సందర్శించి వివారాలు తెలుసుకుంటున్న ఐసిడిఎస్ పిఓ, సెక్టర్ సూపర్వైజర్

హుకుంపేట జనవరి 7 మనసులో మాట... మండలంలోని మనసులో మాట తెలుగు దినపత్రిక లో బుధవారం ప్రచురితమైన "అంగన్వాడి సరుకుల కోసం బాలింతల మైళ్ళ దూరం ప్రయాణం నడకలతో అవస్థలు అనే శీర్షికకు ఐసీడీఎస్ శాఖ వెంటనే స్పందించింది. గత్తుం పంచాయతీ చికటి పుట్టు అంగన్వాడి కేంద్రాన్ని సీడీపీఓ గునుపూడి సువర్ణమ్మ, సెక్టర్ సూపర్వైజర్ కృష్ణకుమారి బుధవారం సందర్శించారు. పత్రికలో వచ్చిన కథనాల ప్రకారం లబ్ధిదారులను పిలిచి సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా కరకవలస గ్రామంలో వెళ్లి వెలగపాడు గ్రామస్తులను అలాగే కరకవలస గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెలగపాడు గ్రామం నుంచి ఒకరు గర్భిణీ స్త్రీ, ఒకరు బాలింత సహా 10 మంది లబ్ధిదారులు ఉన్నారని సీడీపీఓ తెలిపారు. కరకావలస గ్రామం నుంచి ఒకరు గర్భిణీ స్త్రీతో కలిసి 23 మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వెలగపాడు నుంచి చికటి పుట్టు కేంద్రానికి సుమారు రెండున్నర కిలోమీటర్లు దూరం ఉండటంతో ప్రయాణం చాలా కష్టంగా మారుతోందని బాలింతలు ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన సీడీపీఓ, పౌష్టికాహార సరుకులను ఇకపై వెలగపాడు, కరకావలస గ్రామాలకే నేరుగా అందించాలని ఆయా,అంగన్వాడి టీచర్‌కు ఆదేశించారు. క్రమశిక్షణ చర్యల భాగంగా సంబంధిత టీచర్‌కు మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. అంగన్వాడి మినీ సెంటర్ ఏర్పాటు చేయాలంటే కనీస జనాభా 100 మంది ఉండాలని ఆమె సూచించారు. గ్రామాల జనాభా వివరాలు సేకరించి ఐసీడీఎస్ కార్యాలయానికి సమర్పిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మినీ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పౌష్టికాహారం సక్రమంగా అందించడం టీచర్ ప్రధాన బాధ్యత అని, అలాగే ప్రీస్కూల్ పిల్లలకు ప్రతిరోజూ పాఠాలు నాణ్యంగా బోధించాలని సీడీపీఓ స్పష్టం చేశారు. గ్రామస్తులు బాలింతలు పాల్గొన్నారు

రైతులకు అంచనాలకు మించి యూరియా పంపిణీ చేసిన ఘనత

కూటమి ప్రభుత్వానిదే

- జనసేన నేత, బాపూజీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మొల్లేటి బోగేస్

ముగపాక, జనవరి 7,(మనసులో మాట): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని అంచనాలకు మించి ఎరువులను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని జనసేన నేత, బాపూజీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మోల్లెట్ బోగేష్ అన్నారు. మండలంలో గల పాటిపల్లి సచివాలయానికి, యూరియా 260 బస్తాలు వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు., దీనిలో130 బస్తాలు, పా టి పల్లిగ్రామానికి, 130 బస్తాలు, నారాయణపాలెం గ్రామానికి, వచ్చాయి, ఈ ఎరువులను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భోగేస్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అంచనాలకు మించి ఎరువులను రైతులు అందించడం జరిగిందని బోగేష్ గుర్తు చేశారు. పా టిపల్లి గ్రామస్తులకు, అగ్రికల్చర్, అధికారి, లక్ష్మీ చరిత, మరియు నాయకులు, ఆడారి భాస్కరరావు, మండల నాయకులు జె ఎస్ ఎన్ మూర్తి, గ్రామ శాఖ, ద్రాక్షారపు రామచంద్రరావు, కోయి లాడ లచ్చు కోయి లాడ లక్ష్మణరావు, రా పెట్టి అప్పలనాయుడు, కోయిలాడడీలర్ రమణ, పల్లా సన్యాసిరావు, జీ త్రిమూర్తులు, కోయిలాడ పరుశు రాం, బి శెట్టి నాయుడు, కోయి లాడ జగదీష్ రైతులకు యూరియా అందజేశారు,మంగళవరపుపేట గ్రామానికి కూడా పాటి పల్లి సచివాలయం కు ఎదులు నేరుగా వచ్చే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కూటమి నేతలు కోరారు.ఇచ్చేలాగా ఏర్పాటు చేయాలని, అధికారులను కోరడం జరిగింది.

మత సామరస్యానికి ప్రతీక.. డంకేషా వలి గంధోత్సవ వేడుక

మత సామరస్యానికి.... సమిష్టి కృషికి ఆనవాలుగా విజయనగరం విజయరామరాజు (1671-1717). విజయనగరం కోటను నిర్మించారు. ఇది మొదటిలో కుమిలి గ్రామంలో ఉండేది. మట్టికోట. ఇంకా విశాల ప్రాతిపదికన కోట నిర్మించాలని ప్రభువులు భావించారు. ఏ నగరమైన నీటి సదుపాయాన్ని చూసి కట్టేవారు. ఆ ప్రయత్నంలో విజయనగరం వచ్చారు. అయితే విజయనగరంలో కనీసం ఒక్క చెరువు కూడా లేదు. ఇక్క కోట నిర్మాణం కుదరనిపని అని భావించారు. ఇది చాలా వెనుకబడిన దుర్భేద్యమైన ఆటవిక ప్రాంతం. జనసంచారం ఎక్కడా లేదు.ముస్లిం సాధువు ముహబూబ్ వలి(ర.అ).ఒక్కరే ఉండేవారు. వీరి చరిత్ర ఒకసూఫీ సంప్రదాయ వారసత్వంగా చెబుతుంటారు. అతా-ఏ-రసూల్ (సల్లాల్లాహి అల్మెహివసల్లం) ఖ్వాజా మొయినుద్దీన్‌చిస్టీ సంజరి (అజ్మీర్) వారి సూఫీసంప్రదాయ జీవనశైలిని.. బోధనలని వినిఎందరో ఆ మార్గాన్ని వారి ఆశీర్వాదంతో అనుసరించారు.సూఫీ దర్శస్థాపన, ప్రచారానికి ఆసమయంలో హమీద్ అల్-దీన్ దూఫ్ రాజస్థాన్‌లోని నాగౌర్‌లో సూఫీ ప్రభోదకులుగా పేరుగాంచారు.. అజ్మీర్‌లో నుంచి వచ్చిన ఆదేశాలను,బోధనలను మరింతగా విస్తరించారు. అక్కడనుంచి వచ్చిన వారే మొహబూబే సుభానీ వలి(ర.అ). మరియు దరియాఖాన్‌బాబా(ర.అ). (కోట్లమాదప్ప వీది).మొహబూబే సుభానీవలి ఒకఆధ్యాత్మిక గురువు. ఈ ప్రాంతంలో తపస్సాధనలో ఉండే వారు.వీరు స్ఫురధ్రూపి, మహాతేజో వంతులు... గులాబీరంగుతో పరిమళభరితమైన సుగంధ ద్రవ్యంలా ఉండేవారు. పూలరెక్కలు.. తేనెచుక్కలు కలిపిన తేజస్సుతో సాధనలో ఉండగా... మహారాజులు వచ్చారన్న కబురు వచ్చింది. ఆనందరాజు (.విజయరామ రాజు) ఒక్క క్షణం వారి ముందు నిలిచారు. వారిని సాదరంగా ఆహ్వానించారు. ఎక్కడ్కెనా నది ప్రక్కనే నగరాలుండేవి. కుమిల్లో కూడా చంపావతి నది ఉంది. కోట నిర్మించాలని సంకల్పించిన విజయనగరాజులుఈ ప్రాంతానికి వచ్చారు. కానీ, ఎక్కడా నీటి సదుపాయం లేదు. వెంటనే విషయం తెలుసుకుని ఈ ప్రాంతంలోనే కోట నిర్మిస్తే ఏ యుద్ధాల బెడద ఉండదని..శాంతి సౌభాగ్యాలతో మూడు శతాబ్దాలలో మహానగరం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదే సమయంలో మహారాజుల పయనంలో నేటి కోట ప్రాంగణంలో ఒక కుందేలు వేటకుక్కలపై పోరుకు తలపడటం చూసి..ఇది పౌరుషాలగడ్డగా భావించారు.వెంటనే మొహబూబే సుభానీ వలి(ర.అ). బాబావారి ఆశీసులతో కోట పని ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఆ సాధుపుంగవుని పర్యవేక్షణలో నేడు ఉన్న పెద్దచెరువలోని నూతులలో నీటిని వినియోగించారు. కోట నిర్మాణం ప్రారంభమైంది. ఆ ప్రాంతంలో ఒక పెద్ద చెరువును కూడా తవ్వించాలని బాబా వారు మహారాజులను కోరారు. వారి కృపతో ఇక్కడ నీరు సమృద్ధిగా రావటంతో పాటు తవ్విన మట్టినిసున్నంతో కలిపి..ఇతర సంప్రదాయ పద్ధతుల్లో కట్టిన కోట నిర్మాణంపూర్తి అయింది.విజయరామ రాజు విజయనగర కోట 1713 లో విజయదశమి పవిత్ర రోజున పునాది వేశారు. నగరా ఖానా నిర్మాణమునకు ముందు విజయనగర కోటకి విక్టరీ వంపు ప్రధాన ద్వారం. ఇది ఒక వైపు హనుమంతుని దేవాలయం మరియు మరొక వైపు లక్ష్మ దేవత ఉంది. కోట యొక్క ప్రధాన ద్వారం తూర్పు ద్వారం గుండా ఉంది. ఈ ద్వారం వద్ద నగార్‌ఖానా ఉంది. 'నాగరా'అనేది ఒకభారతీయ పెర్కుషన్‌వాయిద్యం. 'నగారాఖానా' అంటే 'డ్రమ్ రూమ్'అనిఅర్థం. కోట నిర్మాణానికి పునాది వేసే వేడుక రోజును పవిత్రమైన హిందూ క్యాలెండరు ప్రకారం దసరా పండగ రోజులలో పదవరోజు (విజయం రోజు) విజయదశమినాడు మంగళవారం (జయవారం అని అంటారు) నాడు ఎంపికచేసి కోటకు శంకుస్థాపన చేయబడినట్లుగా తెలుస్తుంది. అయితే మొహబూబే సుభానీ (ర.అ). ఈ చెరువునుతవ్వించటంతో వారి కృపతో... హిందూమహారాజులతోకలిసి నీటిసదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేశారు. రాణి అప్పలకొండమాంబకృషితో అండర్ గ్రౌండ్‌వాటర్ స్కీమ్‌తో మంచినీటి సదుపాయం లభించింది.ఆ నగరా వాయించేందుకు ముహబూబ్ వలి(ర.అ).వారిని అభ్య ర్థించారు. వారు ప్రతిరోజు ఆపనిలోనే ఉండే వారు. అయితే ఒక రోజు నమాజ్‌సమయంలో ఆ ధంకా వాయిద్యం సమయానికి కుదరలేదు. కానీ అది మ్రోగుతూనే వుంది. ఆనాటి నుంచి వారిన ధంకాషా వలి మొహబూబే సుభానీ బాబా అనే పిలిచేవారు. అక్కడ వారు లేకపోయినా సమయానికి అనుగుణంగా ధంకామ్రోగడంతో కాలక్రమంలో హజరత్ ధంకాషావలిబాబా (ర.అ)గా ప్రజలమధ్య మనస్సుల్లో స్థిరపడిపోయారు.వారి ఆధ్యాత్మిక వెలుగులు అంతటా ప్రసరించేవి. ఆసంఘటన జరిగిన నాటి నుంచి రాజావారు వారికి కోటలోపలి వారికి ప్రత్యేక స్థావరం కల్పించారు.1713లో వారు పరదా చెందగాముందు కోటలోపలే వారి సమాధి నిర్మించాలని ప్రయత్నం జరిగింది. ఎన్నిసార్లు నిర్మించినా ఆ మాధి కోట బయటకువచ్చేసేది. దాంతో ఇప్పుడున్న సమాధిని నిర్మించారు. డంకేషావలి బాబా వారి కృపాకటాక్షలతో ఏయుద్ధా భయం కానీ,మతకలహాలుకానీ లేకుండా ప్రశాంతనగరంగా ఉంది .దానికిచిహ్నాంగా జుల్పికార్ జెండా కోటబురుజుపై రెపరెప లాడుతోంది.స్థానిక బొంకులదిబ్బ వద్ద ఉన్న హజరత్ సయ్యద్ దెంఖేషావలి బాబా (ర.అ). వారి 309వ సూఫీ సుగంధ మహోత్సవం వైభవంగా ప్రారంభమైయింది. ఈ ఉత్సవాన్ని మంగళవారం నుంచే ప్రారంభించారు. ఖురాన్ ఖాని, ఫాతేహ ఖాని, మహా అన్నదానం, మీలాద్ షరీఫ్ కర్యాక్రమాలతో ప్రారంభం కాగా...బుధవారం హజరత్ దెంఖేషావలి ఖాదిమ్ ఇంటినుంచి చాదర్ సందల్ ఫకీర్‌మేళాలతో..ఖవ్వాలితో నగర పురవీధుల్లో వీనులవిందుగా జరిగింది. గురువారం కూడా ఖురాన్ ఖాని, ఫాతేహ ఖాని, ఉంటుందని బాబాసేవకులు దర్గా ముతావల్లి ఫేక్ బహదూర్ (చోటు) తెలిపారు. గురువారం హజరత్ ఖాదర్‌వలి బాబా(ర.అ) వారి దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ దర్గాకు విచ్చేసి చద్దర్ పరిచారు. పూల సుగంధ ద్రవ్యాలతో బాబావారిని సేవించారు. ఈ కార్యక్రమంలో ఫేక్ సిద్ధిక్, ఎం.డి ఆరీఫ్, ఖదర్‌వలి వలిబాబా,ఫేక్ ఖాదర్ బాబా, దర్గా ముతావల్లి ఖాదర్‌వలి బాబా . ముహమ్మద్ ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు. మద్యాహ్నం..రాత్రి భారీ అన్న సమారాధన స్థానిక బొంకులదిబ్బ ప్రాంగణంలో ముతావల్లి ఫేక్ బహదూర్ (చోటు) నిర్వహించారు.

ఎం.విజయభాస్కర్. విజయనగరం (మనసులో మాట ప్రతినిధి)

అనకాపల్లి లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

అనకాపల్లి, జనవరి 7 (మనసు లో మాట):అనకాపల్లి జార్జ్ క్లబ్ ఆవరణలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. విశాఖపట్నం ఐ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అగర్వాల్,డాక్టర్ అశోక్, డాక్టర్ కీర్తన వైద్య బృందం చే సుమారుగా 80 మంది కి కంటి పరీక్షలు చేసి డ్రాప్స్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. వి గౌరీపతి మాస్టారు, కార్యదర్శి సుబ్బారావు మాస్టారు, ఉపాధ్యక్షులు ఎంబీ వి స్వామి, కోశాధికారి విల్లూరి సత్యనారాయణ, రిటైర్డ్ తహశీల్దార్ పగడాల వీరభద్రరావు, మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్. రాయవరంలో అక్షర ఆంధ్ర వాలంటీర్లుకు

పుస్తకాలు పంపిణీ

ఎస్. రాయవరం,జనవరి 7,(మనసులో మాట): రాష్ట్రంలో శత శాతం అక్షరాస్యత సాధించేలక్ష్యంతో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమంను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎస్. రాయవరం ఎంపిడిఓ మీనాకుమారి అన్నారు. ఎస్. రాయవరంలోని మండలమహిళా సమాఖ్య కార్యాలయఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నిరక్ష్యరాస్యులైన వయోజనులుకు చదవటం, రాయటంను వాలంటీర్లుతో నేర్పించే కార్యక్రమం అక్షర ఉల్లాస్ కార్యక్రమం అన్నారు. వాలంటీర్లు సహాయంతో డిజిటల్, ఆర్థిక అక్షరాశ్యతను కూడ పెంపొందించే లక్ష్యంతోఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లుకు పుస్తకాలు పంపిణీచేసారు.గతంలో పనిచేసిన అక్షరాశ్యులుగా చేసిన వాలంటీర్లుకు బహుమతులను అందచేసారు. ఎంపిపి కె. వెంకటలక్ష్మి, జెడ్పీటిసి కె. దేవి. డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ, టిడిపి నాయకులు అబద్దం, వినోద్ రాజు, వెంకట్రాజు, శ్రీనివాసరావుతోపాటు వెలుగు ఎపిఎం, సిసిలు, విఓఎలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామస్తులు శ్రమదానంతో పనులు

హుకుంపేట నవంబర్ 7 (మనసులో మాట) మండలంలోని దుర్గం పంచాయితీ దరగెడ్డ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో గ్రామస్తులు బుధవారం శ్రమదానంతో పనులు చేపట్టారు. గ్రామంలో సరైన డ్రైనేజ్ సౌకర్యం లేక వర్షపు నీరు రోడ్లపై, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉండిపోతుంది. దీంతో దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి వనరులు కలుషితమై చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.సుమారు 110 కుటుంబాలు, దాదాపు 560 మంది జనాభా నివసిస్తున్న ఈ గ్రామంలో మౌలిక వసతుల కొరత కొనసాగుతోంది. డ్రైనేజ్ కోసం గ్రామ డిపో నుంచి ఊరు శివారు వరకు సుమారు 500 మీటర్ల మేర కాలువలను స్వచ్ఛం చేస్తూ శ్రమదానంతో శుభ్రపరిచారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ పనులకు సుమారు 5 లక్షల రూపాయల గ్రాంట్ ప్రకటించి శంకుస్థాపన చేసినప్పటికీ ఆ పనులు ప్రారంభం కాలేదని గ్రామస్తులు గుర్తు చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి గ్రామ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వర్డ్ నెంబర్ గెమెల్లి రమేష్, డిప్పాల నరసింగరావు, డిప్పల సుబ్బారావు, డిప్పల సూరిబాబు, పెసా కమిటీ అధ్యక్షుడు పాంగి వెంకటరావు, పంగి యోహాను, కొర్ర సుబ్బారావు, దీపాల అర్జున్, వంతల బంగారు, పాంగి దోంబు తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజ్ పనులు త్వరగా పూర్తయితేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వారు స్పష్టం చేశారు.

గుంటపల్లి గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

పాయకరావుపేట జనవరి 7 మనసులో మాట.. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సొంత నిధులతో విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి గుంటపల్లి గ్రామంలో 42 మంది విద్యార్థులకు సైకిళ్ళు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెద్దం సుజాత కన్నబాబు,ఉమ్మడి విశాఖ జిల్లాల జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గా రావు,సుంకర సూరిబాబు,కక్కల శ్రీను,రెడ్డి,స్కూల్ కమిటీ చైర్మన్ నాగం సీతారామమూర్తి,హెచ్.ఎం జి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేస్తున్న పంచాయతీ అధికారులు లంక శ్రీను నిర్మాణం పైన నోటీసులు జారీ

హుకుంపేట నవంబర్ 7 (మనసులు మాట).. గ్రామ పంచాయతీ పరిధిలోని హుకుంపేట గ్రామంలో భవన నిర్మాణాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను పంచాయతీ అధికారులు గుర్తించారు. ఈ నిర్మాణాలు చేస్తున్న షేక్ వహీద్, లంక శ్రీనివాసరావు అనే ఇద్దరికి బుధవారం నోటీసులు జారీ చేశారు.గ్రామ పంచాయతీ అధికారి తమ పరిశీలనలో, ఈ నిర్మాణాలు పూర్తిగా అనుమతులు లేకుండా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. నిర్మాణాలకు సంబంధించి మీ వద్ద ఉన్న హక్కు పత్రాలు లేదా చట్టబద్ధమైన ఆధారాలు ఏవైనా ఉంటే, నోటీసు అందిన రెండు రోజులలోగా పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని ఆయన ఆదేశించారు. అలా చేయని పక్షంలో నిబంధనల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు పంచాయతీ అధికారులకు పూర్తి అధికారం ఉన్నట్లు కార్యదర్శి స్పష్టం చేశారు.

పారిపిల్లమ్మ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

అచ్చుతాపురం మనసులో మాట; మండలంలో చీమలాపల్లి లోపారిపిల్లమ్మ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం జరిగింది సంక్రాంతి సంబరాలు సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ నిర్వహించారు చోడపల్లి రాంబల్లి నావి కాలనీ మధ్య జరిగిన మ్యాచ్లో చోడపల్లి టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి 128 పరుగులు చేశారు నావికొలనీ టీం 88 పరుగులకే వెన్న తిరిగింది ఈ మ్యాచ్లో 6 సిక్స్ లు 4 ఫోర్లు 58 పరుగులు చేయడంతో మేన్ అఫ్ ది మ్యాచ్ చొప్ప దుర్గ కి తూర్పు కాపు సంఘం మండల కన్వీనర్ గంజి రామకృష్ణ సిఐటియు మండల కన్వీనర్ కె.సోమునాయుడు చేతుల మీదుగా మేన్ అఫ్ ది మ్యాచ్ సీల్డ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు గుర్రాల శివ, పారిపల్లి శ్రీను, మామిడి వంశీ,గుర్రాల శీను, పెయ్యల మోహన్ పారిపల్లి గణేష్, కంఠం రెడ్డి ఉపేంద్ర కంఠం రెడ్డి ఉపేంద్ర, నగిరెడ్డి శంకర్ పరువులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

అక్రమాలు పై ప్రశ్నించినందుకే

అప్పల రాజు పై పిడియాక్ట్-సి

ఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఎస్.రాయవరం, జనవరి 7,(మనసులో మాట): ప్రజాస్వామ్యం లో ఉద్యమాలు చేసే హక్కు ప్రతిఒక్కరికి ఉందని, అక్రమాలు పై ప్రశ్నించినందుకే సిపిఎం నేత అప్పలరాజు పై పిడియాక్ట్ తో అరెస్టు చేసారని సి ఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి హెచ్ నర్సింగరావు అన్నారు. ఎస్. రాయవరం మండలం ధర్మవరం గ్రామంలోని అప్పలరాజు కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు మేమంతా ఖండించామన్నారు. ప్రజాసమస్యలు పై ప్రశ్నించే ధైర్యం కమ్యూనిస్ట్ లుకు ఉందని,సమస్యలును ప్రశ్నిస్తున్నందునే అప్పలరాజు ను టార్గెట్ చేసారన్నారు.సి ఐటియు అఖిలభారత సదస్సులో ఈ విషయాన్ని ఖండించామన్నారు. నక్కపల్లిలో భూములు సేకరణ పై సిపిఎం పార్టీ మొదటినుండి ఉద్యమం చేస్తుందని, ఈ ఉద్యమం అప్పలరాజు అరెస్టుతో ఆగదని నర్సింగరావుఅన్నారు. అప్పలరాజుకు అండగా ఉంటామని ఆయన కుటుంబ సభ్యులుకు హామి ఇచ్చారు.

విధులకు 'వెలుగు' లేదు.. కుర్చీలే 'కొలువు'!

హుకుంపేట వెలుగు కార్యాలయంలో సమయపాలన ఏది?

ఉదయం 11 గంటలైనా కనిపించని ఏపీఎం, సిబ్బంది..ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న ఆఫీసు..

గిరిజనుల గోడు పట్టని వైనం..అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా ఆగ్రహం!

హుకుంపేట జనవరి 7 (మనసులో మాట) ప్రభుత్వ కార్యాలయాలు గిరిజనులకు సేవలు అందించడానికి ఉన్నాయా, లేక సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికా అనే ప్రశ్న హుకుంపేట మండల ప్రజల్లో తలెత్తుతోంది. మండల కేంద్రంలోని 'వెలుగు' కార్యాలయం బుధవారం నాడు సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచింది. గడియారంలో సమయం ఉదయం 11 గంటలు దాటుతున్నా కార్యాలయంలో ఏ ఒక్క అధికారి గానీ, సిబ్బంది గానీ కనిపించకపోవడం గమనార్హం.వివిధ పనుల నిమిత్తం మారుమూల గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు బుధవారం ఉదయం నుంచే కార్యాలయానికి చేరుకున్నారు. తీరా లోపలికి వెళ్లి చూస్తే ఏపీఎం సీటుతో సహా కింది స్థాయి సిబ్బంది కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమయపాలన పాటించాల్సిన ఏపీఎం గైర్హాజరు కావడంపై గిరిజనులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయం మొత్తం ఖాళీ కుర్చీలతో కనిపించడంతో పని కోసం వచ్చిన పేద ప్రజలు

బయట పడిగాపులు కాస్తూ నిరీక్షించాల్సి వచ్చింది. గిరిజన ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించి మహిళా సంఘాలకు అండగా నిలవాల్సిన వెలుగు పథకం సిబ్బంది తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం నుంచి వేల రూపాయల జీతాలు తీసుకుంటూ విధులకు గైర్హాజరవుతూ గిరిజన ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఉదయం 11 గంటల వరకు కార్యాలయానికి రాకపోవడానికి గల కారణాలను అడిగేవారు లేకపోవడం వల్లే అధికారులు ఇంతగా బరితెగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లోని కార్యాలయాలపై పర్యవేక్షణ లోపించిందని, అందుకే అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించకుండా విధులను నిర్లక్ష్యం చేస్తున్న హుకుంపేట వెలుగు ఏపీఎంపై, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఏ.ఏం.ఏ.ఎల్ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయ సెంటినరీ క్రికెట్ కప్ పోటీలు పాల్గొన్న వివిధ డిగ్రీ కళాశాలల క్రికెట్ జట్టు

అనకాపల్లి రూరల్, జనవరి 7 (మనసులో మాట): ఉత్తరాంధ్రలో పేరొందిన ఏ ఎం ఏ ఎల్ కళాశాల మైదానంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటినరీ క్రికెట్ కప్ టోర్నమెంట్ పోటీలు పొటా పోటీగా జరుగుతు న్నాయి. స్థానిక ఏ.ఏం.ఏ.ఎల్. కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ క్రికెట్ టోర్నమెంట్ మూడవ రోజులో భాగంగా మొదటి మ్యాచ్ లో డి.వి.యన్. కళాశాల అనకాపల్లి వారి పై స్పేస్ డిగ్రీ కళాశాల వారు విజయం

సాధించారు. రెండవ మ్యాచ్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల చోడవరం పై ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాల అనకాపల్లి జట్టు విజయం సాధించినట్టు పీడీ కెవిఎస్ నాయుడు, ప్రిన్సిపాల్ జయ బాబు తెలిపారు. గురువారం ఉదయం సెమీఫైనల్స్ లో మొదటి మ్యాచ్ స్పేస్ కళాశాల అలాగే గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పాడేరు రెండు టీములు, రెండవ మ్యాచ్ లో ఏ.ఎం.ఏ.ఎల్. కళాశాల అలాగే డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య పోరు రసవత్తంగా జరుగుతుందని వారు తెలిపారు. స్పోర్ట్స్ కమిటీ, పిడి శత్రుఘ్న అన్ని ఏర్పాట్లు చేసి పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.

గోవాడ సుగర్ రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

- జిల్లా కలెక్టరుకు అఖిలపక్షం వినతి

బుచ్చయ్యపేట , జనవరి 7 (మనసులో మాట) : గోవాడ సుగర్ రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి సభ్య రైతుల కుటుంబాలను ఆదుకోవాలని గోవాడ సుగర్స్ పరిరక్షణకు నడుంకట్టిన అఖిలపక్ష కమిటీ జిల్లా కలెక్టరును కోరింది. బుధవారం మాజీ మంత్రులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీల ఆధ్వర్యంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి తప్ప మిగిలిన అన్ని పార్టీల నాయకులూ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు సంవత్సరాలు

క్రితం నుండి గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతులకు బకాయిలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు రూ. 200 కోట్లు, సిబ్బందికి జీతాలు రూ. 7 కోట్లు రూపాయలు బకాయి పడిందని పేర్కొన్నారు . ఈ ఏడాది పూర్తిగా గోవాడ సుగర్స్ లో క్రషింగ్ నిలిపివేసి చెరకు రైతులను నిలువునా ముంచేశారని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి, గోవాడ సుగర్స్ రైతులను ఆదుకునే చర్యలు చెప్పట్టాలని వారు డిమాండ్ చేసారు. ఈ సంక్రాంతికి ముందు రైతులు, సిబ్బంది బకాయిలలో కనీసం 25శాతం సొమ్మునైన చెల్లించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడాల కొండలరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులూ కొణతాల హరినాథబాబు, వేగి మహాలక్ష్మి నాయుడు తదితరులు.

జాతీయస్థాయి లో జరిగే అర్చరీ పోటీ కు ఆదివాసి విద్యార్థి

అరకులోయ, జనవరి 7 (మనసులో మాట): జాతీయ స్థాయిలో జరిగేఆర్చరీ పోటీకు అర్హత సాధించిన ఆదివాసి విద్యార్థి అరకులో యమండలంబస్కి పంచాయతీ బొన్సుగూడ కు చెందిన స్వాభి జై ప్రసాద్ మణిపూర్ రాష్ట్రంలోని ఇంపాల్ లో ఈ నెల 14 నుండి 19 వరకు జరిగే ఆర్చరీ పోటీ లో పాల్గొనేందుకుదాతలు సహాయ సహకారం అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం అన్ని సదుపాయాలతో కూడిన ఖర్సులు భరించి పోటీలకు పంపే ఏర్పాటు చెయ్యాలనీ సురేంద్ర

కోరారు.అరకులోయ మండలం బస్కి పంచాయతీ బొన్సు గుడ గ్రామానికి చెందిన స్వాభి జైప్రసాద్ మన్యం జిల్లా పార్వతీపురం జోగింపేట సి వో ఇ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుచున్నాడు. 2025నవంబర్ 7,8,9 న పాడేరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 విలు విద్యా పోటీలో ఇండియన్ రౌండ్లో మూడవ స్థానం సాధించడంతో ఈనెలజనవరి 14 నుండి 19వరకుజరిగేజాతీయ స్థాయి విలువిద్య పోటీలు మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంపాల్ లో జరిగే పోటీలో పాల్గొంటున్నారన్నారు. నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన స్వాభి జైప్రసాద్ ఆర్థిక ఇబ్బందులు వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించగలరని ఆయనవిజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులుకె. రామారావు, బిదశరథ్, స్వాభి అప్పలస్వామి పాల్గొన్నారు.

ఇంజరి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆర్డీవో విచారణ

పాడేరు రూరల్ (పెదబయలు) జనవరి 07 (మనసులో మాట)పెదబయలు మండలం ఇంజరి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ వారి ఆదేశాల మేరకు విచారణ వేగవంతమైందని ఇంచార్జ్ ఆర్డిఓ ఎం.లోకేశ్వర రావు బుధవారం పెదబయలు ఎంపీడీవో కార్యాలయంలో విచారణాధికారిగా హాజరయ్యారు.గత కొంతకాలంగా ఇంజరి పంచాయతీకి చెందిన నిధులు పక్కదారి పట్టాయని, రికార్డుల్లో చూపిన పనులకు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు పొంతన లేదని వచ్చిన ఫిర్యాదులపై ఆర్డీవో లోతుగా విచారించారు. పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బందిని పిలిపించి

నిధుల వ్యయం, నగదు ఉపసంహరణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణలో తేలిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పంచాయతీ నిధులపై ఉన్నతాధికారులు నేరుగా విచారణకు దిగడంతో మండలంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.తదుపరి విచారణ నిమిత్తం క్షేత్ర స్థాయిలో ఎం బుక్ ల ఆధారంగా 2022 - 2024 సంవత్సరం లలో జరిపిన పనుల వివరాలను తీసుకొని, ఆ సమయంలో పనిచేసిన అప్పటి జేఈలను కూడా విచారణ జరవలసి ఉందన్నారు

పి. కె. గూడెం గ్రామంలో పల్లె పండుగ 2.0 పంచాయతీ ఉత్సవాలు

నాతవరం జనవరి 7(మనసులో మాట) పల్లె పండుగ 2.0 బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ , రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రతి పల్లెలలోను పల్లె పండుగ 2.0 పంచాయతీ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పి. కె. గూడెం గ్రామం లో గోకులం షెడ్ లను తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ , టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ నంది పల్లి వెంకట రమణ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి. కె. గూడెం తాండవ నీటి సంఘం ప్రెసిడెంట్ అచ్చిర్తి వెంకటరమణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గాడి వెంకటరమణ, ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో, లాలం వెంకట రమణ, అచ్చిర్తి రాజుబాబు, పి. వెంకట రమణ,గొంప స్వామి నాయుడు, సిహెచ్ రాజు విఆర్పి, సచివాలయం సిబ్బంది, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు

బాలిక విద్యను ప్రోత్సహించేందుకే నాన్హి కాళి కిట్స్ పంపిణీ

ఎస్. రాయవరం, జనవరి 7,(మనసులో మాట): బాలికలు గౌరవం గా పాఠశాలకు వెళ్ళేందుకు ప్రోత్సహించడమే' నాన్హి కాళి ' ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు అవసరమైన కిట్స్ గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ జిఓ లు సహకారంతో పంపిణీచేస్తున్నట్లు దార్లపూడి హైస్కూల్ హెచ్ ఎం జాన్ అన్నారు. బుధవారం దార్లపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో6,7,8,9 తరగతులు చదువుతున్నవిద్యార్థినిలుకు నాన్హి కాళి కిట్స్ ను పంపిణీ చేసారు. ఈ కిట్స్ లో స్కూల్ బ్యాగ్, రెయిన్ కోట్, స్టేషనరీ, ప్యాడ్స్ వంటవి అందచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుభాషిణి, స్కూల్ కమిటీచైర్మన్ శంకరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

పాయకరావుపేట జనవరి 7 మనసులో మాట.. మండలంలోని గుంటపల్లి గ్రామంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు చేతుల మీదుగా 20 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,కక్కల శ్రీను,సుంకర సూరిబాబు,వీఆర్వో కోటేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

డివైడర్స్ పై అవెర్నెస్ బోర్డు లు ఏర్పాటు

ఎస్. రాయవరం, జనవరి 7,(మనసులో మాట):ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద జాతీయ రహదారికి ఇరుపక్కల ఉన్న డివైడర్స్ పై పోలీసు అవెర్నెస్ బోర్డు లు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ ఐ ఎ. విభీషణరావు తెలిపారు.ఈ బోర్డు లను కె. సూట్స్ ఫంక్షన్ హాల్ వారి సహకారంతో ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి రూ. 50 వేలు విరాళం విరాళం అందజేస్తున్న ఆడారి గోపి మాధవి దంపతులు

మునగపాక, జనవరి 7, మనసులో మాట.. మండల కేంద్రం మునగపాక బైపాస్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మాణం కాబోతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మునగపాక గ్రామానికి చెందిన ఆడారి గోపి మరియు మాధవి దంపతులు 50 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, పాల సంఘం అధ్యక్షులు మల్ల సంజీవరావు, బొడ్డేడ రాము నాయుడు, కాండ్రేగుల జగ్గారావు, ఆడారి చిన్న గోపి, దిమ్మల శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు నిండు ఆశీస్సులు అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

సృజన వాణి 6.0కి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

చీడికాడ జనవరి 7, (మనసులో మాట).. మండలంలో దిబ్బ పాలెం హైస్కూల్ చెందిన ఇద్దరు విద్యార్థులు 6.0 ఎంపికయ్యారు నియోజవర్గంలో మాడుగుల మండలం వీరవెల్లి గ్రామంలో సుజనవాణి స్వచ్ఛంద సంస్థ ఉంది ఈ సంస్థలో ఈనెల 9 నుండి 13వ తేదీ వరకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు పాఠశాల నుండి ఏడో తరగతి చదువుతున్న మారాజు గిరి ఆధాడ శైలజా ఎంపికయ్యారన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఏడో తరగతి క్లాస్ టీచర్ భూషన రావు పాఠశాల చెందిన ఉపాధ్యాయులు అభినందించారు.

జాబ్ క్యాలెండర్ హామీలు అమలు చేయాలి

నర్సీపట్నం ,జనవరి 7 (మనసులో మాట).. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ అమలుకు నోచుకోలేదని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ బొంతు రమణ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏటా జనవరి వస్తోంది.. పోతుంది. సంవత్సరాలు మారుతున్నా, క్యాలెండర్లు మారుతున్నా, ప్రతి నెల ఫస్ట్ తారీఖున జాబ్ క్యాలెండర్ ఇస్తామని రికార్డు చేసి మరీ చెప్పిన హామీకి విలువ లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతకు ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకున్న కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో కూడా జాబ్ క్యాలెండర్ ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడటమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోందని ఎద్దేవా చేశారు. 2025 జనవరి జాబ్ క్యాలెండర్ ఎక్కడ? రెండేళ్ల పాలనలో రెండు జాబ్ క్యాలెండర్లు ఎక్కడ? ఇదిగో.. అదిగో అంటూ ఊరించడం తప్ప ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్ ఎందుకు విడుదల చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ కాదు, జోక్ క్యాలెండరుగా మారిందని, ఇది నిరుద్యోగ బిడ్డలను దగా చేసిన దగా క్యాలెండరు అని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన నిరుపేద కుటుంబాల యువత ఉన్నది అమ్ముకుని మరీ కోచింగులు తీసుకుంటూ, ఉద్యోగాలు వస్తాయా రావా అన్న తీవ్ర ఆందోళనలో జీవిస్తున్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో కలిపి రెండు లక్షలకు పైగా ఖాళీలు ఉన్నట్లు అంచనా ఉన్న నేపథ్యంలో, వెంటనే 2 లక్షల ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కొలువయ్యాక కొలువులు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ప్రత్యేకంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ నిరుపేద వర్గాల పక్షన కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని రమణ అన్నారు.

నర్సీపట్నంలో జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నర్సీపట్నం, జనవరి 7 (మనసులో మాట)సమాజాభివృద్ధికి విద్యే మూలాధారం అన్న లక్ష్యంతో జనసేన పార్టీ నర్సీపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయంలో కీలక సేవా కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు,విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ తన సొంత నిధులతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టిన అల్లాడ సురేష్, ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూపార్టీ ఆశయాలకు అనుగుణంగా అల్లాడ సురేష్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారని అన్నారు. విద్యార్థుల కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు. విద్యతోనే పేద కుటుంబాల భవిష్యత్తు మారుతుందని,అందుకే జనసేన పార్టీ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ పంచాద హరినాథ్, స్థానిక జనసేన నాయకులు,కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలికల రక్షణే లక్ష్యం
అక్రమ లింగ నిర్ధారణ పై ఉక్కుపాదం

పిసిపిఎన్ డిటి చట్టం అమలు లో ఏ మాత్రం సడలింపు ఉండదు - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జనవరి 07 (మనసులో మాట): జిల్లాలో లింగ వివక్షను పూర్తిగా నివారించి బాలికల సంరక్షణకు చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పిసిపిఎన్ డిటి (ప్రి-కాన్సెప్షన్ అండ్ ప్రి-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్) చట్టం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు, నర్సింగ్ హోంలు, డయాగ్నస్టిక్ సెంటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనుమతి లేకుండా అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగం, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, పిసిపిఎన్ డిటి చట్ట ఉల్లంఘనలు చోటుచేసుకుంటే సంబంధిత కేంద్రాలపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో ఉన్న పరికరాల వివరాలు, రోజువారీగా కేంద్రాలను సందర్శించే రోగుల వివరాలతో కూడిన సరైన రికార్డులను తప్పనిసరిగా నిర్వహించా లని పోలీసు అధికారులకు సూచించా రు. అలాగే ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని, బాలికల విలువను తెలియజేసే కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాలని తెలిపారు. పిసిపిఎన్ డిటి చట్టం సమర్థవంతంగా అమలైతే జిల్లాలో లింగ నిష్పత్తి మెరుగుపడుతు ందని కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హైమావతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సూర్యలక్ష్మి, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పి ఎం సూర్య ఘర్ పథకాన్ని వినియోగదారులు
సద్వినియోగం చేసుకోవాలి
విద్యుత్ శాఖ డి ఈ ఈ కే త్రినాథరావు - పలు గ్రామాల్లో నేడు అవగాహన సదస్సులు

నర్సీపట్నం రూరల్, జనవరి 7 (మనసులో మాట) : ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పథకాన్ని విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ నర్సీపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే త్రినాథ రావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలో నర్సీపట్నం రామారావు పేట, మాకవరపాలెం మండలం గిడుతూరు, జంగాలపల్లి గ్రామాల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాథ రావు మాట్లాడుతూ, విద్యుత్ ఆదా చేయడం కోసం ప్రభుత్వము ప్రజల కోసం ప్రత్యేకమైన కార్యక్రమం చేపట్టిందని విద్యుత్తు బిల్లులు తగ్గించుకోవడానికి ఇది మంచి అవకాశం అని తెలిపారు. 78 వేలు సబ్సిడీ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 20వేలు రూపాయలు అదనంగా సబ్సిడీ మంజూరు చేస్తుందని, బ్యాంకు లోను కూడా మంజూరు చేస్తుందని తెలిపారు. కరెంటు బిల్లులు జీరో వరకు తగ్గుతాయని సోలార్ పెట్టుకోవడం వలన పూర్తిస్థాయి విద్యుత్ ఆదా తో పాటు రిటర్న్ అమౌంట్ కూడా వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ రేషన్ కార్డుతో కాంట్రాక్టర్ను సంప్రదిస్తే ఆన్లైన్ ద్వారా స్కీముకు అప్లై చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మనోజ్, లైన్ మాన్ శివ, మాకవరపాలెం ఏఈ, గిడుతురు జంగాలపల్లి సర్పంచులు, ఎంపీటీసీ, పంచాయతీల కార్యదర్శులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం టీడీపీ సిద్ధాంతం
మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసిన నేతలు
మహిళలను అన్ని విధాలుగా ఆదుకున్నది టిడిపి ప్రభుత్వమే
హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది-- నాయకులు

నక్కపల్లి, జనవరి 07, మనసులో మాట.. హోం మంత్రి అనిత నివాసం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 8 గ్రామాలకు చెందిన మత్స్యకారులకు మొత్తం 38 ఇంజన్లను సబ్సిడీపై పంపిణీ చేశారు. అలాగే ఒక్కోటి రూ.14,000 విలువ గల 309 సెల్ ఫోన్లను అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. సుమారు 200 మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే సిద్ధాంతంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళలను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని, గత ప్రభుత్వంలో 'నాడునేడు' పేరుతో దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను అన్ని విధాలుగా గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు.కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మంత్రి అనిత అనేక పోరాటాలు చేశారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి అనిత సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందించారని తెలిపారు. ఇటీవల డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను మంత్రి ఆధ్వర్యంలో సత్కరించారని, రెండు రోజుల క్రితం పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ అందజేశారని పేర్కొన్నారు. మత్స్యకారులకు సబ్సిడీపై ఇంజన్లు,వివిధ పరికరాలు అందజేస్తున్నామని, కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని కొప్పిశెట్టి వెంకటేష్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినోద్ రాజు మాట్లాడుతూ, మహిళలు వంట చేసేటప్పుడు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఇంజన్లు, అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు, మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. మత్స్యకారుల తరఫున బొంది కాశీ విశ్వనాధ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు ఎలాంటి పరికరాలు ఇవ్వలేదని అన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు మాట్లాడుతూ, ఎన్టీ రామారావు మహిళలకు సమాన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. మంత్రి అనిత కృషితో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. మహిళలను గుర్తించిన పార్టీ టీడీపీనేనని, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని పేర్కొన్నారు.పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ మాట్లాడుతూ, హోం మంత్రి అనితను నియోజకవర్గ ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకునే విధంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం 4 మండలాల పరిధిలో ముఖ్య నాయకులు హాజరయ్యారు.

పాడేరులో ఘనంగా బాలలపై
లైంగిక వేధింపుల నివారణ అవగాహన సదస్సు
గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అడిషనల్ డి.ఎం.ఇ డాక్టర్ హేమలత దేవి

పాడేరు రూరల్ జనవరి 7 మనసులో మాట.. చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టడం మనందరి సామాజిక బాధ్యత అని పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అడిషనల్ డి.ఎం.ఇ డాక్టర్ హేమలత దేవి పిలుపునిచ్చారు. బుధవారం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో 'చైల్డ్ సెక్షువల్ అబ్యూజ్' (బాలలపై లైంగిక వేధింపులు) అనే అంశంపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ, బాలలపై లైంగిక వేధింపుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన అంశాలను క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు, విద్యార్థులకు చేరవేసేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ముఖ్య వక్తగా విచ్చేసిన సైకియాట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ.. పిల్లలపై వేధింపుల వల్ల కలిగే మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక మానసిక సమస్యల గురించి వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎదురవుతున్న ఆన్‌లైన్ గ్రూమింగ్ వీడియో గేమ్స్ ప్రభావం మరియు పోక్సో చట్టంపై అందరికీ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. బాధితులకు అండగా నిలవడంలో వివిధ శాఖల బాధ్యతలను ఆయన వివరించారు.ఈ సదస్సులో ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ శారద, విద్యా శాఖ, న్యాయ శాఖ అధికారులు, నైస్ ఫౌండేషన్ మరియు మాన్సీ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మినుములూరు, ఈదులపాలెం పి.హెచ్.సి సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఈ అంశంపై అవగాహన పొందారు..

అక్రమ డిప్యూటేషన్లు మీద ఉన్న శ్రద్ధ..!

ఆదివాసి విద్యార్థుల సంక్షేమం కోసం ఎందుకు లేదు...?

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ . మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.కుమార్.....

పెదబయలు జనవరి.7. మనసులో మాట: ఆదివాసి ప్రాంతంలో మినీ గురుకులాలు మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో అక్రమ డిప్యూటేషన్లు మీద ఉన్న ప్రేమ, ఆదివాసి విద్యార్థుల సంక్షేమంపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,మూల్ నివాసి సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. కుమార్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో ఉన్నటువంటి, మినీ గురుకులాలు అంజలి శనివారం, జి మడుగుల, గోమంగి. మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో అక్రమ డిప్యూటేషన్ల వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా కుంటుపడుతుందని, డిప్యూటేషన్ మీద వెళ్లినవారు వారి యొక్క సంపాదన ధ్యేయంగా విద్యార్థుల సంక్షేమం పూర్తిగా మర్చిపోతున్నారు, దీనికి పూర్తిగా అధికారుల ఆద్యం పోస్తున్నారు. మినీ గురుకులాల్లో, ఆశ్రమ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు చనిపోతున్నారు. మరియు విద్యార్థులకు అందించవలసిన మెను సక్రమంగా అమలు చేయకుండా, అనేకమార్లు ఫుడ్ పాయిజన్ అయినా వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేదని, వాటిపై శ్రద్ధ చూపించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు.ఉదాహరణకు : పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులంలో, కొంతమంది రాజకీయ నాయకుల స్వప్రయోజనాల కోసం. గతం నుండి నేటి వరకు తమకు అనుకూలమైనటువంటి వ్యక్తులను, డిప్యూటేషన్లు మీద పంపించి, విద్యార్థుల సంక్షేమం పూర్తిగా మరిచిపోయి సంపాదన ధ్యేయంగా ఎంచుకున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. ఇటీవల గోమంగి మినీ గురుకులంలో డిప్యూటేషన్ల వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా కుంటుపడుతుందని, డిప్యూటేషన్ మీద వెళ్లినవారు వారి యొక్క సంపాదన ధ్యేయంగా విద్యార్థుల సంక్షేమం పూర్తిగా మర్చిపోతున్నారు, దీనికి పూర్తిగా అధికారుల ఆద్యం పోస్తున్నారు. మినీ గురుకులాల్లో, ఆశ్రమ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు చనిపోతున్నారు. మరియు విద్యార్థులకు అందించవలసిన మెను సక్రమంగా అమలు చేయకుండా, అనేకమార్లు ఫుడ్ పాయిజన్ అయినా వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేదని, వాటిపై శ్రద్ధ చూపించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు.ఉదాహరణకు : పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులంలో, కొంతమంది రాజకీయ న డిప్యూటేషన్ మీద వెళ్లినటువంటి కొద్దిమంది. విద్యార్థులు పడుకునే, మంచాలు(బెడ్లు) అమ్మి వేసిన పరిస్థితి ఉంది. ఈ విషయం గతంలో పనిచేసినటువంటి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కి మరియు ఇప్పుడు వరకు గురుకులం లో ఓ ఎస్ డి పనిచేస్తున్న వారికి తెలిసినప్పటికీ, కనీసం వాటి పై విచారణ జరిపించలేదన్నారు. అదేవిధంగా అదే స్కూల్లో అనేకమార్లు ఫుడ్ పాయిజన్లు, మెనూ అమలు చేయలేని దాఖలలో ఎన్నో ఉంది. కానీ వాటిపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం చాలా దుర్మార్గం. మొన్నటి వరకు గురుకులంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులతో ఇన్చార్జి బాధ్యతలు నడిపిస్తూ, మళ్లీ ఆగమేగాల మీద విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చిన తర్వాత కూడా డిప్యూటేషన్ మీద పంపించడం వెనక రహస్యం ఏమిటని, వారు ప్రశ్నించారు. కొంతమంది వ్యక్తులు అధికారులు కుమ్మక్కై విద్యార్థుల చదువులు పక్కనపెట్టి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, వారు మండిపడ్డారు. మినీ గురుకులాలలో తక్షణమే అక్రమ డిప్యూషన్ రద్దుచేసి గురుకులాల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులను వార్డెన్, ఓఎస్ఓ పోస్టులకు నియమించాలని, ఒక ప్రకటనలో తెలిపారు

యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు
యూకేలో ఘన స్వాగతం

అచ్యుతాపురం మనసులో మాట: యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంగళవారం యునైటెడ్ కింగ్డమ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న జనసేన పార్టీ శ్రేణులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అభిమానులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.మొదటిసారి జనసేన పార్టీ అధికారంలోకి రావడం, అలాగే పవన్ కళ్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో జనసేన పార్టీ మరింతగా అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పల్లి శ్రీనివాస్, ఎల్లపు రమేష్, వడ్రనం నాగరాజు, బోనం మధు, పి. సతీష్, గంటా అరుణ్, కె. కేశవ్, పంజా కిషోర్ పాల్గొన్నారు.

మార్చి లోగా 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలి : జడ్పీ సీఈవో

కె కోటపాడు – జనవరి 7 (మనసులో మాట) : ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం 15వ ఫైనాన్స్ నిధులు మార్చిలోగా ఖర్చు చేయాలని జడ్పీ సీఈఓ పి నారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిమిత్తం హాజరై విలేకరులతో మాట్లాడారు. ఈ సంవత్సరం అనకాపల్లి జిల్లాకు రూ. 31,68,58,364 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి అన్నారు. ఈ నిధులను 24 మండలాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ నిధులతో గ్రామాల్లో లింకు రోడ్లు బోర్లు స్వచ్ఛ రథాలకు విద్యుత్ చార్జీలు గ్రీన్ అంబాసిడర్ల వేతనాలకు ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు. ఇందులో 15% నిధులు అంగన్వాడి అసంపూర్తి భవనాలకు కాంపౌండ్ వాల్సు ఇతర మౌలిక వసతులకు ఖర్చు చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ గతం కంటే మెరుగ్గా ఉందన్నారు. ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేయడం అవగాహన లేకపోవడంతో ప్రభుత్వం గ్రామాల్లో స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేసి కేవలం పొడిచేత్త సేకరిస్తుందన్నారు. ఇళ్ల ల్లో ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ వృధాగా ఉన్న పనికిరాని వస్తువులు సేకరించి వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తారని అన్నారు. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆసక్తి కలవారు స్థానిక ఎంపీడీవోలను సంప్రదించాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఎంపీడీవో సాంబశివరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
గురువారం 8 జనవరి 2026
పేజీ : 10

పోలవరం ప్రాజెక్ట్ పనులు
సిఎం చంద్రబాబు పరిశీలన

ఏలూరు, పోలవరం జనవరి, 7 (మనసులో మాట) .. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు బుధవారం పోలవరం ప్రాజెక్ట్ లోని పలు విభాగాలలో పనుల ప్రగతిని పరిశీలించారు. బుధవారం ఉదయం పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి పనుల ప్రగతిని పరిశీలించారు. జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సూపెరింటెండెండింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, తదితరులు ముఖ్యమంత్రికి ప్రాజెక్ట్ పనుల ప్రగతిని ముఖ్యమంత్రి కి వివరించారు. అనంతరం అప్పర్ కాఫర్ డాం చేరుకొని, అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాప్ - 1, గ్యాప్ 2, ఈసిఆర్ఎఫ్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, కుడి ప్రధాన కాలువ కనెక్టివిటీస్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ లను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైబ్రో కంప్యాక్షన్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. సిఎం వెంట జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మంత్రులు డా. నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారధి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్,, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ., ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభృతులు ఉన్నారు.

9న రాయవరం రానున్న
సీఎం చంద్రబాబు

- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్యే వేగుళ్ళ

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి మనసులో మాట, జనవరి 7: పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న మండపేట నియోజక వర్గం పరిధిలోని మండల కేంద్రం రాయవరంలో నిర్వహించనున్న కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసీ), జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు తెలిపారు. బుధవారం సాయంత్రం రాయవరం గ్రామంలో ఇంచార్జ్ కలెక్టర్, ఎస్పీ, స్థానిక శాసన సభ్యుడితో కలసి సభా స్థలి, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించారు. ముందస్తు భద్రతా చర్యలు నేపథ్యంలో రూట్ మ్యాప్ ను అనుసరించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ సీఎం పర్యటనకు సంబంధించి సభా ప్రాంగణం, సమావేశ స్థలం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తదితర ఏర్పాట్లను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.అలాగే హెలిప్యాడ్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలు, భద్రతాపరమైన ఏర్పాట్లు, వీఐపీ , సామాన్య ప్రజలు రాకపోకల సౌలభ్యం దృష్ట్యా అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. రహదారుల మరమ్మతులు, శానిటేషన్, విద్యుత్ సరఫరా, తాగునీటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా గ్యాలరీ, విద్యుత్తు సరఫరా, తదితర అంశాలపై దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందని తెలిపారు. కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. సభా వేదిక, హెలిప్యాడ్, సీఎం ప్రయాణించే రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత తదితర అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, భద్రత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను మండపేట నియోజకవర్గానికి గర్వకారణంగా భావిస్తూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నారని వివరించారు. అంతకు ముందు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి స్థానిక శాసన సభ్యుడు వేగుళ్ళ జోగేశ్వరరావు తో కలసి సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో సీఎం భద్రత అధికారి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఆర్ అండ్ బీ అధికారులు, అగ్ని మాపక అధికారి శ్రీనివాస్, డీఎస్పీ వీ పార్వతి, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా సర్వే అధికారి బీ లక్ష్మీ నారాయణ, రెవెన్యూ, పోలీసు, ఆర్ డబ్ల్యు ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీపాదుని గుడి కమిటీ
నియామక ఉత్తర్వులపై 'స్టే'?!

- కోర్టు ఉత్తర్వులనే ధిక్కరిస్తారా..
- పిఠాపురంలో ఆసక్తికర చర్చ

పిఠాపురం (మనసులో మాట), జనవరి 7: కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ సంస్థానానికి సంబంధించి కమిటీ నియామకంపై రాష్ట్ర హైకోర్టు (అమరావతి) నిలుపుదల (స్టే) ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పిఠాపురం పట్టణంలోని శ్రీపాద శ్రీవల్లభ సంస్థానాన్ని సుమారు 40 సంవత్సరాల క్రితం ఆర్యవైశ్యులు చెక్కా రామకృష్ణ అండ్ బ్రదర్స్ స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వీధిలో స్థలం కొని శ్రీపాదుని ఆలయాన్ని నిర్మించారు. ఆ ఆలయం నిర్మించే సమయంలో పాదుకలు, కమండలం తదితర వస్తువులు లభించాయని పట్టణంలో కథలు కథలుగా చెబుతుంటారు. పీఠాధిపతి సజ్జనగడ రామస్వామి ఆదేశాలు, ఆయన పర్యవేక్షణలో శ్రీపాదుడి ఆలయం నిర్మించి ఆర్యవైశ్య ప్రముఖులే గత తొమ్మిది సంవత్సరాల క్రితం వరకూ ఎంతో అభివృద్ధి చేశారు. ఇదిలా ఉండగా..2017లో ఈ ఆలయాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ స్వాధీనం చేసుకుంది. అప్పటి నుంచి పాలక మండలిని నియమిస్తోంది. ఇందులో భాగంగా గత సంవత్సరం (2025) ఆగస్టు 7న దేవదాయ శాఖ శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం చైర్మన్ పదవి నియామకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులు అమలు కాకుండా చెక్కా చలపతిరావు హైకోర్టు ను ఆశ్రయించారు. ఈ ఆలయ అభివృద్ధికి తమకు అవకాశం ఇవ్వాలని, తమ పెద్దల నుండీ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని చెక్కా చలపతిరావు కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో కోర్టు చైర్మన్ నియామక ఉత్తర్వులపై స్టే జారీ చేసినట్టు పిటీషనర్ చలపతిరావు 'మనసులో మాట' ప్రతినిధికి తెలిపారు.

రాజానగరంలో త్వరలో
జూపార్కు ఏర్పాటుకు ప్రతిపాదన

క్షేత్ర స్థాయిలో పరిశీలన - ప్రకృతి పర్యాటకానికి అనుకూలమని వెల్లడించిన ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా రాజానగరంలో జూపార్కు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు.బుధవారం రాజానగరం మండల పరిధిలోని దివాన్ చెరువులో ఉన్న అటవీ భూమిని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి నేతృత్వంలో ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఈ ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించిందని, సాధ్యాసాధ్యాల పరిశీలన అనంతరం త్వరలో కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంత భౌగోళిక పరిస్థితులు, అటవీ విస్తీర్ణం, పర్యావరణ అనుకూలతలపై పరిశీలన కోసం వచ్చిన కేంద్ర సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ.. ప్రకృతి పర్యాటక అభివృద్ధికి ఈ ప్రాంతం అన్ని విధాలా అనుకూలమని తెలిపారు. ప్రస్తుతం రాజానగరంలో సుమారు 311 హెక్టార్ల రిజర్వు ఫారెస్ట్ ఏరియా ఉందని, అందులో 250 హెక్టార్ల భూమిని జూపార్కు కోసం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సాధ్యాసాధ్యాల పరిశీలన కోసం ఆఫీసర్ బెన్ నేతృత్వంలోని బృందాన్ని రాజానగరానికి పంపినట్లు ఎంపీ దగ్గుబాటి వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జూపార్కు ఏర్పాటుకు ఈ ప్రదేశం అనుకూలమని బృందం నిర్ధారించినట్లు ఆమె తెలిపారు. జంతువులు, పక్షులను బంధించినట్లు కాకుండా, సహజ వాతావరణంలోనే సందర్శకులు వీక్షించేలా సరికొత్త విధానంలో జూపార్కును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అన్నీ అనుకూలిస్తే రాజానగరానికి త్వరలో జూపార్కు రానుందని, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ పురంధరేశ్వరి తెలిపారు. ఈ పర్యటనలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సెంట్రల్ జూ అథారిటీ సభ్య కార్యదర్శి డాక్టర్ వీ క్లెమెంట్ బెన్, వన్యప్రాణి, ప్రాజెక్ట్ ఎలిఫెంట్, ఫారెస్ట్ ప్రొటెక్షన్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సీజేఎకు చెందిన అజయ్, డీఎఫ్ఓ రాజమహేంద్రవరం బీ ప్రభాకర రావు, రాష్ట్ర సిల్విక్‌కల్చరిస్ట్ ఆర్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ దావీద్ రాజు, పద్మావతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లత, ఎఫ్‌బీఓ రంగారావు, అటవీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గత వైసీపీ పాలనది నిర్లక్ష్యం... కూటమి ప్రభుత్వానిది నిబద్ధత

- ప్రభుత్వ వైద్య కళాశాలలో పునరుత్తేజం - పనుల వేగవంతంపై సమీక్ష - విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూస్తాం
- సమగ్ర సదుపాయాల కల్పనపై దృష్టి - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: మెడికల్ కళాశాలలు, రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల గత వైసీపీది నిర్లక్ష్యం అయితే.. వాటి సాకారం కోసం కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బుధవారం నగరంలో నిర్మాణంలో ఉన్న రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఆయనతో పాటు సంబంధిత విభాగాల ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, విద్యా శాఖ అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ మెడికల్ కళాశాల పనులు కొంత వరకు ఆలస్యమైనా, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను సమకూర్చడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి రెండు నెలలకోసారి రివ్యూ నిర్వహిస్తూ, పనులలో లోపాలు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించి వెంటనే సరిచేస్తున్నాం అన్నారు.లెక్చరర్ గ్యాలరీలు, హాస్టళ్ల పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు, ప్రస్తుతం మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం లెక్చరర్ గ్యాలరీలు, క్లాస్ రూములు, హాస్టల్ సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇక వచ్చే ఫోర్త్ బ్యాచ్ కోసం నాలుగు కొత్త లెక్చరర్ గ్యాలరీలు నిర్మిస్తున్నామని, జీ ప్లస్ 7 అదనపు హాస్టల్ భవనం మూడు స్లాబ్ లు పూర్తయ్యాయన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి మొత్తం పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. అలాగే విద్యార్థులు అడిగిన చిన్నచిన్న సదుపాయాలు గీజర్లు, వాషింగ్ మెషిన్లు, డ్రైయర్లు, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ వంటి అంశాలనూ ప్రాధాన్యంగా పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. విద్యార్థుల అభ్యర్థనలు నిజాయితీగా పరిశీలించి, సాధ్యమైన వాటిని వెంటనే పూర్తి చేయిస్తున్నామన్నారు. పిల్లలు చదువు మీదే దృష్టిపెట్టేలా వాతావరణం కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. గత వైసీపీ పాలనది నిర్లక్ష్యమైతే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వానిది నిబద్ధత అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శలు చేశారు.గతంలో ఈ కాలేజీ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు ఆగి పోగా, పార్టీ కార్యాలయాలు మాత్రం రికార్డు సమయంలో నిర్మించారని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దాన్ని భర్తీ చేస్తోందన్నారు.గత ప్రభుత్వం పెద్ద పెద్ద మెడికల్ కాలేజీల నిర్మాణం చేశామని ప్రచారం చేసుకునే వారని, వాస్తవంగా ఎంత మేర పూర్తి చేశారో ఇప్పుడు ప్రజలకు స్పష్టమవుతోందన్నారు. అవన్నీ అరకొరగా వదిలేసి వెళ్లిపోయారని విమర్శించారు. లోకేష్ పర్యటనతో మెడికల్ విద్యార్థుల్లో నమ్మకం పెరిగింది..తాజాగా ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరం పర్యటన సందర్భంగా మెడికల్ కళాశాలను కూడా సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన విషయం గుర్తు చేశారు. లోకేష్ విద్యార్థుల సమస్యలను నేరుగా విని, అవి తన దృష్టిలో ఉన్నాయని భరోసా ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు సృష్టించడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పని చేస్తాం అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాజమహేంద్రవరం నగరం క్లీనెస్ట్ సిటీగా అవార్డులు అందుకుంటోందన్నారు. ఇక విద్యా రంగంలో కూడా మోడల్ సిటీగా నిలవాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. మెడికల్ కళాశాల, గవర్నమెంట్ హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాల పనులు పూర్తైతే ఈ నగరం ఆరోగ్య రంగంలో హబ్‌గా అవతరిస్తుందన్నారు. విద్యార్థులకు, పౌరులకు ఇబ్బంది కలగకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రతీ నిర్ణయాన్ని ప్రజల నమ్మకానికి తగిన విధంగా అమలు చేస్తోందని, రాజమహేంద్రవరం అభివృద్ధి ఎటూ ఆగిపోదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులే ప్రాధాన్యం..పర్యటనలో ఎమ్మెల్యే కళాశాల పరిధిలో హాస్టల్ బ్లాకులు, మల్టీ స్టోరీ క్లాస్ రూమ్స్, ఎంసిహెచ్ బ్లాక్, క్రీడా మైదానం నిర్మాణాలను పరిశీలించి అవసరమైన చోట సూచనలు ఇచ్చారు. మన ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ప్రతీ పనికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం, రాజమహేంద్రవరం ప్రతిష్ట కోసం ఈ కళాశాల పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తాం అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పునరుద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వాసు వెంట ఉన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను
తక్షణం పరిష్కరించాలి..

- నాదెండ్ల మనోహర్‌కు అసోసియేషన్ వినతి పత్రం

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: రాష్ట్రంలో ఉన్న 30 వేల మంది రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని చౌక ధరల దుకాణ దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద ఆయనను కలిసి తమ సమస్యలు విన్నవించారు. కమిషన్ 3 రూపాయల పెంచడం ద్వారా రేషన్ డీలర్లను ఆదుకోవాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా ఉగాది కల్లా కమిషన్ పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు జామి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు బత్తి నారాయణరావు, ప్రెసిడెంట్ నమ్మి వెంకటేశ్వరావు, కొల్లాపు రమేష్ బాబు, కోశాధికారి కాలెపు ఆదిరాజు, జనసేన నాయకులు, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డెరెక్టర్ షేక్ బాషా, టిడిపి నాయకులు చల్లా వెంకటేష్, అర్బన్ రేషన్ డీలర్ల సంఘ సభ్యులు ఉన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మార్చి , 2027 పోలవరం ప్రాజెక్ట్

మొదటి దశ నిర్మాణం పూర్తి చేయాలి

- నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ మొత్తం 2027, జనవరి లోగా పూర్తిచేయాలి
- పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యావరణ, ఆధ్యాత్మిక పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందేలా చర్యలు
- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

పోలవరం / ఏలూరు, జనవరి, 7 (మనసులో మాట).. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణ పనులన్నీ 2027 మార్చి కి పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంజనీరింగ్ అధికారులకు చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలులో బుధవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధానమైన ఈసిఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని, గ్యాప్ 2 నిర్మాణ పనులను 2027, మార్చి నాటికి పూర్తిచేసేలా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశలో 41. 15 మీటర్ల నిర్మాణానికి సంబంధించి 2027, జనవరి నాటికి అర్హులైన నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజి ని అందజేసి, కాలనీల నిర్మాణాన్ని పూర్తిచేసి, కాలనీలోకి నిర్వాసితులను తరలించాలన్నారు. పునరావాస ప్యాకేజి అమలుపై ప్రతీ నెల సమీక్షిస్తానన్నారు. నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ద్వారా అనకాపల్లి, విశాఖపట్నం వరకు సాగు, త్రాగునీరు తో పాటు అన్ని నీటి అవసరాలకు నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ పనులను పారదర్శకంగా చేపట్టాలన్నారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తాను ఎప్పటికప్పుడు పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్షిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ ను 2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే పూర్తిచేసి, జాతికి అంకితం చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా రూపొందించాలి

పోలవరం ప్రాజెక్ట్ బహుళార్ధకసాధక ప్రాజెక్ట్ అని, రాష్ట్రానికి సాగు, తాగునీరు అందించడం తోపాటు జల విద్యుత్ కూడా జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ ప్రాంతం అంతా నీటితోను, అటవీ ప్రాంతంతోను అద్భుతంగా ఉంటుందని, పర్యాటకంగా ఎంతగానో అనువైన ప్రదేశమన్నారు. రోడ్డు, రైల్ సౌకర్యాలు ఉన్నాయని,వీటితోపాటు విమానాశ్రయం కూడా దగ్గరలో ఉన్నదన్నారు. కాకినాడ పోర్ట్ కు రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తే కార్గో సేవలు కూడా నిర్వహించుకోవచ్చన్నారు. ఇక్కడ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు పర్యావరణ, ఆధ్యాత్మిక పరమైన టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ స్పోర్ట్స్, బోటింగ్, వంటివి ఏర్పాటుచేసి, పర్యాటకులు బస చేసేందుకు అనువైన హోటల్స్ నిర్మాణం వంటివి చేపట్టి పర్యాటకాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి , జలవనరుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖరం, సోము వీర్రాజు, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, డా. కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమీషనర్ ప్రశాంతి, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డీఎఫ్ ఓ పి..వి. సందీప్ రెడ్డి, ఆర్డీఓ రమణ, పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి, మెగా సంస్థ ఎండి కృష్ణారెడ్డి, జెసీఈఓ సతీష్ బాబు, జీఎం గంగాధర కుమార్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7:రాజమహేంద్రవరం నగరంలోని 9వ డివిజన్ బర్మా కాలనీలో గల ఆర్సీఎస్ మిల్స్ నగర పాలక సంస్థ మోడల్ ప్రాథమిక పాఠశాలను సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఐడీబీఐ బ్యాంకు సీఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

జగ్గంపేట దేవి ఫిషరీష్ లో

వ్యక్తి అనుమానాస్పద మృతి

జగ్గంపేట (మనసులో మాట) జనవరి 7.. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామ సమీపంలో ఉన్నటువంటి దేవి ఫిషరీస్ ఫ్యాక్టరీలోపనిచేస్తున్న కార్మికుడు అనుమానస్పద రీతిలో మృతి చెందిన ఘటన మంగళవారంచోటుచేసుకుంది. కట్టమూరు గ్రామానికి చెందిన నడిపెల్లి నాగేశ్వరరావు అనే వ్యక్తి దేవి ఫిషరీస్ ఫ్యాక్టరీలో గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం ఫ్యాక్టరీ కి వెళ్ళిన అతను ఫ్యాక్టరీ లో అనుమానస్పధంగా మృతి చెందాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కార్మికుడు చనిపోతే ఆ విషయం మృతుని కుటుంబీకులకు తెలియపరచకుండా వారికి వారే వారి అంబులెన్స్ లో తిప్పి చనిపోయాడు అని చెబుతున్నారని మృతుని కుటుంబీకులు ఫ్యాక్టరీ వద్ద ఆందోళన కు దిగారు.సిసి టీవీ ఫుటేజ్ ఆధారాలను చూపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.మరణించిన కార్మికుని కుటుంబానికి దేవి ఫిషరీష్ యాజమాన్యం న్యాయం చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

రిలయన్స్ స్కాలర్షిప్ కు జిబిఆర్ విద్యార్థిని ఎంపిక

అనపర్తి (మనసులో మాట) జనవరి 7: స్థానిక జిబిఆర్ కాలేజ్ విద్యార్థిని ప్రతిష్టాత్మక రిలయన్స్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. జిబిఆర్ జూనియర్ కాలేజీలో ఇటీవల ఇంటర్ పూర్తి చేసిన పందిరి హంసిక, 2025-26 విద్యా సంవత్సరానికి రిలయన్స్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా ప్రతిభ ఆధారంగా అందిస్తున్న ఉపకార వేతనానికి (స్కాలర్షిప్) ఎంపిక అయ్యారు. హంసిక ప్రస్తుతం షాలిని టాయ్ మోగే హోమియోపతి రీసెర్చ్ సెంటర్, మహారాష్ట్రలో బి హెచ్ ఎం ఎస్ డిగ్రీ చదువుతున్నారు, ఈ చదువు నిమిత్తం రెండు లక్షలు రూపాయల ఉపకార వేతనాన్ని, ఐదు సంవతఎరాలకు రిలయన్స్ ఫౌండేషన్ నిర్వాహకులు అందిస్తారు. ఈ ఉపకార వేతనానికి ఎంపికైనా విద్యార్థినికి జిబిఆర్ విద్యాసంస్థల చైర్మన్, తేతలి ఆదిరెడ్డి (కొండబాబ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అబ్బాయి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వామి అభినందనలు తెలియజేశారు.

ఘనంగా వాసవి క్లబ్ కపుల్స్ ఆలయం కార్యవర్గం

ప్రమాణ స్వీకారం..

అధ్యక్ష కార్యదర్శులు గా సీత, రత్నమాల

తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 07: తాళ్ళరేవు వాసవి క్లబ్ కపుల్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం ఘనంగా జరిగింది. బుధవారం కోరింగ ఫార్మసీ కళాశాలలో జరిగిన వాసవి క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ సమయమంతుల కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత విషయాలకు తావు ఇవ్వకుండా ఐకమత్యం తో సేవ చేయడం ద్వారా క్లబ్ కు మంచి పేరు వస్తుందన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజియన్-2 క్లబ్ అధ్యక్షురాలిగా గుండు సీత, కార్యదర్శిగా కొమ్మూరి వెంకట నాగరత్నమాల, కోశాధికారిగా సామా అన్నపూర్ణలచే వాసవీ గవర్నర్ కృష్ణమోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా 25 మంది మహిళలకు చీరలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతి ప్రతిబింబం సంక్రాంతి

- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - 6వ రోజు ఉత్సాహంగా సాగిన రంగవల్లుల పోటీలు

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను చాటేదే సంక్రాంతి పండుగ అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు 6వ రోజు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక 32, 33, 34, 35, 36, 38, 49 డివిజన్లలో నిర్వహించిన ఈ రంగవల్లుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా డివిజన్లలోని ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న సోదరీమణులు చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, ఆడపడుచుల చేతిలో రూపొందిన అద్భుత రంగవల్లులు సంక్రాంతి శోభను రెట్టింపు చేశాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలే మన పండుగలకు అసలెఎన సందడి, ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. రంగోలి పోటీలు తెలుగు సంప్రదాయాలను కొత్త తరాలకు అందించడంతో పాటు, సాంస్కృతిక వారసత్వాన్ని రక్షిస్తాయన్నారు. నగరానికి 10 రోజుల ముందుగానే సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయన్నారు. మహిళలను ఉత్సాహ పరిచేందుకే ప్రతి ఏటా తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం బహుమతులను మరింత ఘనంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. మొదటి బహుమతి డబుల్ కాట్ మంచం (పరుపు, దిండ్లుతో కలిపి), రెండవ బహుమతి త్రీ సీటర్ సోఫా సెట్, మూడవ బహుమతి వార్డ్ రోబ్ (బట్టల బీరువా), 4వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, 5వ బహుమతిగా రెండు చెఎర్లు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. 42 డివిజన్లలో ఎంపిక చేసిన విజేతలకు బహుమతులను జనవరి 10న పుష్కర్ ఘాట్‌లో సంక్రాంతి సంబరాల నడుమ ఘనంగా అందజేస్తామన్నారు. నగర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయని, బ్లేడ్, గంజాయిపై కఠిన చర్యలు తీసుకుని నియంత్రించినట్లు తెలిపారు. ప్రజల భద్రత తమ బాధ్యతగా తీసుకున్నామని, అవసరమైతే రౌడీ షీట్‌లు కూడా ఓపెన్ చేస్తున్నామని చెప్పారు. నగరంలో మహిళల రక్షణార్థం ప్రారంభించిన మీ భద్రత మా బాధ్యత, 'మహిళ రక్షక్' కార్యక్రమం రాష్ట్రంలో ప్రత్యేకమైనదని, ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి రక్షణ కల్పిస్తారని వివరించారు. నగరంలోని ప్రతి డివిజన్లో విద్యుత్తు సమస్యలతో పాటు స్థానికంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. పార్కులను అందంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కాగా ఆయా డివిజన్లలో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. కోడి పందాలు, గొబ్బెమ్మలు, హరి దాసులు, భోగి మంటలతో సంక్రాంతి శోభను ముందే తీసుకువచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే

వారి పై కఠిన చర్యలు

- రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వర్లు

రౌతులపూడి, (మనసులో మాట)జనవరి 07: మండలంలోని సంక్రాంతి పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా అసంఖ్య కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు. మండలంలోని గత ఏడాది గుండాట కోడిపందాలకు పాల్పడిన 16 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి బైండోవర్ చేసి మండల తాసిల్దార్ ముందు హాజరు పరిచామని వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రగతిలో విద్యా సంస్థ పేరెంట్స్ కు

రంగోలి ముగ్గుల పోటీలు

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. సంక్రాంతి సంబరాలు సందర్భంగా ప్రగతి విద్యా సంస్థల్లో బుధవారం పేరెంట్స్ కు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్ హిమబిందు లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ఈ పోటీలలో పలువురు విద్యార్థులకు చెందిన మదర్స్ పాల్గొని అద్భుతమైన వివిధ రంగులతో ముగ్గులను వేశారు. ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న మదర్స్ పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షణ వ్యక్తం చేస్తూ తిరిగి తమ బాల్యాన్ని గుర్తు చేసుకున్నామని పలువురు వ్యాఖ్యానించారు . పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సందర్భంగా నేటి నుండి ఈ నెల 9వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థుల పేరెంట్స్ కూడా అవగాహనను ప్రదర్శించేందుకు వినూత్న రీతిలో ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. వీటిని వీక్షిస్తున్న విద్యార్థులు కూడా ముగ్గులు పట్ల తమ అభిరుచిని పెంపొందించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందన్న అభిప్రాయంతో పాఠశాల యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గురువారం మధ్యాహ్నం పాఠశాల విద్యార్థులకు ముగ్గులు పోటీ నిర్వహించడం శుక్రవారం (9తేది న) ప్రత్యేక బొమ్మల కొలుపుతో పాటు చిన్నారులకు భోగి పళ్ళు వేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈసారి భోగి పళ్ళు వేసే కార్యక్రమాన్ని చిన్నారుల గ్రాండ్ పేరెంట్స్ ద్వారా జరపదలిచామని పాఠశాల లో నిర్వహిస్తున్న క్రీడ సాంస్కృతిక పరిరక్షణ కార్యక్రమాలతో పాటు పర్వ దినాల ఉత్సవాలను కూడా నిర్వహించడం ద్వారా మతసామరస్యాన్ని పాటించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఎన్ పూర్ణచంద్రరావు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

వివేకానంద పార్క్ సమీప స్మార్ట్ బస్ షెల్టర్

త్వరలో ప్రజల వినియోగం లోకి

కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. కాకినాడ నగరంలోని వివేకానంద పార్క్ సమీపంలో ఉన్న స్మార్ట్ బస్ షెల్టర్‌ను త్వరలోనే పునరుద్ధరించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.బుధవారం ఉదయం రామారావు పేట మూడు లైట్ల జంక్షన్ నుంచి రామారావు పేటలోని జీఆర్‌టీ గ్రాండ్ హోటల్ వరకు కొనసాగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం వివేకానంద పార్క్ వాకర్స్ సభ్యుడు గ్రంధి బాబ్జితో కలిసి వివేకానంద పార్క్ సమీపంలోని స్మార్ట్ బస్ షెల్టర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రయాణికులతో మాట్లాడుతూ, నిరుపయోగంగా ఉన్న ఈ స్మార్ట్ బస్ షెల్టర్‌ను ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్లను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి నగరపాలక సంస్థ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ ఆస్తులపై అనుమతి లేకుండా ప్రకటనలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. స్మార్ట్ సిటీ పరిధిలో ఉన్న బస్ షెల్టర్లపై అక్రమంగా ప్రకటనలు ఏర్పాటు చేసిన సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.నగర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, వివేకానంద పార్క్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

సేనాని రాజ్యంలో... సైనికుల నిరుత్సాహం

▸▸ 'జనసేన' బలోపేతం దిశగా చర్యలేవి?..

▸▸ వాస్తవ పరిస్థితులు పవన్ కళ్యాణ్ కు తెలియకుండా అడ్డుకుంటున్నది ఎవరు?

▸▸ పిఠాపురంలో ఫైవ్ మెన్ కమిటీ 'డమ్మీ'గా తయారైందా.. ▸▸ డిప్యూటీ సీఎం 'కోట'లో విచిత్ర రాజకీయాలు

ఉమ్మడి గోదావరి జిల్లాల చీఫ్ బ్యూరో మనసులో మాట, జనవరి 7: కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం అంటే ఒకప్పుడు టీడీపీ కోట. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన అడ్డాగా చేసుకోవాలనే వ్యూహం. జనసేన పార్టీ శ్రేణుల కోటగా..జనసేన పార్టీ కేరాఫ్ అడ్రసు గా మార్చాలన్నదే జనసేన అధినేత ప్రయత్నం. ఎన్నికల ముందు జనసైనికులు అంటే సుశిక్షితులైన సైనికుల మాదిరిగా ఒకే మాట, ఒకే బాట, ఒకే కుటుంబంగా..పార్టీ అధినాయకుడిని అసెంబ్లీకి పంపాలనే ఒకే ఒక అజెండాతో నిస్వార్థంగా అహరహం శ్రమించి పనిచేశారు. జనసైనికుల శ్రమ ఫలించింది. జనసేనానిని విజయం వరించింది. జనసైనికుల సంబరాలు అంబరాన్నంటాయి. అధికారంలోకి వచ్చిన తరువాత జనసేనలో పాత నీరుపోయి కొత్త నీరు వచ్చింది. అసలు సిసలైన జనసైనికులకు అయితే..పార్టీ, పార్టీ అధినేత ఉన్నతి తప్పిస్తే మరొకటి ఆశించడం లేదు. జనసేనకు నిస్వార్థంగా పనిచేసిన జనసైనికులను ఇప్పుడున్న నాయకులూ పెద్దగా గుర్తించడం లేదనేది పలువురి ఆవేదన. కనీసం మాట వరుసకైనా 'ఎలా ఉన్నావని' ప్రశ్నించడం లేదనేది వారి మానసిక ఆవేదన.

జనసేన అధికారంలోకి రాగానే ఎవరెవరో కొత్త కొత్తగా పార్టీలో చేరి..తామే జనసేన నాయకులమని, తమవల్లే జనసేన పార్టీ నెగ్గిందని..పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని బాకాలు కొట్టుకుంటుంటే..గత పుష్కర కాలం పైగా జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన కార్యకర్తలు, నాయకులు 'మారుతున్న రాజకీయ పరిణామాల పట్ల' తమ అధినేతకు..కనీసం అగ్ర నేతలకు వివరించి చెబుదామన్నా కష్టమవుతోందట. ఎన్నికలకు ముందు ఏ కార్యకర్త ఫోన్ చేసినా 'హలో' అంటూ ఆప్యాయంగా మాట్లాడే నాయకులు..ఇప్పుడు అదే కార్యకర్త ఫోన్ చేస్తే 'సార్ లేరు.., సార్ బిజీగా ఉన్నారు..సార్ క్యాంప్ లో ఉన్నారు, సార్ మీటింగ్ లో ఉన్నారు'..ఇవే సమాధానాలు. కనీసం ఎప్పుడో ఒకప్పుడు ఫోన్ చేసి మాట్లాడితే అదే సామాన్య కార్యకర్తకు పంచభక్ష్య పరమాన్నం.

ఎదురుగా వచ్చినా..చూడరు

నాయకులు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్నా..పార్టీ కార్యకర్తలను చూడరు. చూసినా నవ్వరు. పలకరించరు. ఇదేమీ పరాభవమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనసేన ఓటమికి విశ్వ ప్రయత్నాలు చేసిన వారిని అందలం ఎక్కించి, కష్టపడి పనిచేసిన వారిని శతృవులు మాదిరిగా చూడటం ఏమిటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో త్యాగాలు, అవమానాలు, కేసులు, బెదిరింపులు.. ఇవన్నీ భరాయిస్తూ కుటుంబాన్ని కూడా పట్టించుకోకుండా..జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా అహోరాత్రులు శ్రమించి పనిచేసి..విజయాన్ని కట్టబెట్టడమే తాము చేసుకున్న 'పెద్ద నేరమా' అని ప్రశ్నిస్తున్నారు.

సమర్థుడి రాజ్యంలో..

పిఠాపురం అంటే పవన్ కళ్యాణ్ అడ్డా. డిప్యూటీ సీఎం కోట. అదొక జనసేన సామ్రాజ్యం.. అన్న రీతిలో తయారు చేయాలని జనసైనికులు ఆశపడ్డారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సమర్థుడే. ఢీ కొనడం ఎవరి తరం కాదు. అటువంటి కంచుకోటలో ఇప్పుడు అసమర్థులు పెత్తనం చెలాయిస్తున్నారని, పార్టీ పరువుతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రమ శిక్షణ గల పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని మనో వేదన చెందుతున్నారు. జనసేన పార్టీకి చెడ్డ పేరు తెచ్చేలా చర్యలు చేపడుతున్నారని జనసైనికులు, పిఠాపురం నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు. అన్నిటా తమదే పై చేయి చేసుకుని చక్రం తిప్పుతున్నారని ధ్వజమెత్తుతున్నారు. ఎవర్ని ఎక్కడ ఉంచాలో తెలియని జనసేన నాయకులు..'కాని వారికి కంచాలు..అయిన వారికి ఆకులు' అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని మండిపడితున్నారు. ఇప్పుడు తమపైనే ఆధిపత్యం చెలాయిస్తూ.. శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

ఎవరు నాయకుడో..ఎవరు ప్రత్యర్థో..

పిఠాపురంలో ప్రజలు ఇప్పుడు విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జనసేన పార్టీకి ఎవరు నాయకుడో, ఎవరు ప్రత్యర్థో తెలియని పరిస్థితి. ఎవరికి వారే నాయకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజుల్లో..పార్టీ ఇన్చార్జిగా మర్రెడ్డి శ్రీనివాస్ ను నియమించారు. ఆయన చాలా వరకూ అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని ప్రయత్నించారు. కానీ పిఠాపురంలో పద్మ వ్యూహం లాంటి రాజకీయాలను అర్థం చేసుకునే సరికి..అనేక ఆరోపణలు, అపవాదులు మూటగట్టుకున్నారు. పుంఖాను పుంఖాలుగా మర్రెడ్డిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్ళాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, మర్రెడ్డి శ్రీనివాస్, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ..కలిపి ఫైవ్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. మళ్ళా ఆ కమిటీ నాయకత్వంలో సమన్వయం లోపించడంతో మర్రెడ్డి శ్రీనివాస్ ను తొలగించి ఆ స్థానంలో ఓదూరి కిశోర్ ను నియమించారు. ఈ కమిటీలో నాయకుల మధ్య 'ఇగో'..వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ కమిటీలో ముగ్గురు..కాకినాడ ఎంపీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ..వీరిని సామాన్యులు కలవడం కష్టమే. వారికున్న పనుల రీత్యా ఏ సమయంలో ఎక్కడ ఉంటారో తెలుసుకుని అక్కడకు వెళ్ళి తమ సమస్యలు చెప్పుకోలేరు. వాస్తవానికి ఈ కమిటీ ప్రజల కోసం కాదు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారని చెబుతారు. మరి పిఠాపురంలో పార్టీ ఇన్చార్జి ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలియడం లేదు. తమ సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబును కలవాలంటే జనసేన పార్టీలో కొందరికి ఇబ్బందిగా ఉంటోందట. ఫైవ్ మెన్ కమిటీ ప్రస్తుతం ఉందో లేదో కూడా ఆ పార్టీ శ్రేణులే స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. కొందరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలుగా గుర్తింపు తెచ్చుకున్న వారి వద్దకు ప్రజలు వెళ్ళినా..వారూ ఏమీ న్యాయం చేయలేకపోతున్నారు. "తమ పరిస్థితే ఏంటో తెలియదు..మా గోడు పట్టించుకునే వారే లేరు..మీ సమస్యలు ఎలా పరిష్కరిస్తాం" అని జన సైనికులు తమలో తాము మానసికంగా నలిగిపోతున్నారట. నిజానికి డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిథ్యం వహించే పిఠాపురం నియోజకవర్గంలో జనసైనికులు అత్యంత ఉత్సాహంగా, మిగిలిన నియోజకవర్గాలకు స్ఫూర్తిగా నిలవాలి. అటువంటిది..నాయకుల ఆధిపత్య పోరు మూలంగా గ్రూపు విభేదాల కారణంగా.. నిస్సహాయ స్థితిలో, నిరుత్సాహంగా..ఎవరికీ ఏమీ చెప్పుకోలేని పరిస్థితుల్లో పిఠాపురం జనసేన పార్టీ శ్రేణులు ఉంటున్నట్టుగా కనిపిస్తోంది.

పవన్ తలచుకుంటే.. అన్నీ సమసిపోతాయి..

పిఠాపురం జనసేన పార్టీలో అంతర్గత వ్యవహారాలపై ఆ పార్టీ అధినేతకు స్పష్టమైన సమాచారం వెళ్ళడం లేదని జనసైనికులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ కు తెలిస్తే మాత్రం అంతా ఒక కొలిక్కి తెచ్చేస్తారనే నమ్మకం పార్టీ శ్రేణులలో ఉంది. పిఠాపురంలో జనసేన పార్టీ శ్రేణులతో ఒకే ఒక్క సమావేశం నిర్వహిస్తే..అటు పార్టీ పటిష్టతతో పాటు, ఇటు పార్టీ శ్రేణులలో మునుపటి ఉత్సాహం కనిపిస్తుందని చెబుతున్నారు. కానీ..అధినేతను, పార్టీ శ్రేణులను కలపకుండా కొన్ని శక్తులు అడ్డుకోవడం వలనే 'జనసేన' నానాటికీ బలహీనపడుతోందని పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. మరి ఈ నెల 9న పిఠాపురం వస్తున్న పవన్ కళ్యాణ్.. జనసేన పార్టీ శ్రేణుల 'మనసులో మాట' అర్థం చేసుకుని ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహిస్తే..జనసైనికులకు 'సంక్రాంతి' ముందుగా వచ్చినట్లే. చూదాలి మరి..నాయకులు ఆ విధమైన ఏర్పాట్లు చేస్తారో లేదో.

షార్ట్ సర్క్యూట్ తో బస్సు దగ్ధం

- డ్రైవర్ అప్రమత్తతో పది మంది సురక్షితం

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: కొవ్వూరు-రాజమండ్రి గామన్ బ్రిడ్జి పై సాంకేతిక లోపం కారణంగా ఒక ప్రైవేటు బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే డ్రైవర్ అప్రమత్తత వల్ల బస్సులో ఉన్న పది మంది సురక్షితంగా బయట పడ్డారు. ఇందుకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు, బస్సు డ్రైవర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం జిల్లాకు చెందిన ఆర్ఆర్ఆర్ ట్రావెల్స్ కు చెందిన స్లీపర్ బస్సు..ఖమ్మం నుంచి విశాఖకు మంగళవారం రాత్రి 9 గంటలకు బయల్దేరింది. అర్ధరాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో రాజమండ్రి బైపాస్ కొవ్వూరు టోల్ గేట్ దాటి గామన్ ప్లై ఓవర్ బ్రిడ్జి మీదకు వచ్చే సరికి ఏదో కాలుతున్న వాసన రావడంతో వెంటనే డ్రైవర్ సైదులు బ్రేక్ వేసి, కిందకు దిగి చూడగా ఇంజన్లో నుంచి పొగలు రావటాన్ని గమనించాడు. వెంటనే బస్సులో ఉన్న సహ డ్రైవర్, క్లీనర్ కు బస్సులో ఉన్న ఆరుగుర్నీ దిగిపోమని చెప్పమన్నాడు. ఈ హెచ్చరికతో బస్సులో ఉన్న అందరూ కిందకు దిగిపోయారు. ఫైర్ సిలెండర్లతో మంటలను అదుపు చేసేందుకు బస్సు సిబ్బంది ప్రయత్నించారు. ఈ లోగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపుచేయడానికి ప్రయత్నించారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులో ఫైర్ కిట్ ఉందని, ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ ఉన్నాయని, షార్ట్ సర్క్యూట్ వల్ల బస్సు కాలిపోయిందని డ్రైవర్ సైదులు తెలిపారు.

కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గీసాల శ్రీనివాసరావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. కాకినాడ రూరల్ స్థానిక గంగానపల్లి గ్రామానికి చెందిన గీసాల శ్రీనివాసరావు కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రావు సోమవారము ఉత్తర్వులు జారీ చేశారు. గీసాల గతంలో వైకాపా పార్టీలో విశిష్ట సేవలు అందించారు గత ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పాలనకు పీఎం మోడీ పరిపాలనకు ఆకర్షితులై గ్రామ శ్రేయస్సు కోసం బిజెపి లో జాయిన్ అయ్యారు. గత 20 నెలలుగా బిజెపిలో తనదైన శైలిలో సేవలు అందించటంతో పాటు బిజెపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు . గీసాల బిజెపిలో పనితీరును గమనించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బిజెపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి సిఫార్సు చేయగా జిల్లా అధ్యక్షులు గీసాలను ఉపాధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా గీసాల మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలిపారు గీసాల శ్రీనివాసరావు కి గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు మన బీసీ నాయకులు అధిక సంఖ్యలో వారి ఆఫీసు నందు స్వీట్లు తినిపించి దుస్తాలువ తో సత్కరించారు ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల నాయకులు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు అలయన్స్ డాక్టర్ కొమ్మన తాతారావు మాట్లాడుతూ శ్రీనివాస రావు గ్రామంలో చేసిన సేవలు గుర్తిస్తూ శ్రీ ఫౌండేషన్ నేషనల్ అవార్డు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డ్ శ్రీ ఫౌండేషన్ సర్వో నీడ్స్ వారి చేతుల మీదుగాతీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండ వినాయక కాదా సాయి శివరామకృష్ణమూర్తి కర్రి శివరామకృష్ణ పికీ శివప్రసాద్ దొడ్ల అప్పలరాజు నైనాపు శివకుమార్ కలసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి సంబరాలు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనపై

పటిష్టమైన ఏర్పాట్లు చేయండి

- అధికారులను ఆదేశించిన ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్

పిఠాపురం (మనసులో మాట) జనవరి 07.. సంక్రాంతి సంబరాలు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు, డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను ఆయన.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో థింసా, కోలాటం, రేలారే.. రేలా జానపద భ, కొమ్ము, కోయ, గరగ నృత్యాలు, డబ్బులు, తప్పెట గుళ్ళు, సినీ కళాకారులతో స్టేజి ప్రదర్శనలు, కూచిపూడి నాట్యం, సంగీత విభావరిలు, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల శాఖల ద్వారా చేనేత హస్త కళా ప్రదర్శనలు, కొండపల్లి బొమ్మలు ఫుడ్ స్టాల్స్, బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, హరిదాసు, శ్రీమంతాలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ ఈ కార్యక్రమాలు అన్నింటినీ ఆస్వాదించేలా ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సంక్రాంతి సంబరాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు ఇతర రాష్ట్రం మంత్రులు, సినీ కళాకారులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. అధికారులు ఎటువంటి గందరగోళానికి గురికాకుండా ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి కార్యక్రమాలకు గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగానే 8వ తేదీ సాయంత్రానికి పిఠాపురం చేరుకుంటారన్నారు. ఇందుకనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది

ఏలూరు, జనవరి 07(మనసులో మాట).. ఏలూరు జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని బిడీపీ హాల్‌లో బుధవారం ప్రకృతి వ్యవసాయంతో వివిధ శాఖల సమన్వయంతో మండల స్థాయి కన్వర్జెన్స్ మీటింగు నిర్వహించబడింది. ఈసమావేశానికి అగ్రికల్చరు ఆఫీసర్ ఏలూరు ఆఫీసర్, పెదపాడు ఆఫీసర్, ఉంగుటూరు సిబ్బంది అలాగే ఏలూరు మండల ఆఫీసర్ హాజరయ్యారు.సమావేశంలో ప్రకృతి వ్యవసాయం ఆఫీసర్ బి.వెంకటేష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని,ప్రజల్లో దాని ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియజేయాలని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా వారి ఆరోగ్యం మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచవచ్చనని పేర్కొన్నారు. అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, పంట పొలాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేయాలని సూచించారు. చీవీచీఖీ (ప్రకృతి వ్యవసాయంపై జాతీయ మిషన్) కార్యక్రమంలో భాగంగా కొత్తగా ఎంపిక చేసిన గ్రామాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తూ సంబంధిత శాఖలతో కలిసి పనిచేస్తామంటూ అధికారులు హామీ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న రైతులకు గుర్తింపుగా డిపియం బి.వెంకటేష్ సన్మానాలు చేశారు.ఈ సందర్భంగా రైతు రెడ్డయ్య కొత్తూరు గ్రామం మాట్లాడుతూ రసాయన ఎరువులు మరియు పురుగుమందులతో పండించిన ఆహారం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని, అందువల్ల సాధ్యమైనంత వరకు అందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని కోరారు. కనీసం కొంత భూమిలో అయినా కూరగాయలు, ఆకుకూరలు పండించి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.

రామవరం గ్రామ వైసీపీ అబ్జర్వర్ గా రామకుర్తి జగాలు

పేకాట శిబిరం పై దాడి చేసిన రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వర్లు.రౌతులపూడి, (మనసులో మాట) జనవరి 07: మండలంలోని రౌతులపూడి గ్రామ శివారు పేకాట నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 52 పెక ముక్కలు 5250 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అసంఘిక కార్యక్రమాలు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటేశ్వరరావు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, కానిస్టేబుల్స్ సుభాష్ చంద్రబోస్, కొండబాబు పాల్గొన్నారు

సీపీఐ శతదినోత్సవ సభను జయప్రదం చేయండి

ఎటపాక(మనసులో మాట), జనవరి 7: పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని గన్నవరం గ్రామంలో ఈనెల 8 న జరిగే సీపీఐ శత దినోత్సవ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి స్వర్ణ తెలిపారు. ఎటపాక మండలం గన్నవరం లో సీపీఐ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొని పార్టీ వందసంత్సరాల ఆవిర్భావ దినోత్సవ సభను విజయ వంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రామక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ గారు,జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, రంప చోడవరం, చింతూరు డివిజన్ నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, మండల కార్యదర్శి నాగరాజు, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, కళావతి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

డిపార్ట్మెంటల్ పరీక్షల తీరును ఆకస్మికంగా పరిశీలించిన ఏపీపీఎస్సీ మెంబర్ ఎం సోనీ వుడ్

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. ఈ నెల 5 తేది నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్న డిపార్ట్మెంటల్ పరీక్షల్లో భాగంగా బుధవారం గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను ఏపీపీఎస్సీ మెంబర్ ఎం. సోనీ వుడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పరీక్షల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏపీపీఎస్సీ అఫీషియల్ సేఫ్ సూపరింటెండెంట్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

ఏపీ మంత్రి,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను కలిసిన తుమ్మలపల్లి

జగ్గంపేట (మనసులోమాట) జనవరి 7.. పోలవరం పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పోలవరం పర్యటన కు వచ్చిన మంత్రి మనోహర్ ను కలవడం జరిగిందని, జగ్గంపేట లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అరా తీయడం జరిగిందని, విజయవంతం చేయడంలో ప్రతి జనసేన కార్యకర్తకు భాగస్వామ్యం ఇందుకు అవసరంగా తెలియజేసారని ఈ సందర్భంగా అయన అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్షిప్ నకు టీములు

సన్నద్ధం

గండేపల్లి .(మనసులో మాట) జనవరి 7.. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ 2026 సీజన్-6 పోటీలు మూడవ రోజుపలు టెక్నిక్ అంశాలు లో టెక్నికల్ టీమ్ పరిశీలిస్తూ సాగింది.వివిధ కళాశాలల నుంచి వచ్చిన టీమ్ లు ట్రయిల్ రన్ నిర్వహిస్తూ టీమ్ సభ్యులు విద్యార్థులలో ఉత్సాహాన్ని ఉత్కంఠను నింపుతూ ఉండగా ఆదిత్య క్యాంపస్ లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మొదటి రోజు ప్రారంభ కార్యక్రమం అనంతరం టెక్నికల్ తనిఖీ,కాస్ట్ ప్లాన్,బిజినెస్ ప్లాన్ మొదలగు స్టాటిక్ ఈవెంట్స్ నిర్వహించారు.మూడవ రోజు బ్రేకింగ్ టెస్ట్,యాక్సిల్ రేషన్,స్కిడ్ పాడ్,ఆటో డ్రోస్ టెస్ట్ మొదలు డైనమిక్ ఈవెంట్స్ జరిగాయి. గురువారం నాలుగో రోజున ఎండురన్స్ మధ్యాహ్నం ఉత్కంఠ భరితంగా జరుగు తాయని డివ్యూటీ ప్రో -ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.

ఎమ్మెల్యే నెహ్రూ చొరవతో

రాజుపాలెం రామవరం రోడ్డు పునఃప్రారంభం

పనులను పర్యవేక్షిస్తున్న కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ తోట గాంధీ

కిర్లంపూడి (మనసులోమాట) జనవరి 7.. రాజుపాలెం నుండి రామవరం వెళ్లే రోడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకుని ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభించారని అందులో భాగంగా రాజుపాలెం నుండి వీరవరం వరకు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను బుధవారం కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ చొరవ తీసుకుని పనులను కొన ప్రారంభించి శరవేగంగా చేయిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పోల్నాడు గ్రామాలకు అత్యవసరమైన రోడ్డును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో పూర్తవుతున్నందుకు ఏటిపట్టి గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాలు తెలుపుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు తదితరు నాయకులు పాల్గొన్నారు.

రామవరం గ్రామ వైసీపీ అబ్జర్వర్ గా రామకుర్తి జగాలు

జగ్గంపేట (మనసులోమాట) జనవరి 7.. మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యుడు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం , తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు రామవరం గ్రామ సభ నిర్వహించిన గ్రామ అబ్జర్వర్ రామకుర్తి జగాలు.ఈ సందర్భంగా రామకుర్తి జగాలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. గ్రామ కమిటీ లలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా పాల్గొని రామవరం గ్రామానికి తోట నరసింహం, తోట శ్రీ రాంజీ రామకుర్తి జగాలు మన గ్రామానికి అబ్జర్వర్ గా నియమించారని ఈయన నేతృత్వంలో మీరందరూ కూడా కష్టపడి పనిచేసి 2029 లో తోట నరసింహం ను అధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, బడుగు, బలహీన వర్గాలకు మంచి రోజులు రానున్నాయని, జగన్మోహన్ రెడ్డి 2029 లో సీఎం అవ్వడం జరుగుతుందని, ఈ కమిటీలలో రానున్నాయని, జగన్మోహన్ రెడ్డి 2029 లో సీఎం అవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు దొడ్డ సూరిబాబు, నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, మొగిలి శ్రీను, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రావుల సురేష్ కుమార్, బండి నాగేశ్వరరావు,లింగం శెట్టి వీరబాబు, కొప్పుల శ్రీను, నామ శివ, సాధనాల సూరిబాబు, జుత్తుక లోవరాజు, చింతపల్లి రాజేష్ , గనిశెట్టి పార్వతీశ్వరరావు, అడపా మని, రామకుర్తి బాబి,తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగ్గంపేట గ్రామ వైసీపీ అబ్జర్వర్లు గా

గేడ్డం వెంకటేశ్వరరావు, అప్పన్న నాగేశ్వరరావు

జగ్గంపేట (మనసులో మాట) జనవరి 7.. మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యుడు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు జగ్గంపేట గ్రామ సభ నిర్వహించిన గ్రామ అబ్జర్వర్లు గేడ్డం వెంకటేశ్వరరావు, అప్పన్న నాగేశ్వరరావు.ఈ సందర్భంగా గేడ్డం వెంకటేశ్వరరావు, అప్పన్న నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. గ్రామ కమిటీ లలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పించాలని, స్థానిక సంస్థలలో ఎన్నికలలోఈ కమిటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా పాల్గొని జగ్గంపేట గ్రామానికి గేడ్డం వెంకటేశ్వరరావు అప్పాన నాగేశ్వరరావు లను తోట నరసింహం తోట శ్రీ రాంజీ అబ్జర్వర్లుగా నియమించారని వీరిద్దరి నేతృత్వంలో మీరందరూ కూడా కష్టపడి పనిచేసి 2029 లో తోట నరసింహంను అధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, బడుగు, బలహీన వర్గాలకు మంచి రోజులు రానున్నాయని, జగన్మోహన్ రెడ్డి 2029 లో సీఎం అవ్వడం జరుగుతుందని, ఈ కమిటీలలో జగ్గంపేట వార్డుల వారీగా ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను గుర్తించి నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, సీనియర్ నాయకులు తుల్లా రాము, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం జనరల్ సెక్రెటరీ రామకుర్తి జగాలు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ కుండా జాన్ వెస్లీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరు వీర్రాజు, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమాడి గణపతి, జగ్గంపేట మండలం జనరల్ సెక్రెటరీ సప్ప రఘు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొండ్రు అమృత రావు, కొండబాబు, తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిర్చి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంఘాల

బలోపేతానికి ముందడుగు ఐకార్

- సీటీఆర్ఐ లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐకార్నిర్కా)లో "మిర్చి ఎఫ్ పీఓ పాలన, కోతానంతర నిర్వహణ, ఎగుమతి మార్కెట్ అనుసంధానాలు" అనే అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ శిక్షణను సీఐఐ ఫౌండేషన్‌తో కలిసి ఒర్మా ఇండియా లిమిటెడ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. జనవరి 7 నుంచి 9 వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా మిర్చి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్ పీఓలు) పాలన, నాణ్యత నిర్వహణ, మార్కెట్ సిద్ధతను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన మిర్చి ఆధారిత ఎఫ్ పీఓల సీఈఓలు, డైరెక్టర్లు పాల్గొంటున్నారు. మిర్చి ఉత్పత్తి, సమీకరణ, మార్కెటింగ్ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న సంస్థలకు వీరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐఐ ఫౌండేషన్‌కు చెందిన విక్రమ్ ఎం నింబాల్ (ఎఫ్ పీఓ ప్రోగ్రామ్ మేనేజర్‌కర్ణాటక), ఒర్మా ఇండియా లిమిటెడ్‌కు చెందిన ఆర్ సెల్వారాజ్ (సీనియర్ మేనేజర్- ప్రోక్యూర్మెంట్) సంస్థాగత అనుసంధానాలు, సర్టిఫికేషన్, నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించి, వాటి ద్వారా మిర్చి ఎఫ్ పీఓలకు మెరుగైన మార్కెట్ ప్రాప్యత సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, సీఐఐ ఫేస్), మలతేష్ జేఎం (వీసీడీ స్పెషలిస్ట్, సీఐఐ ఫౌండేషన్ కర్ణాటక), పృథ్వి (సీనియర్ అగ్రోనమిస్ట్, ఫార్మిటోపియా ప్రైవేట్ లిమిటెడ్), మోహన్ రెడ్డి (ఒర్మా ఇండియా లిమిటెడ్) పాల్గొన్నారు. ప్రారంభ సమావేశంలో ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన సాంకేతిక బులిటిన్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కరుణ మాట్లాడుతూ బలమైన ఎఫ్ పీఓ పాలన, సర్టిఫికేషన్ మార్గాలు, సమిష్టి మార్కెటింగ్ వ్యూహాల ద్వారా రైతుల ఆదాయం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న ఐకార్‌నిర్కా డైరెక్టర్ డాక్టర్ ఎం శేషు మాట్లాడుతూ శాస్త్రీయ ఉత్పత్తి విధానాలు, కోతానంతర నిర్వహణ, ఎగుమతి దృష్టితో నాణ్యత ప్రమాణాలు పాటిస్తే భారత మిర్చికి దేశీయ, అంతర్జాతీయ ప్రీమియం మార్కెట్లలో విస్తృత అవకాశాలు లభిస్తాయన్నారు.ప్రారంభ సమావేశం అనంతరం ఎఫ్ పీఓ పాలన, వ్యాపార నిర్వహణ, మిర్చిలో మంచి వ్యవసాయ పద్ధతులు (జీఏపీ), సమగ్ర పురుగురోగాల నిర్వహణ, అఫ్లాటాక్సిన్ నివారణ వంటి అంశాలపై ఐకార్‌నిర్కా మరియు భాగస్వామ్య సంస్థల నిపుణులు సాంకేతిక ఉపన్యాసాలు నిర్వహించారు. నేడు (గురువారం) ఆధునిక ఉత్పత్తి సాంకేతికతలు, శాస్త్రీయ ఎండబెట్టడం, పరిశుభ్రమైన నిల్వ, గ్రేడింగ్, విలువ జోడింపు, ఎగుమతి నాణ్యత అవసరాలపై శిక్షణతో పాటు కాథేరు లోని ఐకార్‌నిర్కా బీఎస్ఆర్ ఫారంలో హీట్ పంప్ ఆధారిత మిర్చి శాస్త్రీయ ఎండబెట్టే సాంకేతికతను ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు. అదే విధంగా రేపు (శుక్రవారం) గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్‌కు పరిచయ పర్యటన నిర్వహించి, నియంత్రిత మార్కెట్లు, ఎగుమతి దృష్టితో మిర్చి వ్యాపారంపై పాల్గొనేవారికి ప్రాయోగిక అవగాహన కల్పించనున్నారు.ఈ శిక్షణ ద్వారా మిర్చి ఎఫ్ పీఓ నాయకుల నిర్వహణ, సాంకేతిక, మార్కెట్ ఆధారిత సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడి, నాణ్యత పెంపు, విలువ జోడింపు, స్థిరమైన ఆదాయ సాధనకు ఉత్తమ విధానాల అమలుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

రబీలో నీటి ఎద్దడి రానివ్వం ప్రమాదాల నివారణకు

టార్చ్ లైట్ల పంపిణీ

జగన్నాధగిరిలో ఈస్టన్ డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్

కాజులూరు మనసులో మాట జనవరి 7.. రబీ సీజన్‌లో నీటి ఎద్దడి కారణంగా రైతులు అనేక సమస్యలు, ప్రమాదాలను ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయనీ ముఖ్యంగా రాత్రి వేళల్లో కాలువల వద్ద, పొలాల్లో నీటి పర్యవేక్షణ సమయంలో సరైన వెలుతురు లేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ ఈ నేపథ్యంలో లస్కర్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈస్టన్ డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ జగన్నాధగిరిలో టార్చ్ లైట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ, రబీ సీజన్‌లో నీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో లస్కర్లు ఎదుర్కొనే ప్రమాదాలను నివారించడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రాత్రి సమయంలో కాలువల వద్ద నీటి విడుదల, పంపిణీని పర్యవేక్షించే లస్కర్లకు టార్చ్ లైట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.టార్చ్ లైట్ల పంపిణీ ద్వారా లస్కర్లకు వెలుతురు సమస్య తీరడమే కాకుండా, పాములు, జారిపడే ప్రమాదాలు వంటి అనేక అనర్థాలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సాగునీటి శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని సునీల్ కుమార్ భరోసా ఇచ్చారు.స్థానిక ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు. తమ సమస్యలను గుర్తించి, భద్రతపై దృష్టి సారించిన ఈస్టన్ డెల్టా ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు లస్కర్లలో ధైర్యాన్ని పెంచడంతో పాటు సాగుపై మరింత ఆసక్తిని కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.మొత్తంగా, జగన్నాధగిరిలో నిర్వహించిన టార్చ్ లైట్ పంపిణీ 26 మంది లస్కర్లకు అందించారు. రబీ సీజన్‌లో లస్కర్ల భద్రతకు, నీటి నిర్వహణకు ఒక ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జి పొలిశెట్టి చంద్రశేఖర్ , వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి , కాజులూరు డీసీ లకాని కృష్ణ చైతన్య , సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు , యర్రపోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి ,పెద్దాడ డిసి సానా శ్రీనివాస్ ,రామచంద్రపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి , మండపేట డిసి పడాల సుబ్బారెడ్డి , కోలంక సొసైటీ అధ్యక్షుడు బొండా నరసింహ నాయుడు , డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షులు , నీటిసంగం అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , కూటమి నాయకులు , ఇరిగేషన్ అధికారులు , సిబ్బంది , పాల్గున్నారు.

కాకినాడ శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా

అవగాహన సదస్సు

- కాకినాడ ఉప రమణ అధికారి కే శ్రీధర్

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. రహదారి ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రోడ్డు రవాణా అండ్ రహదారుల మంత్రిత్వ శాఖ (మార్త్) సంయుక్తంగా జనవరి 1 వ తేది నుండి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన అనే నినాదాలతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ మాసోత్సవాల్లో భాగంగా 7 జనవరి 2026న కాకినాడలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఉప రవాణా అధికారి కె. శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప రవాణా అధికారి కె. శ్రీధర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో రహదారి ప్రమాదాలు ప్రజారోగ్య సమస్యగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతిఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలన్నది చట్టబద్ధమైన బాధ్యత అని స్పష్టం చేశారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి అలవాట్లు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులను గౌరవించడం వంటి అంశాలపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా అధికారి కె. శ్రీధర్ కాకినాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ ఎం. హరినాథ్ రెడ్డి, ఎన్. సబితా, అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్స్పెక్టర్లు గౌరి శంకర్, డి. కాశీ విశ్వేశ్వర రావు, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ కుమారి ఏ.వి. పద్మావతి పాల్గొని తమ సందేశాలను విద్యార్థులకు అందించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు కలిపి సుమారు 400 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో రహదారి భద్రతా ప్రమాణం చేయించి, భద్రతా నియమాలను తమ దైనందిన జీవితంలో పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో ప్రమాదాల నియంత్రణకు దోహదపడతాయని, సమాజంలో రహదారి భద్రతా సంస్కృతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు

ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ ను

సద్వినియోగం చేసుకోవాలి

ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 07: నగర పంచాయతీ పరిధిలో అనధికార లే అవుట్ లలో ప్లాట్లు అనధికార స్థలాలు కొనుగోలు చేసిన యజమానులకు ల్యాండ్ రెగ్యులేషన్ స్కిమ్ లో ఆ ప్లాట్ లను రెగ్యులేషన్ చేసుకునేందుకు ఈ నెల 23 వ తేది లోపు గడవు ఉందని నగర కమిషనర్ పి. రవి వర్మ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం లో లైసెన్స్ ఇంజినీర్లకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. రెగ్యులేషన్ చేసుకొని వారు ఆ ప్లాట్ లో భవన నిర్మాణాలకు అనుమతి లేదన్నారు

విద్యార్థులకు స్టాటస్టిక్ సైకిల్ అందజేత

ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 07: ముమ్మిడివరం ఎస్. ఐ జ్వాలా సాగర్ తనయుడు పుట్టినరోజు వేడుకలు ముమ్మిడివరం భవిత కేంద్రం లో దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. రూ. 11వేలు విలువ చేసే స్టాటస్టిక్ సైకిల్ ను ఆయన విద్యార్థులకు అందజేశారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రగతి లో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు స్టైడ్స్ 2026 నిర్వహణ

గండేపల్లి .(మనసులో మాట) జనవరి 7.. గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు స్ట్రైడ్స్ 2026 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా కొప్పనాటి మీరా సాహెబ్ ప్రొఫసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, జెఎన్టియుకె వార్లు విచ్చేశారని కళాశాల చైర్మన్ డా పి కృష్ణారావు తెలియజేసారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కృష్ణారావు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అంతేకాకుండా ఈ విద్యాసంవత్సరం నుండి టెక్నికల్ ఈవెంట్లలో భాగంగా వివిధ కల్చరల్స్ ను కుడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు వివిధ విభాగాలను సందర్శించి వాటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు బహుమతి అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, వారి పరిజ్ఞానాన్ని, ఆలోచనలని అందరితో పంచుకోవడం ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల యొక్క సృజనాత్మకత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి సత్యమోహన్ చౌదరి,ఎం వి హరనాథబాబు,ఎమ్ సతీష్, వివిధ విభాగాధిపతులు సీనియర్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఆరవ రోజు

అనపర్తి (మనసులో మాట) జనవరి 7: శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఈరోజు కార్యక్రమంగా సద్గురు త్యాగరాజ స్వామి పుణ్యతిథి, పుష్య బహుళ పంచమిని పురస్కరించుకుని, త్యాగరాజ స్వామి పంచరత్నసేవ విద్వాన్ సిహెచ్ శేషగిరిరావు, విద్వాన్ కె సాంబశివ కోటయ్య బృందం నాదస్వర వాద్య కచేరి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం అవధాన రాజహంస బిరుదాంకితులు కోట వెంకట లక్ష్మీ నరసింహ చే దేవి వైభవం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగినది. జగన్మాత యొక్క కరుణ మరియు లీలలను అత్యద్భుతంగా నరసింహ వివరించారు, ఈ కార్యక్రమం వేమూరి వేంకట సుబ్బారావు,వేంకట రమణమ్మ ఆధ్యాత్మిక ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీలుఖానా రాఘవ శేష రాధాకృష్ణ రావు, శ్రీ వి.వి. తిలక్ కుమార్, ప్రముఖ న్యాయవాది వి వి ఆర్ సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో నేటి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలనంతరం కోట వెంకట లక్ష్మీ నరసింహ ని, నాదస్వర వాద్య కళాకారుల బృందాన్ని పీలుఖానా రాఘవ శేష రాధాకృష్ణ రావు, వి.వి. తిలక్ కుమార్, ప్రముఖ న్యాయవాది, వి వి ఆర్ సుబ్రహ్మణ్యం సత్కరించారు. ఈ కార్యక్రమాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలం పూడి చిన ఆదిరెడ్డి ఉపాధ్యక్షులు మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి ఇతర సమితి సభ్యులు పాల్గొన్నారు.

బాల్యా వివాహ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు

కిర్లంపూడి (మనసులో మాట) జనవరి 7.. బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో కిర్లంపూడి మండలం కిర్లంపూడి నందు సీడీపీఓ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా స్థానిక కొక్కంటిరామ శేషగిరి రావు పంతులు విద్య ప్రాంగణం నందు స్కూల్ ఇంచార్జి హెడ్ మాస్టర్ వైకుంఠ రావు అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఎం. పూర్ణిమ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తి కాకుండా మరియు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అన్నారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అని తెలియజేసారు.బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ బాలలును స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మధు బాబు మాట్లాడుతూ హై కోర్టు ఉత్తర్వులు ప్రకారం మరియు 7వ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వారు ఆదేశాలు మేరకు 100 రోజులు కాంపెయిన్ లో బాల్య వివాహ రహిత దేశంగా తీర్చి దిద్దాలనే దృక్పథంతో ఈ అవగాహన కార్యక్రమాలును సంబంధిత శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థల సమన్వయముతో నిర్వహించడంజరుగుతుందని అన్నారు.ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుందని అన్నారు. పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.బాలల విద్య మరియు భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని మరియు బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు.అందులో బాగంగానే ఈరోజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు మానవ హారం చేయడం జరిగిందని తెలియజేశారు .ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి ఉమెన్ హెల్ప్ లైన్ 181,పోలీస్ డయల్ 112 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు.ఈ కార్యక్రమములో డీసీపీయు కౌన్సిలర్ దుర్గా రాణి సూపరవైజర్ సునీత అంగన్వాడీ టీచర్లు ప్లీడర్ మధుబాబు, మల్లేశ్వర రావు,మహిళా పోలీస్ బి.మెర్సీథామ్సన్ ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వైకుంఠ రావు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సర్వేలో లోపాలను సరిదిద్దాలి

- శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ -

కాజులూరు మనసులో మాట జనవరి 1.. కాజులూరు మండలం శీల గ్రామంలో బుధవారం నిర్వహించిన పాసుబుక్ పంపిణీ కార్యక్రమం గ్రామ రైతులకు ఎంతో ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూ సర్వేలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతులకు భూమి అనేది జీవనాధారమని, అలాంటి భూమికి సంబంధించిన రికార్డుల్లో తప్పులు ఉంటే రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భూ సర్వేలో జరిగిన పొరపాట్ల వల్ల కొంతమంది రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల సవరణ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.పాసుబుక్కుల పంపిణీ ద్వారా రైతులకు భూమిపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, బ్యాంకు రుణాలు పొందడంలో కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు తమ పాసుబుక్కులను జాగ్రత్తగా పరిశీలించి ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాభివృద్ధికి రైతుల సంక్షేమమే పునాదిగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా రైతులకు అండగా ఉంటామని సర్పంచ్ కోమలి వెంకటరమణ హామీ ఇచ్చారు. సర్వే డిప్యూటీ తాహసిల్దార్ చందన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించడానికి ఇటీవల జీవో విడుదల చేసిందని త్వరలోనే సర్వే లో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని పెంచుతూ, భూ సమస్యల పరిష్కారానికి దోహదపడేలా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి హేమా దేవి గ్రామ విఆర్వో సాయి , విలేజ్ సర్వేయర్ కాశీ విశ్వనాథ్ , కూటమి నాయకులు మాధవరపు నానాజీ కూనపురెడ్డి శివ ,స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది..

- ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో మరిన్ని ఇబ్బందులు - బియ్యం బస్తాలు పంపిణీ చేసిన వాసంశెట్టి గంగాధర్ రావు

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని 'ది రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్' వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వారు ఏ పండుగ చేసుకోలేని దుస్థితిలో ఉన్నారని, అందువల్లనే ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు ఒక్కొక్క బియ్యం బస్తా పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. ఈ మేరకు స్థానిక దేవిచౌక్ సమీపంలో ఉన్న ఆయన నివాసం వద్ద అప్సర ఆటో స్టాండ్ (అండర్ గ్రౌండ్) యూనియన్ లో ఉన్న 45 మంది ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి గంగాధర్ రావు మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షుడిగా వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆటోలు తెచ్చి స్టాండ్ ల వద్ద పెట్టుకుంటున్నప్పటికీ ఎక్కేవారు కనిపించడం లేదని దీనితో వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. లేపాక్షి ఆటో స్టాండ్ పరిధిలోని 40 మంది డ్రైవర్లకు బియ్యం పంపిణీ చేశామని, ఇప్పుడు అప్సర ఆటో స్టాండ్ కార్మికులకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఏడాదికి ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇచ్చినా దేనికి సరిపోవడం లేదని, ఫైనాన్స్ కంపెనీలు ప్రతి నెల ఓడీలపై ఓడీలు వేస్తూ ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో ఫైనాన్స్ కంపెనీలను ప్రభుత్వం నియంత్రించలేని పరిస్థితుల్లో ఉందని విమర్శించారు. మరొక వైపు పోలీసు అధికారులు.. రవాణా శాఖ టార్గెట్లు పెట్టుకుని మరీ ఆటో డ్రైవర్ల పై కేసులు రాసుకుంటూ పోతున్నారని, దీని వల్ల వారి జీవనం అగమ్య గోచరంగా మారిందన్నారు. రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ స్థాపించి 40 సంవత్సరాలు దాటడం, సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఈ మేరకు సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం ఈ విధంగా ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. మరొకవైపు కార్మిక చట్టాలు కూడా పూర్తిగా మార్చేశారని, దీని వల్ల మరింతగా ఇబ్బందుల్లోకి వెళ్లే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ఆటో కార్మికుల తరపున రోడ్డు ఎక్కితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం కూడా పోయిందన్నారు. ఆందోళనలు, ఉద్యమాలు చేసి అరెస్టులకు గురైతే తమ పరిస్థితి ఏమిటన్న ఆవేదన ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి న్యాయం చేసేందుకు జాగ్రత్తగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జోగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు టీ సురేంద్ర కుమార్, ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు తమ్మిశెట్టి రామజోగయ్య,లంక పట్టాభి, పిల్లి రాజు, చిన్నారావు, తంగిరెడ్డి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శనీయం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి

- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సునీత

ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 7.. ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని, రామకృష్ణ పరమాంసకి అత్యంత ప్రియ శిష్యుడుగా వేదాంత తత్వాన్ని ఆధునిక శైలులో వివరిస్తూ ఆధ్యాత్మికతను సామాజిక సేవలో మిళితం చేశారని,అలాగే అమెరికాలో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో సోదర సోదరీమణులారా అంటూ ప్రారంభమైన ఆయన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుని భారత సంస్కృతి, సహనాభావం, సర్వమత సమభావాన్ని అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టించిందని యువతను శక్తివంతం చేసే సందేశాలతో లేచిరండి, మేల్కొనండి లక్ష్యాన్ని చేరేవరకు ఆగవద్దు అనే నినాదంతో జాతీయ చైతన్యాన్ని రగిలించారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు, అధ్యాపకులు కే వెంకటేశ్వరరావు, ప్రయాగమూర్తి ప్రగధ,శివప్రసాద్,వీరభద్రరావు,రామారావు,శ్రీలక్ష్మి ,తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనలో

పటిష్ట భద్రత చర్యలు

- కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్

- కాకినాడ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీసీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఈనెల 8,9 10వ తేదీలలో కాకినాడ, పిఠాపురం నియోజకవర్గాల పర్యటించనున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, ఇంచార్జి కలెక్టర్, జేసీ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం చేపట్టిన విస్తృత ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. పర్యటనా ప్రదేశాలను సందర్శించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ కాలేజ్ గ్రౌండ్,ఆర్ & బి గెస్ట్ హౌస్,కాకినాడ రాంకోస తదితర ప్రాంతాలు సందర్శించారు.

ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,ఎఆర్ అడిషనల్ ఎస్పీ యస్. శ్రీనివాసరావు,కాకినాడ ఎస్డీపిఓ దేవరాజ్ మనీష్ పాటిల్,ఎస్బి డీఎస్పీ కేవీ సత్యనారాయణఎఆర్ డీఎస్పీ వి. శ్రీహరి రావుపిఠాపురం సీఐ జి. శ్రీనివాసరావుసంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే

కూటమి ప్రభుత్వ ధ్యేయం

- తూరంగిలో నులుకుర్తితో కలిసి గ్రామ ఆరోగ్య కేంద్రాలకు

- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ శంకుస్థాపన

- రైతు ముంగిట రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాలు

కాకినాడ (మనసులో మాట) జనవరి 7ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ముఖ్యం గా గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) బుధవారం స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య విప్లవానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, గ్రామీణ ప్రజల చెంతకే వైద్య సదుపాయాలను తీసుకెళ్లేందుకు భారీగా నిధులను కేటాయిస్తోందని ఆయన కొనియాడారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలోని సూర్య నగర్ సచివాలయం పరిధిలో, గోపికృష్ణ కాలనీ మరియు బుల్లబ్బాయి రెడ్డి నగర్‌లలో నూతన గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే పంతం నానాజీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావుతో కలిసి భూమిపూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో కేంద్రానికి రూ. 36 లక్షల చొప్పున వెచ్చించి ఈ భవనాలను నిర్మించనున్నారు. అచ్యుత లక్ష్మి లే అవుట్ లో కామన్ సైట్ వివాదస్పదంగా ఉన్న కారణంగా దాన్ని తాత్కలింగా నిలుపుదల చేసి సర్వే అనంతరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఈ కేంద్రాలు అందుబాటులోకి వస్తే స్థానికులకు తక్షణ వైద్య సాయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తూ రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం సూర్య నగర్ సచివాలయంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా, వారి భూములకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతులకు పారదర్శకంగా భూ హక్కులు కల్పించడం ఆనందదాయకమని, ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా యంత్రాంగం కృషి చేస్తోందని వివరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కాకినాడ రూరల్ కో- కో-ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి), ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, అయ్యప్ప స్వామి గుడి చైర్మన్ యాసలపు కన్నబాబు, బొబ్బిలి గోవిందు, జక్కి అప్పారావు (అప్పన్న), ప్రసాద్ శర్మ, పితాని తేజ, ఆకుల మణికుమార్, రాయుడు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 7: పిఠాపురం పట్టణంలో గల ప్రముఖ వైష్ణవ ఆలయం శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు 179 వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం 8.30 గంటలకు పల్లపు వీధి రామాలయం నుండి వేణుగోపాలస్వామి వారి ఆలయం వరకు త్యాగరాజ స్వామి కీర్తనల గానంతో నగర సంకీర్తన జరిగింది. శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న త్యాగరాజ స్వామి వారి సన్నిధిలో సద్గురు త్యాగరాజ స్వామి వారికి అర్చకులు విజయ జనార్ధన ఆచార్యులు ప్రత్యేక పూజలు నక్షత్ర హారతులు అందించారు.. అనంతరం 60 మంది కళాకారులతో ఐ వి ఎల్ శాస్త్రి సంగీత సమితి ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి వారి పంచరత్న కీర్తనలు జగదానంద కారక, దుడుకు గల, సాధించెనే ఓ మనసా, కనకన రుచిరా, ఎందరో మహానుభావులు, గోష్ఠిగానం జరిగింది. ఈ కార్యక్రమంలో వింజమూరి గాయత్రి, వేమూరి లక్ష్మి రాజేశ్వరి, గండికోట లలిత రామలక్ష్మి, వారి శిష్య బృందం ఐ.వి.ఎల్. శాస్త్రి సంగీత సమితి విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి వయోలిన్ పై కె. టి. సుబ్బరాయన్, మృదంగం పై శ్రీ కె. సాయికృష్ణ చక్కటి సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారిణి బి ధనలక్ష్మి,గట్టి శ్రీకృష్ణదేవరాయలు, కె. భాగ్యం, డా. జి. అనురాధ, జి. సత్య, పి. కొండలరావు మొదలైన పెద్దలు, సంగీత ప్రియులు హాజరైనారు.

సంక్రాంతి సంబరాలు విజయవంతం చెయ్యాలి

మండల ప్రజా పరిషత్

కొత్తపేట మనసులో మాట జనవరి 7.. ఆత్రేయపురం కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్ సంక్రాంతి సంబరాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు తమకు కేటాయించిన ప్రదేశాలలో ఎటువంటి వ్యర్థాలు లేకుండా ప్రత్యేక శానిటేషన్ చర్యలు చేపట్టి, ఎప్పటికప్పుడు శుభ్రత పాటించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కి కేటాయించిన విధులను సమన్వయంతో సక్రమంగా నిర్వహించి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ (పంచాయితీ రాజ్), పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

థాయిలాండ్ ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ పోటీకి శ్రీనివాస్

పెదపూడి, (మనసులో మాట) జనవరి 8; థాయిలాండ్ ప్రభుత్వం బ్యాంకాక్ నగరంలో నిర్వహిస్తున్న ఇన్నోవేషన్ కాంపిటేషన్ కార్యక్రమానికి పెదపూడి మండలం కైకవోలు గ్రామానికి చెందిన పంపన శ్రీనివాసరావు తరలి వెళ్లారు. భారత్ కు చెందిన పల్లె సృజన సంస్థ ద్వారా శ్రీనివాస్ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. విద్యుత్, పవర్ లేకుండానే కొండ ప్రాంతాలు, ఇతర నది ప్రాంతాల నుండి ఎగువ ప్రాంతాలకు నీటిని అందించే ప్రాజెక్టును శ్రీనివాస్ రూపొందించారు. ఇటీవల కేంద్ర స్థాయిలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో కూడా శ్రీనివాస ప్రాజెక్టు ఎంపిక కావడం జరిగింది. బుధవారం బ్యాంకాక్ నగరంలో బైక్ టెక్ ఆఫీస్ లో ఇన్నోవేషన్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించగా, వాటర్ ప్రాజెక్ట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోటీలో పాల్గొన్నట్లు పంపన శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు శ్రీనివాస్ పల్లె సృజన సంస్థ ద్వారా పాల్గొన్నప్పటికీ, కైకవోలు వంటి మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం భారతదేశానికి గర్వకారణంగా నిలిచే అవకాశం ఉంది. శ్రీనివాస్ అంతర్జాతీయ పోటీకి తరలి వెళ్లడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఇరుసుమండ బోరుబావి నుండి గ్యాస్ లీకేజ్

మంటలు అదుపులోకి వచ్చాయి

చుట్టుపక్కల ప్రాంతాల వారికి ముప్పు తప్పింది వారు ఇళ్ళకు చేరుకుంటున్నారు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం (మనసులో మాట) జనవరి 7 : మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జిసి మోరి 5వ బోరుబావి నుండి గ్యాస్ లీకేజీ మంటలు అదుపులోకి వచ్చాయని త్వరలో క్యాపింగ్ పనులు పూర్తవుతాయని ఇరుసుమండ గుబ్బల వారి పాలెం, చింతలపల్లి లక్క వరం గ్రామ ప్రజా నీకానికి పూర్తిగా ముప్పు బెడద తప్పిందని దాదాపుగా యధా విధిగా ఇళ్లకు చేరుకొని జీవనాన్ని సాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ రాజోలు శాసనసభ్యులు దేవవరప్రసాద్, ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు విక్రమ్ సక్సేనా, శాంత నూరు దాస్ లు పాత్రికేయులు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజ్ సంఘటన ప్రస్తుత స్థితిగతులపై వివరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీకేజీ సంఘటన జరిగి 12:30 గంటలకు మంటలు వ్యాపించాయని స్థానికంగా ప్రజలు భీతావ హులు కావడం భయాందోళనలకు గురయ్యారని నరసాపురం నుండి ప్రత్యేక రిగ్గును స్థానికంగా తీసుకుని వచ్చి నియంత్రణ చర్యలు 5 పంపులతో వాటర్ అంబ్రెల్లా గా ఏర్పరచి ముందుగా వేడి తీవ్ర తను అరికట్టడం జరిగిందని, నేటి సాయంత్రానికి పూర్తిగా మంటలు అదుపు లోకి వచ్చాయని త్వరలో బోరు బావికి క్యాపింగ్ పనులు లచేపడతారని ఆయన వెల్లడించారు. 10 మీటర్ల వ్యాసార్థం లో బృందాల నియంత్రణ చర్యలు కొనసా గుతున్నాయన్నారు. బ్లో అవుట్ మూలంగా ఏర్పడిన ఆస్తి నష్టాలపై అంచనాలు గణన ప్రారంభమైందని, అదేవిధంగా నాలుగు గ్రామాల ప్రజలకు సహాయం అందించేందుకు గణాంకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ గ్యాస్ లీక్ అయిన ఇరుసుమండ ప్రక్క మూడు గ్రామాల ప్రజలు భేతావాహులై భయాందో ళనలకు గురికా బడ్డారని, వీరిలో 102 సంవ త్సరాల వయసున్న వృద్ధులను గర్భిణీ స్త్రీలను, కాలు విరిగి సిమెంట్ కట్టలతో జీవిస్తున్న వారు హుటా హుటీనా ప్రాణ భయంతో అర్ధగంటలో పక్క గ్రామాలకు భద్రతా పరంగా చేరు కోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఓఎన్జిసి పరంగా మౌలిక వసతులు ప్రికాషన్స్ సరిగ్గా తీసు కొనని కారణంగా రిగ్గు రావడానికి పంపులు ఏర్పాటు చేయడానికి చాలా సమయం పట్టిందని అదృష్టవశాత్తు పెద్దగా నష్టం సంభవించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ రెండు రోజులలో నాలుగు గ్రామాల ప్రజలకు ఓఎన్జిసి ప్రతి నిధులు బ్లో అవుట్ నియంత్రణ చర్యలు ముమ్మరం చేయడం ద్వారా ప్రజలలో ధైర్యాన్ని నింపి భరోసాను ఇచ్చా రన్నారు కేవలం 10 శాతం మంది తప్ప మిగతా వారందరూ సాధారణ జీవనశై యధావిధిగా కొనసాగిస్తున్నాన్నారు. ఓఎన్జిసి ప్రతినిధులు బోరు బావులు రీఓపెన్ సందర్భంగా అన్ని ప్రికాషన్స్ ప్రజానీకం భద్రత చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు అదృష్టం బావుండి పెద్దగా నష్టం సంభవించలేదని నష్టం సంభవించినట్లయితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులుగా తాము ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని ఇటువంటి సందర్భాలలో వారికి ఏమి జవాబు ఇవ్వగలమన్నారు. కోనసీమ ప్రాంతంలో గ్యాస్ బోరు బావులు ఎన్ని ఉన్నాయి, రీ ఓపెన్ సందర్భంలో తీసుకుం టున్న జాగ్రత్త చర్యలు గూర్చి ముందుగా తెలపాలని రీఓపెన్ చేస్తున్నట్లయితే ఆ యొక్క బోరు బావుల వద్ద జాగ్రత్త చర్యల ద్వారా తప్పనిసరి గా భరోసాను ఇవ్వాలని సూచించారు. రీఓపెన్ చేసే సందర్భాల్లో మాస్ సమాచారాన్ని చేస్తూ ప్రజలకు తెలియజేయాలన్నారు.మటలు నియంత్రణ యొక్క ఎక్విప్మెంట్ అందుబాటులో ఉంచుకో వాలన్నారు. అదేవిధంగా నియంత్రణ కొరకు మౌలిక సదుపాయాలు ఏర్పరు చుకోవాల న్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించకుండా, ప్రజానీకానికి తెలపకుండా చమురు సహజ వాయువులు నిక్షేపాలుఎటు వంటి రీ ఓపెన్ కార్యకలాపాలు స్థానికంగా నిర్వహించ రాదని ఆయన ఖరాకండిగా ఓఎన్జిసి ప్రతినిధులకు సూచించారు. భవిష్యత్తులో ప్రికాషన్స్ అన్ని తప్పనిస రిగా పాటించాలన్నారు ఇరుసమండ గుబ్బల వారి పాలెం లక్కవరం చింతపల్లి గ్రామాలకు ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ ఓఎన్జిసి నిర్మించాల న్నారు. ఈ ప్రాంత చమురు సహజవాయువులను తరలించుకు వెళుతున్నారని కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్థానికంగా యువతకు ఓఎన్జిసి కార్యకలాపాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలన్నారు. ఓఎన్జిసి బ్రాంద్తో చుట్టుపక్కల 60 గ్రామాలకు కేంద్రంగా ఉన్న లక్కవరం గ్రామంలో ఉన్న రెండున్నర ఎకరాలలో సుమారు 25 కోట్ల నిధులు సమకూర్చి ఆరోగ్య ప్రదాయినిగా నిలిచే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజానీ కానికి ఆరోగ్య భద్రతకు అండగా నిలవాలన్నారు ఈ సమావేశం లో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్ట ర్లు విక్రమ్ సక్సేన , శాంత నూరు దాసు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ ఆర్ ఎం సి సెక్యూరిటీ గార్డ్స్

సమస్యలు పరిష్కరించాలి

- సంక్రాంతి సందర్భంగా జీతాలు 9వ తేదిన జమ చేయాలి...

- కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం కార్మిక యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరపాలి...

- సిఐటియు ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఇంచార్జి కి వినతి

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. కాకినాడ జిజిహెచ్ మరియు ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ఇంచార్జ్ శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 2025 జూన్ 1 నుండి కాకినాడ జిజిహెచ్ మరియు ఆర్ఎంసి లలో కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ సెక్యూరిటీ కాంట్రాక్ట్ నిర్వహిస్తుందన్నారు. జీతాలు బకాయిలు లేకుండా చెల్లించడం పట్ల సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామ న్నారు. అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు నిలిపివేయడం తగదని, కార్మికుల ఇతర సమస్యలపై యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి రాతపూర్వక ఒప్పందం చేయించాలని కోరారు. అదేవిధంగా సంక్రాంతి నేపథ్యంలో డిసెంబర్ నెల జీతం జనవరి 9 వ తేదీన చెల్లించాలని, సంక్రాంతి పండుగ మూడు రోజులలో ప్రతి కార్మికుడికి ఏదో ఒక రోజు జీతంతో కూడిన ప్రత్యేక సెలవు ఇప్పించాలన్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ ఎంత చెల్లిస్తున్నారో కార్మికులకు తెలియడానికి జనవరి నెలలో పేస్లిప్ అందించాలన్నారు. యూనిఫారం చీరలు ధరిస్తున్న గార్డ్స్ కి కూడా కుట్టుకూలీ ఇప్పించాలన్నారు. గత జీతాలు చెల్లింపులలో కొంతమంది 15 రోజులు, ఒక నెల , రెండు నెలలు కూడా జీతాలు జమ కాలేదని, వారందరికీ డిసెంబర్ జీతంలో కలిపి జమ చేయాలని కోరుతున్నామన్నారు. దీనిపై ఇంచార్జి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. సెక్యూరిటీ సంస్థ యాజమాన్యం వారితో మాట్లాడామని, జీతాలు త్వరలోనే జమ చేస్తామని, సెలవులు ఇతర సమస్యలపై యాజమాన్యంతో సంప్రదించి తెలియ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ – ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్. ధర్మ, కె. భాగ్యలక్ష్మి లతో పాటు నాయకులు ఎస్.సోమరాజు, ఎ. శ్రీనివాస్, కె. భాస్కరరావు, డి. అప్పన్న, వి. బాలరాజు, ఎం.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి విద్యార్థులకు అందజేసిన

స్టడీ మెటీరియల్

పల్నాడు, జనవరి 7,(మనసులో మాట): విద్యార్థి దశ నుంచి మొదలుకొని అంచెలంచలుగా ఎదిగి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు చేపట్టి నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న జి. ఈశ్వరయ్య పుట్టినరోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని పురుషోత్తపట్నం నందు గల గిరిజన గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్ గిరిజన సమాఖ్యకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఆనంద వ్యక్తం చేశారు. ఆ తదుపరి బాబూజీ వృద్ధాశ్రమంలో 50 కేజీల బియ్యం, 15 కేజీల నూనె డబ్బా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో బాపూజీ వృద్ధాశ్రమ నిర్వాహకులు మురికిపూడి ప్రసాద్ కు అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తమ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమం ఎంచుకోవడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ పట్టుదలతో ఏదైనా సాధించగలమని విద్యార్థి దశలో ఆయన చేసిన పోరాటాలు నిదర్శనం అన్నారు. విద్యా,వైద్యం ఉపాధి రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారిస్తే కొంతవరకైనా సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పి ఆనాడు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టితేనే నూతన ఆసుపత్రి నిర్మాణం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు, యువతకు ఆయన రోల్ మోడల్ అన్నారు. ఆయన చేసిన పోరాటాలను ఆదర్శంగా తీసుకోని మరింత ముందుకు వెళ్తామన్నారు. ఇలాంటి పుట్టినరోజు జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు పాలపర్తి శ్రీనివాసరావు, ఏపీ ప్రైవేట్ కాంపౌండర్స్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, గీత కులాల సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు గౌడ్,ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ బి. రాంబాబు నాయక్ తోపాటు,ఉపాధ్యాయులు,విద్యార్థుపాల్గొన్నారు.

కాకినాడ జగన్నాధపురం లో ఉన్న డాల్ఫిన్ హై స్కూల్ విద్యార్థులకు

ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

కాకినాడ (మనసులో మాట) జనవరి 7.. కాకినాడ జగన్నాధపురం నందు ఉన్న డాల్ఫిన్ హై స్కూల్ నందు చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, మహిళల రక్షణ, ఈవ్ టీసింగ్, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ట్రాఫిక్ రూరల్స్ పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు తెలియజేయాలనీ ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి, మరియు మైనర్స్ వాహనాలు నడపడం చట్ట విరుద్ధం. దీనివల్ల చట్టప్రకారం ఎదుర్కోవాల్సిన ఇబ్బందులు, శిక్షలు, మరియు దుష్పరిణామాలు గురించి తెలియజేస్తూజీట్రా లైస్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్ వలన ఉపయోగముల గూర్చి ఆటో లలో పరిమితికి మించి ఎక్కువ మంది ఆటో లలో ప్రయాణించ రాదని, ఆటోలలో వెనుకవైపు, మరియు ఆటో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చోరాదని బస్సులలో ఫుట్ పాత్ ప్రయాణం చేయరాదని చెప్పడం జరిగినది వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.మద్యపానం, సిగరెట్స్, డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్స్ మరియు చేడు అలవాట్లు కలిగిన వారికి దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగినది ఈవ్-టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్ గురించి తెలియజేస్తూ – ఒక మహిళ వేధింపులకు గురైతే తక్షణమే ఫిర్యాదు చేయాలనీ, మహిళలకి ప్రత్యేకమైన చట్ట పరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని తెలియజేయడం జరిగినది సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్ వర్క్ డిజిటల్ అరెస్టు 112, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ యొక్క కార్యక్రమం నందు ట్రాఫిక్ -1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్ -1 యస్.ఐ బి. శంకరరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం లో

విస్తృత అవగాహన కార్యక్రమాలు

- ఆర్టీఓ ఆర్ సురేష్

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం–2026 కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు ట్రాఫిక్ జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అమలు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు, సీట్‌బెల్ట్ ధరించకుండా కార్లు నడిపే డ్రైవర్లు, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడేవారు, అలాగే తప్పుడు రోడ్ లైన్లలో వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను అతిక్రమించిన 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశామన్నారు. అదే విధంగా లాలాచెరువు వద్దనున్న మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం యొక్క అవసరం, ప్రాముఖ్యతను తెలియజేసేలా చైతన్య దూతలుగా మారాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సీహెచ్ సంపత్ కుమార్, ఎం రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బీ ఉమా మహేశ్వర రావు, జీ ప్రణీత్ కుమార్, పీవీవీడీ సాయి కుమార్, మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోరంగి, పోలేకుర్రు పంచాయతీల్లో

అభివృద్ధి పనులకి శ్రీకారం

తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 07: మండల పరిధిలోని కోరంగి, పోలేకుర్రు పంచాయతీ లకు ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మంజూరు చేసిన యాభై లక్షలు రూపాయలు సిమెంట్ రోడ్ లు, డ్రైయిన్ లకు సంబందించిన పనులు కి తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ పర్యవేక్షణ లో భూమి పూజలు చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శెట్టిబలిజ కోర్పరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, సర్పంచ్ పెయ్యల మంగేష్, యంపిటిసి రత్న కుమారి, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు వెంటపల్లి ఉమామహేశ్వరి, కొప్పిశెట్టి చంటి, ఆనందరావు, బాలరాజు, జక్కుల ప్రసాద్, నిమ్మకాయల మూర్తి, కార్యదర్శి లు సురేష్, విజయలక్ష్మి, అత్తిలి బాబూరావు, చంద్రాల ఆదినారాయణ, యంటి శ్రీను, సూరారపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



జేఏసీ ఫిక్స్

- నేటి నుంచి రిలే దీక్షలకు వర్కింగ్ జర్నలిస్టుల నిర్ణయం
- రాజమండ్రి ప్రెస్ క్లబ్ వద్ద శాంతియుతంగా ఆందోళనకు జేఏసీ ఆదేశం

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 7: ఎంత కాలం..ఇంకెంత కాలం..ఈ దగాకోరు నయవంచకుల బాగోతమని గళమెత్తి ప్రశ్నిస్తూ..పిడికిలి బిగించి కదం తొక్కుతూ ఉద్యమానికి వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ శ్రీకారం చుడుతోంది. గురువారం నుంచి రాజమండ్రి గణేష్ చౌక్ ఎదురుగా గల ప్రెస్ క్లబ్ వద్ద శాంతియుతంగా రిలే దీక్షలు చేసేందుకు జేఏసీ నిర్ణయం తీసుకుంది. ఇది ఒక విధంగా సాహస నిర్ణయమనే పాత్రికేయులు భావిస్తున్నారు. సమాజంలో అవినీతి, అక్రమాలు, అరాచకాలపై కలం ఎక్కుపెట్టే పాత్రికేయులకే..అటువంటి సమస్య అనుభవపూర్వకమైతే.. ఏమి చేయకుండా చేతులు ముడుచుకు కూర్చుంటే, ఇంకెందుకు ఈ పాత్రికేయ వృత్తి అనే గుండె లోతుల్లోంచి వచ్చిన బడబానలం లాంటి సూటైన ప్రశ్నకు..సరైన సమాధానం సమాజానికి చెప్పాలనే ఉద్దేశంతో చేస్తున్నదే ఈ రిలే దీక్షలకు కారణం. జర్నలిస్టు నోటితో కన్నా చేతలతో ఆచరించి చూపిస్తాడు. రాజమండ్రి పాత్రికేయులు సోదర సమానులే. విభేదాలేమీ లేవు. కాకపోతే ప్రెస్ క్లబ్ బైలాలో పొందుపరిచిన విధంగా ఏటా ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని, సభ్యత్వ పునరుద్ధరణ, కొత్త సభ్యత్వాల నమోదు ప్రక్రియ కొనసాగించాలని జేఏసీ ప్రధానంగా డిమాండు చేస్తోంది. ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించే వరకూ ప్రత్యేక అధికారిని నియమించి, ప్రెస్ క్లబ్ వ్యవహారాలను పర్యవేక్షించాలని జేఏసీ కోరుతోంది. ఇవన్నీ న్యాయబద్ధమైనవే. అయితే కొందరికి రుచించకపోవచ్చు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఆర్డీఓ, ప్రజాప్రతినిధులను కలిసి..జేఏసీ ప్రతినిధులు ఇవే విషయాలను ప్రస్తావించినప్పుడు..“తప్పేముంది..న్యాయమైనవే కదా మీరడుగుతున్నారు..మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. గో హేడ్“ అని ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహం, నగరంలో అనేక మంది సీనియర్ పాత్రికేయులను కూడా స్వయంగా కలిసి జేఏసీ ప్రతినిధుల బృందం మద్దతు కోరగా..వారూ సానుకూలంగా స్పందించారు. నగరంలో ఇంత మంది మద్దతు కూడగట్టిన జేఏసీ..రెట్టించిన ఉత్సాహంతో శాంతియుతంగా న్యాయబద్ధంగా ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధపడుతోంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా..ఆగే ప్రసక్తే లేదని బలంగా నిర్ణయించుకుని..తొలి ఉద్యమ అడుగు బలంగా వేసేందుకే నిర్ణయం తీసుకుంది. విమర్శలు వస్తాయి, ఆరోపణలు వస్తాయి, ఆటంకాలు వస్తాయి, కవ్వింపు చర్యలు ఉంటాయి.. అందోళనను అడ్డుకునేందుకు రకరకాల వత్తిడులు వస్తాయి..వాటన్నిటినీ తట్టుకుని ముందడుగు వేయాలని వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ బృందం, పాత్రికేయులు తమ మనస్సాక్షిగా ప్రమాణం చేసి రిలే దీక్షలకు సిద్ధపడుతున్నారు. రాజమండ్రి పాత్రికేయ చరిత్రలో తమ ప్రెస్ క్లబ్ గౌరవ ప్రతిష్టల కోసం రోడ్డెక్కి అందోళన చేయడం బహుశా ఇదే తొలిసారి కావచ్చు.

క్లబ్ సభ్యత్వాలు తొలగించి..చాలా తప్పు చేశారు..

ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అందరిదీ. పెద్ద, చిన్నా పత్రికల తారతమ్యం ఉండదు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభేదాలు లేవు. మీడియా అనే సరికి వార్తలు రాసినా, చిత్రీకరించి పంపినా అందరూ జర్నలిస్టులే. అయితే పాత్రికేయ సోదరుల ఐకమత్యాన్ని; అనుబంధాలను ఎడబాటు చేసేందుకు..వర్గాలుగా చీల్చడాన్నే జేఏసీ తప్పుపడుతోంది. ఇన్నాళ్ళూ లేని ఈ తారతమ్యాలు దేనికని సైటిగా ప్రశ్నిస్తోంది. ఎవరి సలహాలతో..ఏ ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ సభ్యత్వాలను ‘కొందరివి‘ తొలగించారని ప్రశ్నిస్తోంది. ఏ ప్రమాణికంతో సభ్యత్వాల తొలగింపు చర్యకు ఉపక్రమించారు?, అలా తొలగించే అధికారం ఎవరికి ఉందని జేఏసీ సూటిగా ప్రశ్నిస్తోంది. ప్రెస్ క్లబ్ సభ్యత్వం వల్ల పాత్రికేయునకు పోయేదేమీ లేదు..కాకపోతే అన్నదమ్ముల్లా కలిసుండే పాత్రికేయులను వర్గాలుగా చీల్చి పెద్ద తప్పు చేశారని జేఏసీ అభిప్రాయపడింది. ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం పాత్రికేయుడి హక్కు. ఆ హక్కును హరించే అధికారం ఎవరికీ లేదు. అటువంటిది..సభ్యత్వాల తొలగింపు వెనుక ఉన్న కుట్ర ఏమిటన్నదే ప్రతి ఒక్కరి ప్రశ్న. సందేహం. అనుమానం. ఇది ముమ్మాటికీ పాత్రికేయ సోదరులను అవమానించడమేనని, వారిని మానసికంగా ఆవేదనకు గురి చేసేలా చేయటం వల్లనే..మానసిక సంఘర్షణకు గురైన జర్నలిస్టుల మనోభిప్రాయాల నుంచి ఉద్భవించినదే ‘జేఏసీ‘. ఈ జేఏసీ ఉద్యమ తొలి అడుగు..నేటి నుంచి కొనసాగే రిలే దీక్షలు. చూడాలి..ఈ ఉద్యమ ఫలితం ఏ విధంగా ఉంటుందో.

మనసులో మాట’ పత్రిక కథనానికి స్పందన

పవన్ కళ్యాణ్ సభా వేదిక మార్పు!

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 7: జనవరి 9, 10, 11 తేదీల్లో పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొననున్న సంక్రాంతి వేడుకల సభా ప్రాంగణం మారింది. తొలుత ఈ వేడుకలను స్థానిక రాజీవ్ గాంధీ పాఠశాల ఆవరణలో నిర్వహించాలని అధికారులు భావించారు. అయితే, పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు వచ్చే భారీ జనసందోహానికి ఆ ప్రాంగణం ఏమాత్రం సరిపోదని, భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ‘మనసులో మాట’ దినపత్రిక రెండు రోజుల క్రితం “పవన్ క్రేజ్ బారెడు – సభా స్థలం మూరెడు” అనే శీర్షికతో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించారు. రాజీవ్ గాంధీ పాఠశాల వద్ద స్థలాభావం వల్ల తొక్కిసలాట వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించిన అధికారులు, వేదికను సురక్షిత ప్రాంతానికి మార్చాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా, సభా వేదికను రాజీవ్ గాంధీ పాఠశాల నుండి విశాలమైన స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణానికి తరలించారు. తొలిత పిఠాపురంలోనే హెలికాప్టర్ దిగేందుకు షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు సభా స్థలం మారడంతో కాకినాడలో దిగి అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా పిఠాపురం చేరుకుంటారని తెలిపారు. పాత బస్టాండ్ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా షామియానాలను వివిధ రకాల స్టాల్స్ లను ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రభుత్వ క్రీడ మైదానంలోకి మారుస్తున్నారు.

పవన్ క్రేజ్ బారెడు సభా స్థలం మూరెడు

స్టాల్స్ కోసం పచ్చని చెట్ల కొమ్మలు నరికివేత పై విమర్శలు

ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో క్సిన్నో సమ్మిట్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 7.. ఏలేశ్వరం పట్టణం లో క్సిన్నో సుమ్మిట్ 2026కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను బుధవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో పెద్దాపురం డివిజన్ డీఎస్పీ శ్రీహరి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ యేలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూనేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ)పై అవగాహన ప్రతి యువకుడికి, విద్యార్థికి అత్యంత అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా పెద్ద స్థాయి టెక్నాలజీ సమ్మిట్ నిర్వహించడం అభినందనీయం. క్సిన్నో సుమ్మిట్ 2026 యువతకు సరైన దిశానిర్దేశం చేస్తుంది” అని తెలిపారు.అలాగే, ఈ సమ్మిట్‌లో సైబర్ నేరాలపై అవగాహన, డిజిటల్ భద్రత,ఏ ఐ వినియోగం,స్టార్టప్ అవకాశాలు వంటి అంశాలు చర్చించబడతాయని పేర్కొన్నారు. ప్రతి యువకుడు, విద్యార్థి ఈ సమ్మిట్‌లో తప్పనిసరిగా పాల్గొని తమ భవిష్యత్తును సురక్షితంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ క్సిన్నో సుమ్మిట్ జనవరి 25, 2026 ఏలేశ్వరం వేదిక ఫంక్షన్ హాల్ లోనిర్వహించబడనుంది.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ రంగాల్లో అవకాశాలను అందించే వేదికగా ఈ సమ్మిట్ నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.ఈ భారీ సమ్మిట్‌ను గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించేందుకు ముందుకు వచ్చిన స్పార్క్ సంస్థను ఆయన అభినందించారు. స్పార్క్ చైర్మన్ సందీప్, సంస్థ సి ఈ ఓ ప్రదీప్ ను అభినదించారు.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్స్ రంగాల్లో మార్గదర్శకంగా నిలిచే వేదికగా క్సిన్నో సుమ్మిట్ 2026 నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.రిజిస్ట్రేషన్ కొరకు స్పార్క్ ను సంప్రదించాలని కోరారు.

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

- నిర్వహణ కమిటీ సభ్యులకు సూచించిన జెసి నిశాంతి

అమలాపురం (మనసులో మాట) జనవరి 7: ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణ సజావుగా, నిష్పాక్షికంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు గైకొనాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక కేంద్రాలపై నిఘా, ప్రాక్టికల్ పరీక్షలు కఠినతరం చేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశించిందన్నారు ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వహణకై అన్ని ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరుగా బోర్డు కా ర్యాలయానికి అనుసంధానం చేయాలని, దీనివల్ల పరీక్షల నిర్వహణ లో పూర్తి పారదర్శకత సాధ్యమవు తుందని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి, వాటిని రాష్ట్ర కార్యా లయం నుంచే నిరంతరం పర్యవే క్షించను న్నట్లు పేర్కొన్నారు. ఇటీవల పబ్లిక్ పరీక్షలు, ఇంటర్ విద్యలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ మార్పుల పై పరీక్షా కేంద్రాల సిబ్బంది, అధికా రులు సంపూర్ణ అవ గాహనతో బాధ్యతాయుతం గా విధులు నిర్వ ర్తించాలని సూచించారు.పబ్లిక్ పరీక్ష లను అత్యంత పకడ్బం దీగా, పారదర్శకంగా నిర్వ హించేందుకే ఈ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసిందన్నారు. సీసీ కెమెరాల నిఘా నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు ఆ స్కారం ఉండదన్నారు ఈ పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా, పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా నిర్వహిం చేం దుకు జిల్లా స్థాయిలో సౌకర్యాలు, భద్రత, మానవ వనరులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలన్నారు ప్రతి విద్యార్థి భవిష్యత్తును మలిచే స్థాయి ఉన్న ఈ బోర్డు పరీక్షల్లో చిన్నపాటి లోపం కూడా విద్యార్థులకు ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగ కుండా, ఏఒక్క సెంటర్ లో కూడా మాల్‌ప్రాక్టీస్ సంఘటనలు లేకుండా నడపడం మన జిల్లా పరిపాలన, విద్యా శాఖ, పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్, హెల్త్ తదితర శాఖల సమిష్టి బాధ్యత. అందరూ సమన్వయంతో కృషి చేసి జిల్లా ఆదర్శంగా నిలిచేలా ఈ పరీక్ష లను నిర్వహించాల న్నారు. జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి కే చంద్రశేఖర్ ప్రసం గిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు పరీ క్షలు మూడుదశలలో నిర్వ హించడం జరుగుతుంద న్నారు జిల్లావ్యా ప్తంగా 25,907 మంది మొదటి రెండో సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. క్వాలి ఫైయింగ్ పరీక్షలు ఈనెల 21, 23 తేదీలలో మొదటి సంవ త్సర విద్యార్థులు వ్రాయా ల్సి ఉందన్నారు ఈ పరీక్షలకు 13,131 మంది హాజరు అవుతారన్నారు రెండో దశలో ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27 నుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టి కల్ పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు మ ధ్యాహ్నం రెండు నుండి ఐదు వరకు రెండు సంవ త్సరాలు విద్యార్థులకు జరుగుతాయన్నారు. ఫైనల్ రాత పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు నిర్వహి స్తారన్నారు ఉద యం 9 గంటల నుండి 12 గంటల వరకు 40 పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం నున్నట్లు తెలిపారు. జనర ల్ ప్రాక్టికల్స్ 51 పరీక్ష కేంద్రాలు ఒకేషనల్ పరీక్ష 35 కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని సీసీటీవీ కెమెరా పర్యవేక్ష ణలో పరీక్షలు నిర్వహిస్తా రని తెలిపారు సురక్షిత త్రాగునీరు నిరంత రాయం గా విద్యుత్ సరఫరా ఉండా లన్నారు. ఈ కార్యక్ర మంలో పబ్లిక్ పరీక్షల నియం త్రణ అధికారి హను మంత రావు, డిఎంహెచ్వో దుర్గారావు దొర పోలీస్ ట్రాన్స్కో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా

సంక్రాంతి సంబరాలు

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 7: సంక్రాంతి సంబరాలు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాలు, ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆయన.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పిఠాపురంలో ఈనెల 09 నుంచి 11 వరకు మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో థింసా, కోలాటం, రేలారే.. రేలా జానపద గేయాలపన,కొమ్ము, కోయ, గరగ నృత్యాలు, డబ్బులు, తప్పెట గుళ్ళు, సినీ కళాకారులతో స్టేజి ప్రదర్శనలు, కూచిపూడి నాట్యం, సంగీత విభావరిలు, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థల శాఖల ద్వారా చేనేత హస్త కళా ప్రదర్శనలు, కొండపల్లి బొమ్మలు ఫుడ్ స్టాల్స్, బొమ్మల కొలువులు, గంగిరెద్దులు, హరిదాసు, శ్రీమంతాలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ ఈ కార్యక్రమాలు అన్నింటినీ ఆస్వాదించేలా ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సంక్రాంతి సంబరాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు, సినీ కళాకారులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. అధికారులు ఎటువంటి గందరగోళానికి గురికాకుండా ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన నేపథ్యంలో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి కార్యక్రమాలకు గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగానే 8వ తేదీ సాయంత్రానికి పిఠాపురం చేరుకుంటారన్నారు. ఇందుకనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాసు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరుపుల తమ్మయ్య బాబుకు ఘన నివాళి అర్పించిన

సిపిఎంఎల్ ఆదివాసి గిరిజన సంఘం ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు

ఏలేశ్వరం(మనసులో మాట) జనవరి 7.. కోసిరెడ్డిగణేశ్వరరావు నాయకత్వం లో గిరిజనులు కార్యకర్తలు లింగంపర్తి సిపిఐ ఎంఎల్. పార్టీ కార్యాలయము నందు ఇటీవల మృతి చెందిన జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు చిత్ర పటానికి పూలదండ వేసి ఘనంగా బుధవారం నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తమ్మయ్య బాబు నియోజవర్గంలో మంచి వ్యక్తి గా గుర్తింపు పొందాలన్నారు.ఉన్న మాట మొఖం మీద మాట్లాడ గలిగే వ్యక్తి వరుపుల తమ్మయ్య బాబు అన్నారు. ఆయన ఎదుగుదల చూడలేని కొంతమంది వ్యక్తులు పార్టీ శ్రేణులు నాయకులు ఆయన్ని మోసం చేసి తప్పుగాని తప్పుకు చిత్రీకరించి జనసేన పార్టీ సస్పెండ్ చేయడం ఆ తీర్పు కు కట్టుబడి పార్టీలో కొనసాగుతున్న పట్టించుకోని జనసేన పార్టీఅయనను మానసికంగా ఆందోళనకు గురి చేయించి హార్ట్ స్ట్రోక్ కారణమైందని కోసిరెడ్డి గణేష్ రావు విమర్శించారు.జనసేన పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పనిచేసిన మంచి వ్యక్తి తంబయ్య బాబు అని కొనియాడారు. ఆయనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని కోరుతూఆయన కంటే పెద్ద తప్పులు చేసిన వారికి శిక్షించలేని ఆ పార్టీ శ్రేణులు నాయకులు ఆత్మ విమర్శ శేషుకోవాలని గణేష్ కోరారు. కనీసం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా స్పందించి తమ్మయ్య బాబు కుటుంబానికి పార్టీ బాధ్యతలు అప్పగించి ,చేసిన తప్పును సరిదిద్దు కోకపోతే జనసేన పార్టీకి కార్యకర్తలు నమ్మకస్తులు దూరమవుయే పరిస్థితి ఉందని ఏర్పడుతుందనిఈ సందర్భంగా తెలిపారు. అయిన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు తెలిపారు. ముందుగా తమ్మయ్య బాబు చిత్రపటానికి దండ వేసి పలువురు ఆయనకు నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో చిగటాపు రాజబాబు తీగల రాజారావు. బలువు చిన్నయ్య బెన్నోజు సుభద్ర. వెదురుపల్లి ప్రభ కారు రమణ బిన్నోజు రూపులమతీగల సుబ్బారావు చింత వెంకయ్యమ్మ తదితరులు నివాళులర్పించారు.

షార్ట్ సర్క్యూట్తో తాటాకు

ఇల్లు దగ్ధం

మహిళ మృతి

కాజులూరు మనసులో మాట జనవరి 7.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో తాటాకు దగ్ధమై మహిళ పడాల వరలక్ష్మి (55)మృతి చెందింది. కుటుంబ సభ్యులు స్థానిక వీఆర్వో సూర్యనారాయణమూర్తి చెప్పిన వివరాలు ప్రకారం కోలంక ఎస్సీ పేటలో పడాల వరలక్ష్మి పడాల అర్జున రావు నివసిస్తున్నారు ఈ క్రమంలో మంగళవారం రాత్రి షార్ట్ సర్క్యూట్తో ఇంటికి మంటలు చుట్టూ ముట్టుకోవడంతో స్థానికులు గమనించి నిద్రపోతున్న లక్ష్మిని బయటికి తీసుకు తీసుకొచ్చారు. తీవ్ర గాయాలు పాలైన పడాల లక్ష్మి నీ 108 వాహనంలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మరణించిందన్నారు. పడాల వర లక్ష్మికి భర్త ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలాన్ని విఆర్ఓ సూర్యనారాయణ మూర్తి వీఆర్ఏ సుబ్బారావు పరిశీలించి నివేదికను తాహసిల్దార్ కు అందించారు.

నేదునూరులో 1. 60 కోట్ల పనులకు

భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిడ్డి

- నేదునూరులో ముందే వచ్చిన సంక్రాంతి శోభ

అయినవిల్లి (మనసులోమాట) జనవరి 7: డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం గ్రామంలో సుమారు 1. 60 కోట్ల రూపాయలతో నిర్మించబోయే పనులకు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ భూమి పూజ చేశారు. బుధవారం నేదునూరు ఎంపీటీసీ కల్లేపల్లి సుబ్బరాజు ఇంటి నుండి గ్రామ ప్రజలు ఓపెన్ టాప్ జీప్ లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఊరేగింపుగా స్కూల్ వద్దకు పూలవర్షం కురిపిస్తూ తీసుకొచ్చారు. ముందుగా పంచాయతీ వద్ద నేదునూరు గ్రామంలో సుమారు రెండు కిలోమీటర్ల రూ. 50 లక్షల రూపాయలతో నిర్మించబోయే డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం హై స్కూల్ సెంటర్లో రూ.15 లక్షల తో నిర్మించిన సిమెంట్ రోడ్డును,ఆర్చిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే హై స్కూల్ గ్రౌండ్ లో ఉన్న జూనియర్ కళాశాలకు రెండు లేబరేటరీల కోసం నిర్మించబోయే భవనాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం స్కూల్ లో వాలీబాల్ కోర్టు ను ఎమ్మెల్యే ప్రారంభించి హై స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రభలు, ఎడ్ల బండ్లు, భోగిమంటల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దీనితో పాఠశాల ప్రాంగణమంతా సంక్రాంతి శోభ సంతరించుకుంది నేదునూరులో సంక్రాంతి ముందుగానే వచ్చింది. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో నేను ప్రచారానికి వచ్చినప్పుడు నేదునూరు గ్రామ ప్రజలు నన్ను మొట్టమొదటగా ఊరిలో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని డ్రైనేజీ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని అప్పట్లో వారు నాకు చెప్పారని వారి కోరికను ఈరోజు నెరవేరుస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా గెలిపొందిన తరువాత నేదునూరు గ్రామా భివృద్ధి కోసం సుమారు రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం శ్రమించడం జరుగుతోందని నేదునూరు గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వాడైనప్పటికీ గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగానే నిధులు ఇవ్వడం జరిగిందని త్వరలో మీ గ్రామ సర్పంచి జనసేన పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా ముందు చూపుతో ఆలోచన చేసి రాష్ట్రలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవాభావం కలిగిన వ్యక్తని ప్రజా సమస్యల పట్ల ఆయన ఆలోచనలు ఉంటాయని ఈ క్రమంలోనే అటవీ ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాకు ఆయన స్వయంగా వెళ్లి అక్కడ వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఏ నాయకుడు ఇటువంటి సాహసం చేయరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జనసేన నాయకుడు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గిడ్డి సత్యనారాయణ పి గన్నవరం నియోజవర్గం గానికి రావడం నియోజవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. ఎందుకంటే ఆయన సేవా భావం కలిగిన వ్యక్తిని ఎటువంటి రాజకీయ అనుభవం లేనప్పటికీ పేదవాడి గుండె చప్పుడు ఆయన వింటాడని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి పేదవాడి సమస్య పరిష్కారానికి తపన పడతారని తాతాజీ పేర్కొన్నారు. ఎటువంటి కరప్షన్ లేని మంచి ఎమ్మెల్యేని తాతాజీ కొనియాడారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 21 ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టినప్పుడు రాష్ట్రంలోనే ఎటువంటి అవినీతికి తావులేని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ రాష్ట్రంలో ఒక్కడే ఉన్నాడని స్వయంగా పవన్ కళ్యాణ్ చెప్పడం ఆయన నిజాయితీకి నిదర్శనమని తాతాజీ పేర్కొన్నారు. అనంతరం ఎంపీటీసీ సుబ్బరాజు స్కూల్ తరఫున హెచ్ఎం భారీ గజమాల,మెమెంటోలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాపతి, ఎంపీడీవో సరోవర్ కూటమ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసిన ఏలూరు ఎంపీ

ఏలూరు, జంగారెడ్డిగూడెం జనవరి 7 (మనసులో మాట).. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమాన్ని చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం నందు బుధవారం నిర్వహించారు. రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ , ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మరియు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ అందజేశారు. వివాదాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజముద్ర పాస్ పుస్తకాలను అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్లో అవుట్ ను నియంత్రించడానికి ఢిల్లీ నుంచి వచ్చిన క్రైసెస్ మేనేజ్మెంట్ హెడ్ శ్రీహరి

అమలాపురం(మనసులోమాట) జనవరి 7మలికిపురం మండలం ఇరుసుమండ ఓఎన్ జి సి బావి వద్ద నుండి వెలువడిన గ్యాస్ మంటలు అదుపు చేయడానికి క్రైసెన్ మేనేజ్మెంట్ హెడ్ శ్రీహరి ఢిల్లీ నుంచి కోనసీమకు వచ్చారు. బుధవారం ఆయన సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటన స్థలంలో శకలాలను పూర్తిగా తొలగించడం జరుగుతుందని బిఓపి మౌత్ బయట పడగానే మూతపడుతుందని దీంతో పూర్తిగా మంటలు అదుపులోకి వచ్చేస్తాయన్నారు. వెల్ ను మూసే సమయంలో గ్యాస్ రియాక్షన్ ను కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందం సైటు వద్ద సిద్ధంగా ఉందన్నారు.బ్లో అవుట్ ముగిగానే ఇన్యు మరేషన్ ప్రక్రియ చేపడుతామని డీ బ్రూస్ తొలగించేందుకు రాత్రికి రాత్రే సైట్లోకి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు స్థానిక ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు. పైపులు ద్వారా వాటరు స్ప్రే చేయడానికి నీటినిల్వల కోసం సంఘటన స్థలం వద్ద రెండు ఎకరాల చెరువును తవ్వి కాలువల ద్వారా నేరుగా చెరువులోకి నీటిని నింపుతున్నారని ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం

- మూడు రోజులపాటు పిఠాపురంలో ఘనంగా సంక్రాంతి నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహం

- సినీ కళాకారులచే ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

- సంక్రాంతి సంబరాల వేదికనుండే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

పిఠాపురం, (మనసులో మాట) జనవరి 7: ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ పిఠాపురంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.సదరు సంబరాలను 9 వ తేది శుక్రవారం గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ ప్రారంభిస్తారనన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు పొంగురు నారాయణ , ఆనం రామనారాయణ రెడ్డి , కందుల దుర్గేష్ సహా నాదెండ్ల మనోహర్ హాజరుకానున్నారని ఆయన తెలియజేసారు.

జోష్ తో కూడిన సాయంత్రం..

ప్రజలను ఉత్తేజపరచేందుకు నిమిత్తం ప్రతిరోజు సాయంత్రం గం .05 : 00 ని.లు. నుండి గం .07 : 30 ని.లు. వరకు వివిధ కార్యక్రమములు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు తొమ్మిద వ తేదీ శుక్రవారం హరిదాసు పాటలు,గంగిరెద్దు నాట్యం, జానపద గానం, వీర నాట్యం, ఉరుములు, తప్పెటగుళ్ళు, గరగలు, డప్పు, లంబాడీ నృత్యం, కొమ్ముకోయ, ధింసా,కూచిపూడి నృత్యం, భరతనాట్యం,జానపద గీతాలు కోలాటం , వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు.రెండవ రోజు 10 వ తేది శనివారం పిల్లల సాంస్కృతిక కార్యక్రమములు,గాత్ర సంగీత కచేరీ, వాయిద్య సంగీత కచేరీ , కాలారియాపట్టు , కార్యక్రమాలు ఉంటాయ న్నారు. మూడవ రోజు 11వ తేదీ ఆదివారం పశువులు, పంట, జానపద ప్రదర్శనలు, గ్రామ జానపద బృందాలు,డప్పు ప్రదర్శన,గ్రామ జానపదబృందాలు, లంబాడీల నృత్య ప్రదర్శన,గ్రామ జానపద బృందాలు ఉరుములు నృత్య ప్రదర్శన,కొమ్మ కోయ నృత్యాలు, గ్రామ జానపద బృందాలు, ధింసా నృత్య ప్రదర్శన, గ్రాండ్ మ్యూజికల్ నైట్ (సినిమా పాటలు), రేలా రేలా రే, జానపద సంగీతం మొదలగు కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మాలు మొదటి రోజు 09 వ తేదీ జబర్దస్త్ నటులు హైపర్ ఆది,మాజీ భారత క్రికెట్ ఆటగాడు అంబటి రాయుడు సహా నటులు ఆర్.కె. నాయుడు (సాగర్) అతిథులుగా హాజరవుతార న్నారు. 10 వ తేది న ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు, జబర్దస్త్ నటులు . 2024 ఎలెక్షన్ నిమిత్తము పిఠాపురం లో ప్రచారము చేసిన ఇతర నటీ నటులు అతిథిలుగా హాజరవుతారని తెలిపారు. 11తేదిన ప్రముఖ సినీ దర్శకుడు హరీష్ శంకర్, జాతి రత్నాల ఫేమ్ హీరో నవీన్ పోలిశెట్టి, సినీ హీరో కిరణ్ అబ్బవరం , పిఠాపురము లో జరుగు సంక్రాంతి సంబరములకుఅతిథిలుగా హాజరు కానున్నారన్నారు.కావున ఈ సంక్రాంతి సంబరాలలో ప్రజలందరూ పాల్గొని పండగ వాతావరణమును ఆస్వాదించాలని ఆయన కోరారు. వీటితోపాటు18 రకముల పనులకు ఉప– ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవములు చేస్తారని ఇన్ చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.

సంక్రాంతి అల్లుడిలా వచ్చి వెళ్ళడం కాదు..

- ఇక్కడ ప్రజల కష్టాలు పట్టించుకోండి..

- పవన్ ను కలిసేందుకు అధికారులు అనుమతి కోరితే నిరాకరించడం భావ్యం కాదు

- పవన్ పర్యటనపై సిపిఐ నేత ఘాటు వ్యాఖ్యలు

- నియోజకవర్గంలో ఎందరో పేదలు ఉన్నారు వారికి ఇళ్ల స్థలం చూపించండి సరదాల పేరుతో ప్రజాధనం వృధా చేయడం ఉపయోగం ఏమిటంటు ప్రశ్నించిన వైనం

పిఠాపురం,(మనసులో మాట) జనవరి 07:పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తీరుపై సీపీఐ నాయకుడు సాకా రామకృష్ణ ఇండ్ల పట్టాల బాధితులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం పిఠాపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి, బాధ్యతలను విస్మరించి, కేవలం సెలబ్రిటీ హోదాలో సంక్రాంతి అల్లుడిలా వచ్చి వెళ్లడం దారుణమని ధ్వజమెత్తారు.అధికారుల నిర్లక్ష్యం – అందని అనుమతులుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి కోరితే, అటు రెవెన్యూ అధికారులు, ఇటు పోలీసులు ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటున్నారని రామకృష్ణ ఆరోపించారు. సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలకు అవకాశం ఇవ్వని ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఏడాది కాలంగా ఇండ్ల పట్టాల బాధితులు తమ గోడు వెళ్లబోసుకుందామన్నా అపాయింట్మెంట్ లభించకపోవడం శోచనీయమన్నారు.వార్డు వార్డునా సంతకాల సేకరణభీమవరం, గాజువాక ప్రజలు తిరస్కరించినా, పిఠాపురం ప్రజలు అక్కున చేర్చుకుంటే ఇప్పుడు తమను పట్టించుకోకపోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి వార్డులోనూ బాధితుల సంతకాలను సేకరిస్తున్నామని, ప్రజల గొంతుకను ప్రభుత్వం వినేలా చేస్తామని నేతలు తెలిపారు.సంక్రాంతి సంబరాల అడ్డగింతకు హెచ్చరిక"ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పిఠాపురాన్ని కేవలం ఒక షూటింగ్ స్పాట్లా లేదా చుట్టపుచూపుగా వచ్చే ప్రదేశంలా చూస్తున్నారు. విజయవాడలో ఉంటూ ఇక్కడి సమస్యలను గాలికి వదిలేశారు" అని నేతలు విమర్శించారు. రాబోయే సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే పర్యటనను ఖచ్చితంగా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. పేదలకు ఇండ్ల పట్టాల విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చెరుకూరి గణపతి, మేకల సుబ్బారావు, పెనుమళ్ళ నర్సమ్మ, కనకం లక్ష్మి, తోట కుమారి పెద్ద సంఖ్యలో ఇండ్ల స్థలాల బాధితులు పాల్గొన్నారు.

పందెం కోళ్లు రకాలు

కోట్ల లో పందేలు జాతర - గోదావరి జిల్లా లో సిద్ధం చేస్తున్న బరులు

ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 07: సంక్రాంతి వచ్చిందంటే.. కోడి పందాలు హడావిడి ఉంటుంది. జూద క్రీడ లాగా.. ఈ కోడి పందాలు కూడా అత్యంత ప్రాచీనమైనవి. మహాభారతం నుంచి పల్నాటి చరిత్ర వరకు ఈ క్రీడల గురించి వివరిస్తుంది. అలాంటి ఈ కోడి పందాలు.. ముఖ్యంగాఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వేదికగా ప్రతి సంక్రాంతి వేళ.. జరుగుతాయి. ఈ పందాలు.. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయి. ఈ పందాల బరిలో నిలిచే కోడి పుంజులు .. చూడడానికి అంతా ఒకేలా ఉన్నా.. వాటిలో పలు రకాలు ఉంటాయన్న సంగతి అతి కొద్ది మందికి మాత్రమే తెలుసు.ఈ పందాల బరిలో నిలిచే కోడి పుంజులకు.. మాములు కోడి పుంజులకు చాలా వ్యత్యాసముంటుందని కోడి పందాల నిర్వాహకులు సోదాహరణగా వివరిస్తున్నారు. ఈ పందాల్లో పాల్గొనే కోడి పుంజులను ప్రత్యేకంగా పెంచడమే కాకుండా.. వాటికి ప్రత్యేక పౌష్టికాహారాన్ని సైతం పెడతారని చెబుతున్నారు. అంతేకాదు ఈ పందెం కోడి పుంజులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఆ క్రమంలో ఎదుటి కోడి పుంజు కోట్టేలా తర్ఫీదు ఇస్తారు. ఇక ఈ పందెం కోడి పంజులకు చెరువులో ఈతను సైతం నేర్పుతారు.కోడి పుంజుల్లో అనేక రకాలు ఉన్నాయి. వాటిలో పందెంకోడి పుంజులు.. మరిన్ని రకాలు ఉన్నాయి.

వాటికి వివిధ పేర్లు సైతం ఉన్నాయి. కాకి:ఈ కోడిపుంజుకి నల్లని ఈకలుంటాయి. సేతు: ఈ కోడి పుంజుకు ఈకలు మొత్తం తెల్లగా ఉంటాయి. పర్ల:ఈ పుంజుకు మెడపై నలుపు, తెలుపు రంగు ఈకలు ఉంటాయి. ఈ ఈకలు సమానంగా ఉంటాయి. సవల:ఈ కోడి పుంజు మెడపై ఈకలు నల్లగా ఉంటాయి. కొక్కిరాయి:.ఈ రకం పుంజు శరీరం నల్లగా ఉంటుంది. కానీ ఈ పుంజు శరీరంపై 2 లేదా 3 రకాల ఈకలుంటాయి.డేగ:ఈ కోడి పుంజు ఈకలు మొత్తం ఎర్రగా ఉంటాయి. నెమలి:ఈ కోడి పుంజు రెక్కలపై లేదా వీపుపై పసుపు రంగు ఈకలు ఉంటాయి. కౌజు:ఈ కోడి పుంజుకు మూడు రంగుల ఈకలు కలిగి ఉంటాయి. ఇవి నలుపు, ఎరుపు, పసుపు రంగులో ఉంటాయి. మైల:ఈ కోడి పుంజు ఈకలు ఎరుపు, బూడిద రంగులో ఉంటాయి. పూల:ఈ కోడి పుంజు ఒక్కో ఈక నలుపు, తెలుపు, ఎరుపు రంగులో కలిసి ఉంటాయి. పింగళ:ఈ కోడి పుంజు రెక్కలు తెలుపు రంగులో ఉంటాయి.అయితే అక్కడక్కడా నలుపు, గోధుమ రంగులో ఉంటాయి. నల్లబోర, ఎర్రపొడ, ముంగిస, జూలు రంగులో ఈకలుంటాయి. అబ్రాసు: ఈ కోడి పుంజు ఈకలు లేత బంగారు రంగులో ఉంటాయి. గేరువా తెలుపు, లేత ఎరుపు రంగులో ఈకలుంటాయి. ఈ కోడి పందాల్లో.. కోట్లాది రూపాయిలు చేతులు మారతాయన్న సంగతి అందరికి తెలిసిందే.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 8 జనవరి 2026
పేజీ : 18

గొట్లూరు ఖరీఫ్ 2025 కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ఖరీఫ్ -2025 కందుల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సేకరణ జరగాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వం యొక్క ప్రధాన అజెండా అని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాత పాలన చేస్తోందని వారు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి భరోసా, పారదర్శక పాలన, ఇవే ఎన్డీఏ కూటమిత్వ ప్రధాన లక్ష్యము అని వారు స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కందికొనుగోలు విత్తన సేకరణ ప్రక్రియను సజావుగా పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తి చేయాలని వారు తెలిపారు. ప్రభుత్వము ఖరీఫ్ 2025 పంట కాలానికి కందుల కొనుగోలు కోసం కనీస మద్దతు ధరను క్వింటాలను ఎనిమిది వేల రూపాయలకు నిర్ణయించిందని తెలిపారు. ప్రతి రైతు నుండి ఒక ఎకరాకు గరిష్టంగా 4.25 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుకు ఎకరాల పరిమితి ఏదీ లేదని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతు కష్టమే మా కష్టము అని రైతుకు నీరే మా తొలి ప్రాధాన్యము అన్న భావనతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లక్ష్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, అగ్రికల్చర్ ఏవో ముస్తాఫా, బిజెపి మండల అధ్యక్షులు చంద్ర, బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అనిల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, గ్రామ కమిటీ సభ్యులు నారాయణస్వామి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బెస్త సంక్షేమ అభివృద్ధికి తాను అహర్నిశలు

కృషి చేస్తాను

రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్ట్ శ్రీనివాసులు.

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. బెస్త సంక్షేమ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బెస్త అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాను ఇటీవలే విజయవాడలో బీసీ భవన్ నందు రాష్ట్ర బీసీ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ పదవి తనకు రావడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ సూచనలను పాటిస్తానని తెలిపారు. అదేవిధంగా మత్స్యకారులకు ఇంతకుముందు ప్రభుత్వములో ప్రమాదవశాత్తు చనిపోతే అప్పుడు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఉండేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక 10 లక్షలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వారు తెలిపారు. అదేవిధంగా మత్స్యకారులకు చాపలు చెడిపోకుండా ఉండడం కోసం ఐస్ బాక్సులు, బోట్లు, సొసైటీలు, వలలు, కూటమి ప్రభుత్వములో తప్పకుండా లభిస్తాయని వారు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వల్ల మత్స్యకారులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు.

మండల సాయి క్రికెట్ టోర్నమెంట్ కు

దరఖాస్తు చేసుకోండి..

- క్రికెట్ కోచ్ రాజశేఖర్.

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. మాజీ క్రికెటర్ శ్రీనివాసులు జ్ఞాపకార్థం ధర్మవరంలో ఆర్ డి టి - ఏ డి సి ఏ-అండర్-12 బాలుర కోసం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు కోచ్ రాజశేఖర్, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు బాలాజీ, ఆర్ డి టి ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం మండలంలోని ఏ జట్టు అయినా పాల్గొనడానికి అర్హులు అన్నారు. పాఠశాల జట్లు కూడా పాల్గొనడానికి అర్హులు అన్నారు. అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఈ టోర్నమెంట్లను నిర్వహిస్తోంది అని తెలిపారు. మండల స్థాయి టోర్నమెంట్ విజేతలు అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారు అని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికీ న్యాయమైన అవకాశాలు కల్పించడానికి అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ మండల స్థాయి నుండి ఈ టోర్నమెంట్లను నిర్వహిస్తోంది అని తెలిపారు.టోర్నమెంట్లో పాల్గొనేందుకు ధర్మవరం మండలానికి చెందిన ఆసక్తిగల జట్లు ఆర్డీటీ క్రికెట్ కోచ్ రాజశేఖర్ - 9985929285ను సంప్రదించవచ్చని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రూ.6వేల కోట్లతో పడమటి నియోజకవర్గాల్లోని

ఇంటింటికి శుద్ధి జలాలు

అర్హులందరికీ ఇళ్ళు మంజూరు - జగన్ నిర్ణయాలతోనే రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం

- రాష్ట్రానికి పెట్టుబడులు రావడానికి బాబే కారణం

- ఇంటి మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

పలమనేరు జనవరి 7(మనసులో మాట) :చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంత నియోజకవర్గాలలో గల అన్ని గ్రామాలకు 6వేల కోట్లను ఖర్చు చేసి శుద్ధ జలాలను ఇంటింటికి అందించినట్లు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో (పీ ఎం ఏ వై) ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నియోజకవర్గంలోని (బైరెడ్డిపల్లికి చెందిన 59 మందికి, గంగవరం మండలం లోని 80 మందికి, పలమనేరు రూరల్ నందు 57 మందికి, పెద్దపంజాణి మండలానికి చెందిన 99 మందికి, వి.కోట మండలంలోని 8 మందికి అదేవిదంగా పలమనేరు అర్బన్ పరిధిలోని 108 మందితో కలిపి మొత్తం) 411 మంది లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను బుధవారం ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతోపాటు గృహ నిర్మాణాలకు ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందిస్తాయన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులు పూర్తిస్థాయిలో ఇళ్లను నిర్మించుకోలేకపోయారని అయితే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 2.89 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. నేడు పెట్టుబడిదారులను ఆకర్షించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేశంలోని 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి చంద్రబాబు ప్రధాన కారణమని వివరించారు. ఆదాయం పెరిగితే పేదలకు మరింత మంచి చేసేందుకు వీలుంటుందని తెలిపారు. ఇక శాశ్వత సాగు, తాగు నీటి పరిష్కారానికై కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని అందులో భాగంగా చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంతాలకు గండికోట రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిని వచ్చే ఏడాది తీసుకొచ్చి ప్రతి ఇంటికి శుద్ధ జలాలను అందించనున్నామని పేర్కొన్నారు. ఇంటి మంజూరు పత్రాలను పొందిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు చేపట్టి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, హౌసింగ్ డీఈ రాములు, మెప్మా అధికారి బాబా, పలమనేరు బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం గౌడ్,కుట్టీ,సోమశేఖర్ గౌడ్,నాగరాజు రెడ్డి, దీపికా కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం శెట్టి,ఖాజా, గణేష్, శ్రీరాములు, సెల్వరాజ్, వెంకటరత్నం, బాబు, సుధాకర్ రెడ్డి, రోజా రెడ్డి, కుట్టి, గిరిబాబు, ప్రసాద్ నాయుడు, నాగరాజు వెంకటరమణ లతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లందరూ జనవరి, ఫిబ్రవరి నెలల్లో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

పలమనేరు జనవరి 7 (మనసులో మాట): స్థానిక పెన్షనర్ల సంఘ కార్యాలయం నందు బుధవారం ఉదయం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రత్నారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు సకాలంలో తగు ఆధారాలతో సమర్పించాలని కోరారు. అలాగే ఫోన్ నెంబర్ కు వచ్చిన మెసేజ్ ద్వారా నెట్ కేంద్రంలో తగు ప్రింట్ తో తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ఉన్నవారికి వయోభారంతో ఉన్న వారికి ఎస్ టి ఓ ద్వారా సహకారం అందించగలగడం జరుగుతుంది. అలాగే డైరీలు, రిపబ్లిక్ డే దినోత్సవం జరుపు కోవడం గురించి తెలియజేశారు. అనంతరం కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ....2025 పెన్షన్ వ్యాలుడేషన్ బిల్లు గురించి చర్చిస్తూ ఆటికి డి ఎస్ నకరా గారి పోరాటం గురించి వివరిస్తూ మనం మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ పోరాటానికి ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. సీనియర్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్ అయినా మనకు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని దానికి కృంగిపోకూడదని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రెసిడెంట్ సిద్ధ మనోహర్, దవనమని, పోన్నుడి, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, శ్యామ్ రాజ్, మురళీధర్, వేణుగోపాల్, బాలసుబ్రమణ్యం, పురుషోత్తం, రాజారెడ్డి, శేఖర్, రషీద్, కస్తూరి, జగన్నాథన్, జగదీశ్వర్, రాజన్న, రవి వర్మరెడ్డి, వెంకటేష్, వెంకటరమణ, పాండురంగయ్య, విజయ్ కుమార్,బాలరాజు, మొగిలప్ప, ధర్మయ్య, సుబ్బన్న పీటర్,త్యాగరాజ్, పద్మనాభం, మాసలమణి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నియమ నిబంధనలు డ్రైవర్లు తప్పక పాటించాలి

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి, రిటైర్డ్ కంటి డాక్టర్ సంకారపు నరసింహులు

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. ప్రతి వాహన డ్రైవర్లు జాతీయ రహదారి నియమ నిబంధనలు తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి, రిటైర్డ్ కంటి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో గల ఆర్ టి ఓ కార్యాలయంలో జాతీయ భద్రత రహదారి మాసోత్సవాల సందర్భంగా డాక్టర్ నరసింహులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం వాహన డ్రైవర్లతో అవగాహన సదస్సును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత ఉండాలని, తమ కుటుంబాలను గుర్తుపెట్టుకుని విధులను నిర్వర్తించినప్పుడే ప్రమాదాలు జరగవు అని తెలిపారు. మానవ తప్పిదాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలకు విధి (తలరాత) నిర్ణయం కాదు అని వారు స్పష్టం చేశారు. ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో జనవరి నెల అంతా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని డ్రైవర్లు అందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలు జబ్బులతో వచ్చే మరణాలతో పోటీ పడుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వారు తెలిపారు. జాతీయ రహదారిలో 50 కిలోమీటర్లకు ఒకచోట ట్రామా మా కేర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్ సేఫ్టీ పాటించకపోవడమే ప్రమాదాలకు హేతువ అవుతున్నాయని తెలిపారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి మాట్లాడుతూ మా కార్యాలయంలో జనవరి నెల 31వ తేదీ వరకు డ్రైవర్లకు అవగాహనతో పాటు కంటికి ఉచిత వైద్య చికిత్సలు అందిస్తామని తెలిపారు. అతివేగంతో వెళ్లే ప్రతి వాహనము ముందు వెళ్లే వాహనమును ఓవర్టేక్ చేయరాదన్నారు. సెల్ఫోన్లో మాట్లాడుట, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయుట, సీటు బెల్టు లేకుండా ప్రయాణం చేయుట, మద్యం సేవించి వాహనమును నడుపుట, నిద్ర మత్తులో వాహనం నడప లాంటివి ప్రమాదాలకు లక్షణాలని తెలిపారు. కావున డ్రైవర్లకు తమ వృత్తి ఎంత ముఖ్యమో, అంతే ముఖ్యముగా ఆరోగ్యము కుటుంబాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్యం పై చక్కటి శ్రద్ధను ఘనవరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వాహనదారులు దాదాపు 60 మంది దాకా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న రక్తదాన శిబిరం

ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం, అదేవిధంగా స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం ఇరువురికి ప్రాణదానమవుతుందని తెలిపారు. సాటి మనిషి హృదయంలో సంతోషాన్ని ఆనందాన్ని నింపగలిగిన మానవుని జన్మ ధన్యమవుతుందని తెలిపారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున పట్టణంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు, యువతి, యువకులు మీడియా ప్రతినిధులు పాల్గొని తమవంతుగా రక్తదానాన్ని ఇచ్చి విజయవంతం చేయాలని వారు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు తెలిపారు.

బలిజ సంఘం సమావేశం

పలమనేరు జనవరి 7 (మనసులో మాట) : గంగమ్మ తోపులో నూతనంగా నిర్మించిన బాన్ భవనం నందు బుధవారం ఉదయం 11 గంటలకు బలిజ సంఘం అధ్యక్షులు రూపేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు సుధాకర్, రూపేష్, దైవప్రసాద్, పి జె సి బాబు, కిరణ్, చంద్ర తదితరులు మాట్లాడుతూ... మన సంఘం అభివృద్ధి చెందడానికి ఏ విధంగా మనం ముందుకు వెళ్లాలి అనే విషయాలపై చర్చించుకోవడం జరిగింది. ఇంకను సంఘం పటిష్టతకు అందరూ కృషి చేయాలన్నారు. సమావేశం అనంతరం బందెల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

క్రైమ్ స్పాట్ క్లూస్ టీం వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట).. పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని, ధర్మవరం డివిస్పి హేమంత్ కుమార్ కలిసి క్రైమ్ స్పాట్ క్లూస్ టీ వాహనాలకు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సహకారంతో, డిజిపి ఆదేశాల మేరకు నేరాలను సమర్థవంతంగా అదుపు చేయడంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్కు జీపీఎస్ సదుపాయాలతో కూడిన ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఏదైనా నేర సంఘటన జరిగితే ఆధారాల సేకరణ కోసం జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం రావాల్సి వచ్చేదని, ఆలోపు కీలకమైన ఆధారాలు చాలావరకు కనుమరుగయ్యే పరిస్థితి ఉండేదని తెలిపారు.ఈ లోపాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రతి సబ్ డివిజన్కు ఒక ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాన్ని కేటాయించడం జరిగిందన్నారు.వేలిముద్రలు, భౌతిక ఆధారాలు, సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలతో ఈ వాహనాలు పూర్తిగా సన్నద్ధంగా ఉంటాయని, నేర సంఘటన సమాచారం అందిన వెంటనే తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను భద్రంగా సేకరించేందుకు వీలు కలుగుతుందన్నారు.ఈ వాహనాలు 24 గంటలు సేవలందించే విధంగా డ్రైవర్లను కేటాయించడంతో పాటు, ప్రతి వాహనానికి ఒక ఇన్చార్జి అధికారితో పాటు ఇద్దరు సిబ్బందిని నియమించి, వారికి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు ఇవ్వడం జరిగిందన్నారు.సచివాలయంలో పనిచేసే మహిళా పోలీస్ ఉద్యోగులు నేరం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే క్లూస్ టీం వారికి తెలియజేస్తే పది నుంచి 15 నిమిషాలలోనే సంఘటన స్థలానికి చేరుకుంటారన్నారు. ప్రజల సహకారం వల్లే నేరాలను వేగంగా ఛేదించి నిందితులను శిక్షించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , సిసి చిరంజీవి, సిఐలు రెడ్డప్ప నాగేంద్రప్రసాద్, ప్రభాకర్, సునీత, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ , ఆర్ ఐ వలి, ఎస్సైలు, టీం సిబ్బంది పాల్గొన్నారు.

వై ఎస్ ఆర్ సి పి ధర్మవరం మళ్లీ హీటెక్కనుందా..

కేతిరెడ్డి ఇక ఢీ అంటే ఢీ

ధర్మవరం రాజకీయం మరింత వేడెక్కనుంది

ధర్మవరం జనవరి 7 (మనసులో మాట) రాజకీయం మరింత వేడెక్కనుంది. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే మళ్లీ గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని కేతిరెడ్డి మొదలుపెట్టనున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి ధర్మవరంలో ఆయన తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై గతంలో అధికారంలో ఉన్నప్పుడు కబ్జా ఆరోపణలు చేసినప్పటికీ వాటిని అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరూపించలేకపోయారని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అంటున్నారు. నిజానికి గత ఎన్నికల్లో తన ఓటమిని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తట్టుకోలేకపోయారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలు, సమస్యలను వెంటనే పరిష్కరించే తనను ఓడించారంటే తాను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానంటున్నారు.పార్టీపైనా విమర్శలు...అందుకే పార్టీ అధికారంలో కోల్పోయిన తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఒకానొక దశలో వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడానికి కూడా వెనుకాడలేదు. మద్యం విషయంలో తమ ప్రభుత్వం విఫలమయిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా తమకు అవకాశం లేదని చెప్పారు. సీఎంవోలో ధనుంజయ్ రెడ్డి వ్యవహార శైలిపై కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నాడు ధ్వజమెత్తారు. తాను ఉన్నది ఉన్నట్లు మాట్లాడతానని, తాను వైసీపీలోనే కొనసాగుతానని తర్వాత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. జగన్ కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను మర్చిపోవడం, వాలంటీర్లనే సర్వస్వంగా భావించడం ఈ దుస్థితికికారణమని కూడా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు.మూడేళ్ల ముందే...అలాంటి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. కేతిరెడ్డి ఒకసారి కాంగ్రెస్ నుంచి మరొక సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో ఓటమికి తాను కారణం కాదన్న ధోరణి ఆయనలో స్పష్టంగా ఇప్పటికీ కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు ప్రజలతో తాను మమేకమైన తీరు ఓటమి అసాధ్యమన్న భావనలోనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. అందుకే మరొకసారి గుడ్ మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు మూడేళ్ల ముందే ధర్మవరంలో తిరిగి గెలుపొంది తనపై వచ్చిన విమర్శలకు చెక్ పెట్టాలన్న యోచనలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఉన్నట్లు కనపడుతుంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
గురువారం 08 జనవరి 2026 పేజీ :17

50 కోట్ల జీఎస్టీ ఎగవేత

ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎండీ చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాద్, జనవరి 7: జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెస్సర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెస్సర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

గిరిజన సంక్షేమానికి కృషి

ఎప్పుడూ లేనంతగా నిధుల కేటాయింపు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన సీతక్క

ములుగు, జనవరి 7: గిరిజనులు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు. పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలన్నారు. జాతర నిర్వహణపై ఆదివాసీ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని సూచించారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసం మేడారం జాతర కలకలాం గుర్తుండిపోయేలా ఆలయ ప్రాంగణం రూపుదిద్దుకుంటుందని వెల్లడించారు. చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చేటప్పుడు ఆదివాసీ యువజన సంఘాలు సమన్వయం పాటించాలని, వలంటరీ సభ్యులకు, మహిళలకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. జాతర సమయంలో ఇసుక లారీల రవాణాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు వివరించారు. జాతరకు వచ్చే భక్తులు ఏ విధంగా దర్శనం చేసుకోవాలనే అంశంపై ప్రత్యే క రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా జాతరకు ఏర్పాట్లు చేస్తున్నామనిఅన్నారు.

ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్, జనవరి 7: పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది.

మున్సిపల్ ఎన్నికలపై ఈసీ కసరత్తు

ఈ నెల 16 నాటికి ఓటర్ల తుది జాబితా

13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా

- 2019 నాటి ఓటరు జాబితానే తీసుకోవాలని ఆదేశం
- కలెక్టర్లతో స్టేట్ ఎలక్షన్ కమిషన్ వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలు పెట్టాయి. ఇందులో భాగంగా మున్సిపల్ ఎన్నికలపై ఉన్నతాధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



హైదరాబాద్, జనవరి 7: ఓటర్ల జాబితా సవరణ గడువును రాష్ట్ర ఎన్నికల నం ఘం పొడిగించింది. ఈ నెల 13 నాటి కి పోలింగ్‌స్టేషన్ల వివరాల ముసాయిదా ప్రచురించాలని ఎస్ఈసీ ఆదేశించారు. ఈ నెల 16 నాటికి ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది నియా మకంపై చర్చించారు. ఇప్పటికే జిల్లా, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించిన ఈసీ.. గురువారం రాజకీయ పార్టీల రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో సమావేశం కానుంది. తెలంగాణలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ఎన్నికల సంఘం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో 2019 నాటి ఓటరు జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని ఆదేశాలను జారీ చేసింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఎన్నికల సంఘం అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇదే సమయంలో కలెక్టర్లతో స్టేట్ ఎలక్షన్ కమిషన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల కోసం 2019 నాటి ఓటరు జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని ఈసీ ఆదేశించింది. అలాగే, ఈనెల 16వ తేదీన ఓటరు తుది జాబితాను విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా ప్రచురించాలి. టీపోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వివరాలు అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఇక, పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటరు వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. అలాగే, అన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశం ఇచ్చింది. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది.

13 నుంచి కైట్ ఫెస్టివల్

17 వరకు అన్ని చెరువుల వద్ద ఉత్సవాలు

మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

అధికారులతో కలిసి ఉత్సవాలపై సమీక్ష

హైదరాబాద్, జనవరి 7: ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు. రాత్రివేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలను ప్రదర్శిస్తారని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

నిన్న ప్రియురాలు.. నేడు ప్రియుడు

విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం

తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య

ఇరు కుటుంబాల్లో పెను విషాదం

హైదరాబాద్, జనవరి 7: ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లెలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుం ది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెం దిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ పల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటిం చుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు. దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చే సుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో.. పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటా డేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 8గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ఉర్దూ వర్సిటీ భూములకు నోటీసులపై బండి సంజయ్ ఫైర్

హైదరాబాద్: హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ లోని 50 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వేల కోట్ల రూపాయల విలువైన వర్శిటీ భూములను అమ్మి దోచుకోవాలనుకుంటున్నారా? కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం విద్యా సంస్థల భూములను అమ్ముకోవాలనుకుంటోందని ఆరోపించారు.విద్యా సంస్థల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ సర్కార్ కు అల్టిమేటం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ భూములున్నాయి. పాతబస్తీలో సల్కం చెరువును కబ్జా చేసి విద్యా వ్యాపారం చేస్తున్న ఒవైసీపై చర్యలేవి? వాటిని స్వాధీనం చేసుకుని ప్రజోపయోగ అవసరాలకు ఎందుకు ఉపయోగించడం లేదు. విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే వర్శిటీల, విద్యా సంస్థల భూములపై కన్నేయడం సిగ్గు చేటని అన్నారు. తక్షణమే సర్కార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

పుదుచ్చేరి, తమిళనాడుకు ఉత్తమ్ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 7: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారం నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు-పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్నీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్వవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి

పట్టుబడ్డ వారిలో ఏఆర్ కానిస్టేబుల్

హైదరాబాద్,జనవరి7: గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ సోదాలు నిర్వహించింది. కొండాపూర్ మసీద్‌బండ సమీపంలో ఉన్న కోవే స్టేస్‌లో కొందరు వ్యక్తులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు తెలియడంతో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడి చేసింది. సోదాల సమయంలో.. అక్కడ మద్యం సేవిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించగా.. ఏడుగురిలో ఐదుగురికి గంజాయి పాజిటివ్ వచ్చింది. వీరిలో హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉండటం గమనార్హం. పట్టుబడిన వారిలో నలుగురు స్నేహితులు ఉన్నారు. వారంతా 2019లో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. గతంలో ఓ స్నేహితుడి పెళ్లి వేడుకకు వెళ్లిన సమయంలో వీరు మొదటిసారి డ్రగ్స్ రుచి చూశారు. ఆ సరదా.. కాలక్రమేణా వ్యసనంగా మారింది. అప్పటి నుంచి ఈ నలుగురూ తరచూ ఒకచోట చేరి డ్రగ్స్ సేవించడం అలవాటుగా మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతుందనే కోణంలో విచారణ వేగవంతం చేశారు.

కేసీఆర్ అప్పులు చేసింది నిజమే

- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సీఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త బిఆర్ఎస్ నేత కేటీఆర్

ఖమ్మం, జనవరి 7: తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కేటీఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థంకావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు.

ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమీ లేదు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

మెదక్, జనవరి 7: ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. సిట్ కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగింస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమిలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

సీఎం కప్-2025 పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 7 : సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది

భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 7: ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికాలో కి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.

కాస్ట్ లీ బాటిల్స్ లో చీప్ లిక్కర్ దందా

- 5 గురు సభ్యుల ముఠా అరెస్ట్..
- రూ. 8 లక్షల విలువైన 139 నకిలీ మద్యం సీసాలు,3 స్కూటీలు, 4 ఫోన్లు స్వాధీనం..
- వివరాలు వెల్లడించిన ఈఎస్ కృష్ణప్రియ, ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 7 (మనసులో మాట): సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఖరీదైన మద్యం సీసాల్లో చౌక రకం మద్యాన్ని నింపి విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను శంషాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు ప్రకాష్, అతని సోదరుడు భరత్ సహా మొత్తం 5గురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి సుమారు రూ. 8 లక్షల విలువ చేసే 139 నకిలీ మద్యం సీసాలు, 136 ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రవాణాకు ఉపయోగించిన 3 స్కూటీలు, 4 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శేరిలింగంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో ఈఎస్ కృష్ణప్రియ, ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.

విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ స్కూటీలో వెళ్తున్న ప్రకాష్, భరత్‌లను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 15 విదేశీ మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. వారిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. ఒడిశాకు చెందిన మృత్యుంజయ, విక్రం భాయ్ అనే వ్యక్తుల ఇళ్లలో పెద్ద మొత్తంలో నకిలీ మద్యం తయారీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. వెంటనే ఆయా నివాసాలపై దాడి చేయగా భారీగా నకిలీ మద్యం బాటిళ్లు, ఖాళీ సీసాలు బయటపడ్డాయి. వీరు గత 2 నెలలుగా ఈ దందా సాగిస్తున్నట్లు విచారణలో తేలింది.

ఈ దందా వెనుక పక్కా ప్రణాళిక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఒడిశాకు చెందిన మృత్యుంజయ మహంతి కొండాపూర్‌లోని ఓ బార్‌లో బార్ టెండర్‌గా, ప్రకాష్ ఓ బీరు కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. వీరికి హాస్టల్‌లో ఉండే భరత్, మరో ఇద్దరు తోడయ్యారు. వృత్తి రీత్యా వీరికి మద్యం సీసాల లభ్యతపై అవగాహన ఉండటంతో, బార్ టెండర్ సాయంతో ఈవెంట్స్, పెద్ద బార్ల వద్ద ఖాళీ అయిన ఖరీదైన బ్రాండ్ల సీసాలను సేకరించేవారు. వాటిలో తక్కువ ధర కలిగిన సాధారణ మద్యాన్ని నింపి, అచ్చం ఒరిజినల్ సీసాల మాదిరిగానే సీల్ చేసి ప్యాక్ చేసేవారు. అనంతరం అమాయక వినియోగదారులకు అంటగట్టేవారు. తక్కువ ధరకు వస్తుందని నమ్మి బయట వ్యక్తుల వద్ద మద్యం కొనవద్దని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని ఈఎస్ కృష్ణప్రియ హెచ్చరించారు. కల్తీ మద్యం తాగడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని, కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లోనే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు.

బీసీ సబ్ ప్లాన్ తక్షణమే అమలు చేయాలి

- ఎస్సీ, ఎస్టీల తరహాలోనే చట్టబద్ధత కల్పించాలి
- జనాభా నిష్పత్తి ప్రకారం 50 శాతం నిధులు ఇవ్వాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్షకు టిఆర్పి నాయకుల వినతి

పెద్దపల్లి, జనవరి 7 (మనసులో మాట):

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ అధ్యక్షులు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కేవలం జిల్లా కేంద్రంలోనే కాకుండా, జిల్లాలోని అన్ని మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా సబ్ ప్లాన్ డిమాండ్‌తో కూడిన వినతిపత్రాలను సమర్పించినట్లు నాయకులు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్, చట్టపరమైన రక్షణ అవసరమని వారు స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు బీసీల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ, వాటిని పూర్తిగా ఖర్చు చేయకుండా మిగుల్చుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సబ్ ప్లాన్ తరహాలోనే బీసీల కోసం కూడా ప్రత్యేక సబ్ ప్లాన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా కనీసం 50 శాతానికి పైగా నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా, ఆర్థిక సంవత్సరం ముగిసినా ఆ నిధులు బీసీల కోసమే వినియోగించేలా సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గుండవేన స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గంగారాం, జిల్లా యూత్ అధ్యక్షులు జాషువా, ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రమేష్, ఆంజనేయులు, గుంటి అంజిబాబు, ముత్తునూరి పోరుడసారి, రాజయ్య పాల్గొన్నారు.

అంబాజీపేటలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిన్నశంకరంపేట, జనవరి 7 (మనసులో మాట):

చిన్న శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బైండ్ల రాజ్ కుమార్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పద్మాదేవేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే మండలాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట వార్డు సభ్యులు కొమరవెల్లి మల్లేష్ గౌడ్, సాన స్వప్న వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి యాదగిరి, సాన రామకృష్ణ, సుంకరి చంద్ర గౌడ్, సాన మోహన్, బైండ్ల సిద్ధి రాములు, కుమ్మరి బాబు, సాన రమేష్, కూర్మ యాదగిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మడూర్‌లో స్వచ్ఛతా హీ సేవ

ఎంపీ పిలుపు మేరకు పారిశుధ్య పనులు: సర్పంచ్ దివ్యభారతి

పాఠశాల, వీధుల్లో చెత్తాచెదారం తొలగింపు

చిన్నశంకరంపేట, జనవరి 7 (మనసులో మాట): చిన్న శంకరంపేట మండలంలోని మడూరు గ్రామంలో బుధవారం సర్పంచ్ దివ్యభారతి లింగ గౌడ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపుమేరకు పంచాయతీ పాలకవర్గంతో కలిసి గ్రామంలోని పలు వీధులు, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్యభారతి మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఎంపీ రఘునందన్ రావు సహకారం తీసుకుంటామని, గ్రామానికి అవసరమైన నిధుల మంజూరు కోసం వారిని కోరుతామని తెలిపారు.

ఉద్యాన ఉత్సవ్ కు తరలి వెళ్లిన రైతులు

మనసులో మాట-జగదేవపూర్:

సికింద్రాబాద్ లోని బొల్లారంలో రాష్ట్రపతి నిలయం నందు ఈనెల 3 తేదీ నుండి 11 తేది వరకు జరుగుతున్న ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమమును ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలం నుండి బుధవారం 20 మంది ఉద్యాన రైతులు తరలి వెళ్లినట్టు మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పూల, ఉద్యాన పంటల ఎగ్జిబిషన్ ను తిలకించి ధ్యాన పంటల్లో వచ్చిన అధునాతన పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు అని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలంటే ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని అన్నారు. తరలి వెళ్లిన వారిలో ఆయా గ్రామాల ఉద్యాన రైతులు తదితరులు ఉన్నారు.

ఘనంగా కాసాని గంగాధర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపెల్లి, జనవరి 7 (మనసులో మాట): జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ కోఆర్డినేటర్ కాసాని గంగాధర్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం గంగాధర్‌కు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, రాఘవపట్నం మాజీ సర్పంచ్ రాగం శంకర్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం గొల్లపల్లి మండల అధ్యక్షులు కోమల్ల జలందర్ తదితరులు పాల్గొని గంగాధర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

శబరిమల యాత్రలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపెల్లి,జనవరి 07 (మనసులో మాట) :శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిన్నపాదం మార్గం ద్వారా యాత్ర చేపట్టారు.భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్న మంత్రి ప్రజల సంక్షేమం కోసం స్వామి వారి ఆశీస్సులు కోరారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగంతో పాటు సామాజిక సేవ అభినందనీయం

పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన డిఆర్ఓ నాగరాజమ్మ

గజ్వేల్, జనవరి 7 (మనసులో మాట): ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) డి. నాగరాజమ్మ అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులంతా ఒక కుటుంబంలా ఐకమత్యంతో ఉంటూ, ఒకరికొకరు సహకరించుకుంటూ అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మామిడ్యాల రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గౌరవ అధ్యక్షులు సిహెచ్. నర్సింలు, ముఖ్య సలహాదారు రాం భాస్కర్, కోశాధికారి రచ్చ రమేష్, ఉపాధ్యక్షులు లాగిశెట్టి రాజు, కామని సాయికుమార్, అరుణ్ కుమార్, పాము సందీప్, సురేష్, జమున రాణి, ప్రియాంక, శ్యామల, అరుణ, దీపిక తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కళాకారులకు గుర్తింపు కార్డులిచ్చి ఆదుకోవాలి

కోహెడ మండల కన్వీనర్‌గా గుండా శ్రీనివాస్

ఘనంగా నూతన కమిటీ ఎన్నిక

భక్తి పాటతో అలరించిన సర్పంచ్ బండెల సుజాత

కోహెడ, డిసెంబర్ 7 (మనసులో మాట):

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సకల వృత్తి కళాకారులకు ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, వారికి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోహెడ మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో టిటిడి సమన్వయకర్త వేముల వీరేశం అధ్యక్షతన నిర్వహించిన భజన కార్యక్రమం అనంతరం సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంధ్య, సుభాష్‌లు నూతన కమిటీని ప్రకటించారు. కోహెడ మండల కన్వీనర్‌గా నారాయణపూర్ గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్, కో-కన్వీనర్‌గా మోత్కూరి సంపత్, మండల కోఆర్డినేటర్‌గా చింతలపల్లి తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు, యువకులు భక్తి రచనలు, భక్తి పాటల పుస్తకాలను పఠించాలని సూచించారు. దైవచింతనతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోహెడ సర్పంచ్ బండెల సుజాత బాలకిషన్ పాడిన భక్తి పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె పాట పట్ల భక్తులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గుండా శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, సంపత్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు, మాజీ సర్పంచ్ జి.లక్ష్మణ్, గవ్వ కమలమ్మ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి, సంఘం మండల నాయకులు గంగాధర్ తిరుపతి, గుడ్డేపల్లి మహేందర్, బుర్ర వెంకటయ్య, గంగాధర్ రమేష్, వెల్దండి చంద్రయ్య, హరి బాలవ్వ, శ్రీనివాస్ వడ్డేపల్లి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

డబులు తీసుకుంటూ కెమెరాకు చిక్కిన ఆర్ఐ

సంగారెడ్డి -మనసులో మాట

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జయప్రకాష్ నారాయణ డబ్బులు తీసుకుంటున్న దృశ్యాలు ఓ రహస్య కెమెరాలో నమోదయ్యాయి. హైదరాబాద్‌లోని ప్యారడైస్ సిగ్నల్ వద్ద ఓ వ్యక్తి నుంచి ఆయన నగదు తీసుకున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వీడియో వెలుగులోకి రావడంతో సంబంధిత పోలీసు అధికారి వ్యవహారంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జయప్రకాష్ నారాయణపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది.

విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి-మనసులో మాట

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం సంగారెడ్డి పట్టణంలోని విద్యా నగర్‌లో ఉన్న వైష్ణవీ స్కూల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, నేరాల నివారణపై స్పష్టత కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, కోకైన్ వంటి నిషేధిత పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. అలాగే రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, 100 డయల్ సేవలు, సీఈఐఆర్ 181, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా (1098), సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930, అక్రమ సంబంధాలు, అంటరానితనం వంటి అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్ఐ మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, బసవరాజు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

సురక్షితమైన ఆహారం అందేలా కఠిన పర్యవేక్షణ

- **జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

మనసులో మాట - సిద్దిపేట

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా అన్ని స్థాయిల్లో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షితమైన, మంచి ఆహారాన్ని ప్రజలకు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట కార్మికులు, చిన్నారులకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే సిబ్బందికి, విద్యార్థులకు ఆహార భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆహార నాణ్యత, పరిశుభ్రతపై మరింత మందికి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని, నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీల సమయంలో నిత్యావసరాలైన పాలు, నూనెలు, ఇతర ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరీక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత అధికారులతో పాటు ఆహార వ్యాపారులపై కూడా ఉందని పేర్కొంటూ, అందరూ సమన్వయంతో పనిచేసి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి. అమృత శ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవ రక్షణే ప్రభుత్వ లక్ష్యం

- **పని ప్రదేశాల్లో వేధింపుల నిరోధక చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం**
- **జిల్లాలో 47 అంతర్గత విచారణ సంఘాల ఏర్పాటు**
- **జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్**

మంచిర్యాల-మనసులో మాట

పని చేసే చోట మహిళలకు భద్రతతో కూడిన వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత అని మంచిర్యాల జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 నాటి పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక, నివారణ, పరిష్కార చట్టం ప్రాముఖ్యతను వివరించారు.

అప్రమత్తతే రక్షణ కవచం

మహిళల సంక్షేమం కోసం రూపొందించిన ఈ చట్టంపై ప్రతి ఉద్యోగికి పూర్తిస్థాయి జ్ఞానం ఉండాలని పాలనాధికారి సూచించారు. కార్యాలయాల్లో ఇబ్బందులు ఎదురైనప్పుడు బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల సంఘాలు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. పది అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది ఉన్న ప్రతి కార్యాలయంలోనూ ఇటువంటి సంఘాలను ఏర్పాటు చేసి, ఆ వివరాలను జిల్లా సంక్షేమ శాఖకు నివేదించాలని ఆదేశించారు. అసంఘటిత రంగాల్లోని మహిళలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా స్థాయిలోని స్థానిక కమిటీని ఆశ్రయించవచ్చని తెలిపారు.

న్యాయ ప్రక్రియ - కాలపరిమితి

బాధితులు ఫిర్యాదు చేసిన 90 రోజుల్లోగా విచారణ పూర్తి చేయాలని, అనంతరం 10 రోజుల్లో నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని స్పష్టం చేశారు. నివేదిక అందిన ఆరు నెలల కాలంలోగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణలో ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఒకవేళ విచారణ తీర్పుపై సంతృప్తి లేని పక్షంలో ప్రత్యేక న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉందని వివరించారు.

దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు

మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలను ఉద్దేశపూర్వక తప్పుడు ఫిర్యాదుల కోసం ఉపయోగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధిస్తామని పాలనాధికారి స్పష్టం చేశారు. ఏదైనా సంఘటన జరిగిన మూడు నెలల లోపు ఫిర్యాదు చేయాలని, అత్యవసర సహాయం కోసం 181 ఉచిత సహాయక సంఖ్యను సంప్రదించాలని కోరారు. సదస్సు అనంతరం చట్టానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ ఉప పాలనాధికారి విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, పశువైద్య శాఖాధికారి శంకర్, కమిటీ ప్రతినిధులు కవిత, శివకీర్తి సహా పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

సదాశివపేటలో రూ.3.5 కోట్ల పనులకు శంకుస్థాపన

- **అభివృద్ధి నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే చింత ప్రభాకర్**
- **మున్సిపల్ కాంప్లెక్స్, సెంట్రల్ లైటింగ్ పనుల ప్రారంభం**
- **పాల్గొన్న టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి, జనవరి 7 (మనసులో మాట):

సదాశివపేట పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.3.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా రూ.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కాంప్లెక్స్‌కు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయం నుంచి జాతీయ రహదారి వరకు రూ.1.65 కోట్లతో చేపట్టనున్న సెంట్రల్ మీడియన్ లైటింగ్ పనులను, అలాగే జాతీయ రహదారి నుంచి సిద్ధాపూర్ కాలనీ వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజలకు కావాల్సింది రాజకీయాలు కాదని, అభివృద్ధి ముఖ్యమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు.పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వల్లే కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో పట్టణ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.13 కోట్లతో పనులు పూర్తయ్యాయని, ప్రభుత్వం మారడంతో మిగిలిన నిధులు రద్దయ్యాయని తెలిపారు. రద్దైన నిధులు తిరిగి మంజూరు చేస్తే సంతోషిస్తామని అన్నారు. అలాగే సిద్ధాపూర్ రోడ్డు అభివృద్ధికి రూ.6.5 కోట్లతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, చింత సాయినాథ్, చీల మల్లన్న, వీరేషం, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఆటో డ్రైవర్ల మద్దతు

- 17 రోజులుగా సాగుతున్న పోరు
- పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్
- సిర్పూర్ బస్టాండ్ వద్ద నిరసన..
- సర్కార్ దిగిరాకపోతే ఉద్యమం ఉధృతం
- సిఐటియు నేత కృష్ణమాచారి హెచ్చరిక

సిర్పూర్ (మనసులో మాట): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులు గత 17 రోజులుగా చేస్తున్న సమ్మెకు సిర్పూర్ టౌన్ ఆటో డ్రైవర్ల యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇందులో భాగంగా మంగళవారం సిర్పూర్ టౌన్ బస్టాండ్ కూడలిలో నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు, రెండు కోట్ల రూపాయల పీఎఫ్ డబ్బులను వెంటనే చెల్లించాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు జిల్లా సహాయక కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ, స్థానిక మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు తరలివచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని, ఆ పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాగజ్‌నగర్ కార్మికులది న్యాయమైన పోరాటమని, ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు ఎం.డి. ఇద్రీస్, చంద్రగిరి శ్రీనివాస్, జహీర్ హైమద్, శంకర్, దుర్గం రత్నాకర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకునే ప్రాణదాతలు కావాలి

రక్తదానం సామాజిక బాధ్యత - బి2 ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్

పెద్దపల్లి, జనవరి 7 (మనసులో మాట):

ప్రస్తుత ఆధునిక కాలంలో సైతం సమయానికి రక్తం అందక మరణాలు సంభవించడం మానవజాతికి తీవ్ర అవమానమని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదానం చేసిన ఇద్దరు యువకులను బి2 ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరేష్ ఘనంగా సన్మానించి, వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, మానవతా దృక్పథంతో యువత ముందుకు రావాలని కోరారు. తమ ఫౌండేషన్ ద్వారా అనేకమంది యువకులను రక్తదాతలుగా మలిచే ప్రయత్నంలో సఫలీకృతమయ్యామని తెలిపారు. ఆపదలో ఉన్న బాధితులను ఆదుకునేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 664 మందితో రక్తదానం చేయించినట్లు నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30వ సారి రక్తదానం చేసిన పెర్క నీరజ్, అలాగే కనుకుంట్ల శివకుమార్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం అందించి ఆదుకుంటున్న వీరి సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

కాకా విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి

మున్సిపల్ అధికారులకు వివిధ కుల సంఘాల వినతి

పెద్దపల్లి, జనవరి 7 (మనసులో మాట): మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లిలోని సుభాష్ నగర్ వద్ద ఏర్పాటు చేసేందుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన కాకా వెంకటస్వామి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

ఏడు సార్లు ఎంపీగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని నాయకులు కొనియాడారు. ఈ మహనీయుని ఆశయాలను సజీవంగా ఉంచేందుకు విగ్రహ ఏర్పాటు అత్యవసరమని, మున్సిపల్ శాఖ వెంటనే ఇందుకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని వారు ఉద్ఘాటించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం, గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్, బోడగుంట సంతోష్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి, ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్, మాల సంఘం జిల్లా అధ్యక్షులు పాఠకుల మహేష్, రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రక్షణకు దేశవ్యాప్త ఉద్యమం

ఢిల్లీ నరేగా సదస్సులో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్

ఏడాది పొడవునా పని కల్పించాలని డిమాండ్

నిధుల కోతపై కేంద్రం తీరుకు నిరసన

గజ్వేల్, జనవరి 7 (మనసులో మాట): కూలీలకు పని హక్కును కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు, అలాగే జీ గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమం చేపట్టాలని నరేగా సంఘర్షణ మోర్చా నిర్ణయించింది. ఈ విషయాన్ని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ వెల్లడించారు. ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న నరేగా సంఘర్షణ మోర్చా జాతీయ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం పేదలకు పని హక్కును కల్పిస్తుంటే, వికసిత్ భారత్ పేరిట తీసుకువస్తున్న జీ గ్రామ్ జీ చట్టం ఆ హక్కులను హరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ నుంచి అమలు కానున్న ఈ కొత్త చట్టం వల్ల జరిగే ప్రమాదాన్ని కూలీలకు, ప్రజలకు, ప్రజా సంఘాలకు వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం కల్పిస్తున్న 100 లేదా 125 రోజుల పని దినాలు సరిపోవని, కూలీలకు ఏడాదిలో 365 రోజులూ పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో దేశాన్ని ఆదుకున్నది ఉపాధి హామీ పథకమేనని గుర్తుచేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిధులను తగ్గిస్తోందని, ఇకపై కేవలం 60 శాతం నిధులను మాత్రమే కేంద్రం భరిస్తుందని, మిగిలిన 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెప్పడం తగదని హితవు పలికారు. జీఎస్టీ పేరుతో తెలంగాణ నుంచి పన్నులు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, తిరిగి రాష్ట్రానికి నిధులను ఇవ్వకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన సామాజిక కార్యకర్తలు, పాల్గొన్నారు.

పిట్లం, పెద్ద కొడప్‌గల్ నూతన తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

జుక్కల్, జనవరి 07 (మనసులో మాట):

కామారెడ్డి జిల్లాలోని పిట్లం, పెద్ద కొడప్‌గల్ మండలాల్లో నూతన తహసీల్దార్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం జరిగిన బదిలీల్లో భాగంగా పిట్లం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రాజ్య నరేందర్ గౌడ్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన తహసీల్దార్‌గా మహేందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్‌ను శాలువతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. అనంతరం తహసీల్దార్ మహేందర్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని తెలిపారు. కార్యాలయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అలాగే పెద్ద కొడప్‌గల్ మండల నూతన తహసీల్దార్‌గా భిక్షపతి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇప్పటివరకు విధులు నిర్వహించిన తహసీల్దార్ అనిల్ కుమార్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో భిక్షపతి నియమితులయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ భిక్షపతిని కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సలాబత్పూర్ ఆలయంలో సర్పంచ్ ప్రత్యేక పూజలు

జుక్కల్, జనవరి 07 (మనసులో మాట)

మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయాన్ని బుధవారం మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి ఉపసర్పంచ్ వట్నాల రమేష్ బండివార్ హనుమాన్లు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు చేసిన నాయకులకు ఆలయ పూజారి అరవింద్ మహారాజ్ ప్రత్యేకంగా సన్మానించారు. వారి వెంట వార్డు సభ్యుడు దశరథ్ ఉన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం పూజారి ఆ నాయకులకు తీర్థాన్ని అందించారు. అనంతరం ఆలయ ఆవరణంలో మహారాష్ట్రలోని దేగ్లూర్ పట్టణానికి చెందిన ఒక భక్తుడు మహా అన్నదానం నిర్వహించగా.. ఆ అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ 8వ వార్డులో అధ్వాన్నంగా పారిశుధ్యం

మురికికాలువలు శుభ్రం చేయాలని ప్రజల డిమాండ్

దోమల బెడదతో వ్యాధులు ప్రబలే ప్రమాదం

పట్టించుకోని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం

గజ్వేల్, జనవరి 7 (మనసులో మాట):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని వార్డు ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని వారు వాపోతున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా మురుగునీరు ముందుకు సాగక ఇళ్ల మధ్యలోనే నిలిచిపోతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన మురుగునీటి వల్ల దోమల బెడద విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తరచుగా అనారోగ్యం బారిన పడుతున్నారని, దోమల నివారణకు అధికారులు ఎటువంటి ఫాగింగ్ చర్యలు చేపట్టడం లేదని వారు విమర్శించారు. మున్సిపల్ అధికారులు, పారిశుధ్య విభాగం సిబ్బంది వెంటనే స్పందించి, 8వ వార్డులోని మురికి కాలువలను యుద్ధప్రతిపాదికన శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని వార్డు నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కూకట్‌పల్లి కోర్టు టీపీసీసీ లీగల్ సెల్ నూతన కమిటీ ఏర్పాటు

వివరాలు వెల్లడించిన రాష్ట్ర కన్వీనర్ కనకమామిడి సురేందర్ గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 7 (మనసులో మాట): కూకట్‌పల్లి కోర్టు టీపీసీసీ లీగల్ సెల్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ మేరకు బుధవారం కూకట్‌పల్లి కోర్టు ఆవరణలో టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ కనకమామిడి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ వివరాలను అధికారికంగా వెల్లడించారు. కొత్తగా ఏర్పాటైన కమిటీలో వసంతరావు, డేవిడ్ రాజు, రామ్ బాబు, కోటి లింగం, శివ కుమార్ గౌడ్, జీ. శ్రీనివాస్, సంజయ్ గౌడ్ (బలగం), ఉదయ్ నారాయణ్, ఎం. సంతోష్, కిరణ్ కుమార్, శ్రీను, పీ. విజయ్ కుమార్, నేనావత్ భిక్య, సత్యనారాయణ మూర్తి, ఏ. చంద్ర మౌళి, చంద్రకాంత్, ప్రవీణ్ రెడ్డి, ఎం. ఓంకార్ గౌడ్, గుండేటి అఖిల్, దశరథ్ గౌడ్, పీ. సురేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.మహిళా విభాగంలో బీవీఎన్ఎల్ లత, ఎం. లావణ్య, పీ. అపర్ణ, నాగలక్ష్మి, అఖిల రావు, జీ. కళ్యాణి, కల్యాణి, జయశ్రీ, సులోచన, రాజేశ్వరి, సుమిత యాదవ్, మానస ఉన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మహిళల సృజనాత్మకతను వెలికితీసేవే రంగవల్లులు

సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత: బీజేపీ సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, జనవరి 7 (మనసులో మాట):

రంగవల్లులు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముక్త డివిజన్‌లోని లక్ష్మీ వెంకట నగర్‌లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అభివర్ణించారు. నానాటికీ కనుమరుగవుతున్న మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను నేటి యువతరం కొనసాగించేలా ప్రోత్సహించేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శిరీష ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, సత్యదేవి ద్వితీయ, ప్రసన్న తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. మిగిలిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

చిన్నశంకరంపేట, జనవరి 7 (మనసులో మాట):

చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ పుష్పవేణి ఆధ్వర్యంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంఈఓ పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. ఎమ్మెల్యే పదవికి కొంత మంది విద్యార్థులు నామినేషన్ వేయగా, ముగ్గురి నామినేషన్లను తిరస్కరించారు. ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. పోటీలో నిలిచిన 9 మంది విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యమర్రి తండాలో రెండు ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం

చిన్నశంకరం పేట, మనసులో మాట:

చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లి తాండ పంచాయతీ పరిధి కొయ్యమరి తండాలో బుధవారం అర్ధరాత్రి వ్యవసాయ పొలాలకు సంబంధించి రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. రెండు ట్రాన్స్ ఫార్మర్‌లను ధ్వంసం చేసి అందు లో నుంచి ఆయిల్‌తో పాటు కాపర్ వైర్‌లను చోరీ చేసి గుర్తుతెలియని దుండగులు ఎత్తుకువెళ్లారని రైతు లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసం చేయడంతో ఈ ట్రాన్స్ ఫార్మర్ పరిధిలో ఉన్న పంటలకు సాగునీరు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ల ఘటన విషయమై రైతులు ట్రాన్స్‌కో అధికారులకు తెల పగా ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసం చేసిన ఘటన స్థలానికి చే రుకొని ట్రాన్స్‌కో అధికారులు పరిశీలించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు రైతులు తెలిపారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కుత్బుల్లాపూర్, మనసులో మాట: రాజస్థాన్ నుండి మత్తు పదార్థాలు తెప్పించి విక్రయిస్తున్న వ్యక్తిని బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్, నాగౌర్ జిల్లాకు చెందిన రాజేందర్ ఏ రాజు ప్రభాకర్(31) పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి అంగడిపేటలో ఇ.నెం: 1-41/లూ మొదటి అంతస్తులో విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం తనిఖీలు నిర్వహించగా అక్రమంగా మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న రాజేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి 200 గ్రాముల ఎండిఎంఏ, 60 గ్రాముల ఓపియం, సెల్ ఫోన్, పోర్టబుల్ తూకం యంత్రం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం సెక్షన్ 8(ఎ), 17(ఎ), 22(ఎ), 27లూ, 29, 27(ఖ) కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మత్తు పదార్థాల ఈ సందర్భంగా నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

సర్పంచ్ సంతోష్ డోంగ్రె

డబ్బాలో ఘనంగా ప్రారంభమైన కబడ్డీ టోర్నమెంట్

మనసులో మాట - సిర్పూర్

క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి దోహదపడతాయని డబ్బా సర్పంచ్ సంతోష్ డోంగ్రె అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ టోర్నమెంట్‌ను బుధవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, గ్రామ పెద్దలతో కలిసి రిబ్బన్ కత్తిరించి పోటీలను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, సర్పంచ్ సంతోష్ డోంగ్రె కాసేపు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడి ప్రేక్షకులను, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. డబ్బా గ్రామ పంచాయతీని క్రీడారంగంలో ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. యువత సహకారం వల్లనే గ్రామానికి ఈ గుర్తింపు వచ్చిందని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టాకిరె మౌనిక, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, కార్యదర్శి కాటవేణి కృష్ణ యాదవ్, ఆడెపల్లి సర్పంచ్ కొడిపె సుగుణ భీంరావ్, డబ్బా స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ రాంటెంకి దేవాజి, నాయకులు జుమిడి సాగర్, రాంటెంకి దినేష్, మున్నావర్ ఖాన్, బండ శేఖర్ యాదవ్, పార్వెల్లి నర్సింహులు, పోలీస్ కానిస్టేబుల్ మోహిన్ ఖాన్, ఉపాధ్యాయులు బుర్ర మహేందర్ గౌడ్, దేవరాజ్, వార్డు సభ్యులు అంగోల్ల చిలుకయ్య, అద్దాల శ్రీకాంత్, జుమిడి బుక్ దేవ్, రాంటెంకి కౌసల్య, రాంటెంకి సుందర, దుర్గం వెంకటేష్, చింతపుడి సదానందం, గ్రామ పెద్దలు డోంగ్రి దామాజి, గొడ్సె లక్ష్మణ్ గౌడ్, అడపా వైకుంఠం, జాగరి శ్రీశైలం, జుమిడి ప్రకాష్, బరిగెల శంకర్, అబ్దుల్ సమద్, యూత్ సభ్యులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

కామారం తండా పాఠశాల పరిశీలన

శిథిలావస్థలో భవనం.. ఎంఈఓ పుష్పవేణి పర్యవేక్షణ

మరో ప్రభుత్వ భవనంలో తరగతుల నిర్వహణకు చర్యలు

చిన్నశంకరంపేట, జనవరి 7 (మనసులో మాట):

చిన్నశంకరంపేట మండలంలోని కామారం తండాలో ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. భవనం పైకప్పు పెచ్చులు ఊడిపడుతుండటంతో విద్యార్థులకు విద్యాబోధన కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఎంఈఓ పుష్పవేణి బుధవారం తండాను సందర్శించి, సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్‌తో కలిసి పాఠశాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. భవనం స్థితిగతులపై ఉపాధ్యాయులతో చర్చించిన ఎంఈఓ, విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలను వెంటనే మరో ప్రభుత్వ భవనంలోకి మార్చాలని సూచించారు. అక్కడే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి విద్యాబోధన కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ నాయక్ మాట్లాడుతూ.. పాఠశాల భవనం ప్రమాదకరంగా మారిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, విద్యార్థుల కోసం త్వరలోనే నూతన భవన నిర్మాణం మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులే సైనికులు

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

పోలీసు శాఖ, రాయికల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

రాయికల్, జనవరి 7 (మనసులో మాట):

మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు విద్యార్థులు 'యాంటీ డ్రగ్స్ సోల్జర్లు'గా మారాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రాయికల్ మండల కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీస్ శాఖ, రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ) సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు బానిసలైతే కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, నేర ప్రవృత్తి పెరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చదువు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, డీఎస్పీ రఘుచందర్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సైలు సుధీర్ రావు, గీత, కృష్ణ, ఎంఈవో రాఘవులు, తహసీల్దార్, జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్తు తీగలు

- **మదీనగూడ ద్వారకా నగర్ కాలనీ ప్రజల అవస్థలు**

శేరిలింగంపల్లి, జనవరి7 (మనసులో మాట) :

తెగిపడిన విద్యుత్తు తీగలతో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకి వెళితే శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోని మదీనగూడ లో గల ద్వారకా నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా విద్యుత్ తీగలు తెగిపడడంతో స్థానిక ప్రజలు భయకంపితులయ్యారు. స్థానిక శ్రీకృష్ణ దేవాలయం ఎదురుగా ఈ ఘటన జరగడంతో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుంచి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కొంతసేపు స్థానికంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలియజేయడంతో సిబ్బంది వచ్చి మరమ్మతులు చేపట్టారు. బుధవారం రాత్రి కొంత సేపు విద్యుత్ సరఫరా లేకపోవడంతో స్థానికులు ఇబ్బందికి గురయ్యారు. సుమారు రాత్రి ఏడున్నర గంటల సమయాన మరమ్మతులు పూర్తయ్యాయి.

విద్యుత్ శాఖ అధికారులపై విచారణ జరపాలి

స్థానికంగా ఇటీవల వెలసిన కొత్త అపార్ట్మెంట్ లకు విచ్చలవిడిగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తున్నారని ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు సమయంలో విద్యుత్ స్తంభాలను రోడ్లపైకి జరిపి నాటుతున్నారని ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ కొత్తగా వెలుస్తున్న అపార్ట్మెంట్ లకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేస్తున్న అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

రాఘవపట్నంలో చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ భవాని అరవింద్ గౌడ్

మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో కార్యక్రమం నిర్వహణ

గొల్లపెల్లి, జనవరి 7 (మనసులో మాట): జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని మహిళలకు సర్పంచ్ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సిరవేణి రవి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కొత్తపేట సర్పంచ్ మహేష్

గజ్వేల్, జనవరి 7 (మనసులో మాట):

గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో జగదేవ్‌పూర్ మండలం కొత్తపేట గ్రామ నూతన సర్పంచ్, స్వతంత్ర అభ్యర్థి తుమ్మల మహేష్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేష్‌తో పాటు వార్డు సభ్యులు ఆంజనేయులు, మైపాల్, కర్ణాకర్, మహేష్, రాజు, వేణు, వెంకట్, స్వామి తదితరులు గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, గుండా రంగారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రావికంటి చంద్రశేఖర్ గుప్తా, యాదవ రెడ్డి, కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ఆకుల దేవేందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియాలో మ్యాచ్‌లు ఆడాల్సిందే

బంగ్లాదేశ్‌కు ఐసీసీ వార్నింగ్!

బంగ్లాదేశ్ క్రిట్ బోర్డుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌లు భారత్ నుంచి శ్రీలంకకు షిఫ్ట్ చేయాలన్న అభ్యర్థనను అంతర్జాతీయ క్రిట్ కౌన్సిల్ (ఐసీసీ) తిరస్కరించినట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడాలని, లేదంటే పాయింట్లు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అయ-ితే ఇటీవల భారత్- బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రిట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రతాపరమైన కారణాలు చూపిస్తూ, తమ జట్టు, భారత్?లో ఆడాల్సిన వరల్డ్?కప్ మ్యాచ్?లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. అయితే ఆ అభ్యర్థననే ఐసీసీ తాజాగా తిరస్కరించినట్లు తెలిసింది. వచ్చే నెలలో భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్?లో బంగ్లాదేశ్ తమ గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ భారత్?లోనే ఆడాల్సి ఉంది. అయితే ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్?ను బీసీసీఐ ఆదేశాల మేరకు రీసెంట్?గా కేకేఆర్ జట్టు నుంచి వదిలేయండతో ఇరు దేశాల మధ్య వివాదం ముదిరింది. ఎలాంటి వివరణ లేకుండా తమ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్?ను ఐపీఎల్? నుంచి తప్పించడంతో బంగ్లా ఈ నిర్ణయం తీసుకుంది. తమ క్రిట్ జట్టును భారత్?కు పంపబోమని బంగ్లా క్రిట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది.ఈ వివాదాల మధ్యే బంగ్లాదేశ్ ప్రపంచకప్?నకు తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన బృందం పొట్టి కప్పు టోర్నీలో పాల్గొననున్నట్లు ప్రకటన చేసింది. ఈ జట్టుకు లిట్టన్ దాస్ ?ప్టెన్?గా వ్యవహరించనున్నాడు. ఇందులో ముస్తాఫిజుర్ రహమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు.ప్రస్తుతం బంగ్లాలో దేశవాళీ టోర్నీ బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతోంది. ఈ లీగ్?లో భారత్‌కు చెందిన రిధిమా పాఠక్ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భారత్- బంగ్లాదేశ్ వివాదాల నేపథ్యంలో రిధిమాను కామెంటరీ ప్యానెల్ నుంచి తొలగించారని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై రిధిమా స్వయంగా క్లారిటీ ఇచ్చారు. తనను తొలగించారని వస్తున్న వార్తలన్నీ అవాస్తవానేనని అన్నారు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో తానే స్వయంగా ప్యానెల్? నుంచి తప్పుకున్నట్లు క్లారిటీ ఇచ్చారు. 'బంగ్లా ప్రీమియర్ లీగ్ నుంచి నన్ను తొలగించారు అనే ప్రచారం జరుగుతోంది. అయితే అందులో ఎలాంటి నిజం లేదు. బీపీఎల్ నుంచి వైదొలగాలని నేనే వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకున్నాను. నాకు దేశమే ముఖ్యం. తర్వాతే ఇంకేదైనా. నిజాయతీ, గౌరవం, అభిరుచితో కొన్ని సంవత్సరాలుగా క్రిట్‌కు సేవ చేసే అవకాశం నాకు లభించింది. దాన్ని మాత్రం కొనసాగిస్తాను. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు' అని రిధిమా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ బీభత్సంపై శిఖర్ ధావన్ ఆగ్రహం

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. అక్కడ జరుగుతున్న వరుస దాడులు, హత్యలు మానవత్వాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేస్తున్నాయి. తాజాగా ఒక హిందూ వితంతువుపై ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేయడమే కాకుండా, ఆమెను చెట్టుకు కట్టేసి జుట్టు కత్తిరించిన ఉదంతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కిరాతక చర్యపై టీమిండియా మాజీ ఆటగాడు శిఖర్ ధావన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "బంగ్లాదేశ్‌లో ఒక హిందూ వితంతువుపై జరిగిన క్రూరమైన దాడి గురించి చదివి నా మనసు వికలమైంది. ఎక్కడైనా, ఎవరిపైనా ఇలాంటి హింసను అంగీకరించలేము. బాధితురాలికి న్యాయం జరగాలని, ఆమెకు తగిన మద్దతు లభించాలని నేను ప్రార్థిస్తున్నాను" అని ధావన్ పోస్ట్ చేశారు. బంగ్లాదేశ్‌లో గత డిసెంబర్ నెల నుంచి హింసాత్మక ఘటనలు పెచ్చుమీరాయి. కేవలం రెండు నెలల వ్యవధిలోనే కనీసం ఆరుగురు హిందూ పురుషులను దారుణంగా హత్య చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. మృతులలో వ్యాపారులు, సామాన్య పౌరులు ఉన్నారు. వీరిని కాల్చి చంపడం లేదా కత్తులతో పొడిచి చంపడం వంటి దారుణాలకు పాల్పడుతున్నారు. తాజాగా వితంతువుపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘటన దేశవ్యాప్తంగా మైనారిటీ వర్గాల్లో భయాందోళనలను పెంచింది. మానవ హక్కుల సంఘాల ప్రకారం.. వందలాది హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి, ఆస్తులను లూటీ చేశారు. గతేడాది జూలైలో సింగపూర్‌లో జరిగిన తిరుగుబాటుకు కారకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణం తర్వాత బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. అప్పటి నుండి నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఈ రాజకీయ అశాంతిని ఆసరాగా చేసుకున్న మతోన్మాద శక్తులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమైందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మైనారిటీలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి. శిఖర్ ధావన్ కంటే ముందే మరికొందరు క్రీడాకారులు, ప్రముఖులు బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణ కోసం గొంతు వినిపించారు. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ అంశంపై చర్చ జరుగుతోంది. ఐపీఎల్, ఇతర క్రిట్ లీగ్స్ విషయంలో ఇప్పటికే భారత్-బంగ్లా మధ్య ఉద్రిక్తతలు ఉన్న తరుణంలో, ధావన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. క్రీడాకారులు కేవలం ఆటకే పరిమితం కాకుండా, సామాజిక అన్యాయాలపై స్పందించడాన్ని నెటిజన్లు సోషల్ మీడియాలో అభినందిస్తున్నారు.

వైభవ్ సూర్యవంశీ ఊచకోత..

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ మరోసారి దుమ్మురేపాడు. అండర్ 19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్ మూడో మ్యాచ్‌లో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ సెంచరీతో చెలరేగాడు. తనదైన విధ్వంసకర బ్యాటింగ్‌తో 63 బంతుల్లోనే శతకం సాధించాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్స్‌లతో 127 పరుగులు చేశాడు.అతనికి తోడుగా ఆరోన్ జార్జ్(106 బంతుల్లో 16 ఫోర్లతో 118) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ అండర్ 19 జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 393 పరుగులు చేసింది. సౌతాఫ్రికా బౌలర్లలో ఎంటాండో సోని(3/61) మూడు వికెట్లు తీయగా.. జాసన్ రోల్స్(2/59) రెండు వికెట్లు పడగొట్టాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ అండర్ 19 జట్టుకు ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 63 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. 171.62 స్ట్రైక్‌రేట్‌తో 10 సిక్స్‌లు, 9 ఫోర్లతో వీరవిహారం చేశాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అతను క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 227 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ కాసేపటికే ఆరోన్ జార్జ్ ఔటవ్వగా.. వేదాంత్ త్రివేది(34), మొహమద్ ఇనామ్(19 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) రాణించారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత అండర్ 19 టీమ్ 2-0తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ కూడా గెలిచి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ వరుసగా 11, 68, 127 పరుగులతో రాణించాడు. ఈ సిరీస్‌కు ముందు బిహార్ తరఫున విజయ్ హజారే ట్రోఫీ ఆడిన వైభవ్ సూర్యవంశీ.. అరుణాచల్ ప్రదేశ్‌పై 190 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. అతని ధాటికి లిస్ట్-ఏ క్రిట్ చరిత్రలోనే బిహార్ రికార్డ్ స్కోర్ నమోదు చేసింది.

వరల్డ్‌కప్‌నకు కివీస్ జట్టు ప్రకటన

శాంట్నర్ కప్టెన్సీలో బరిలోకి కివీస్

2026 వరల్డ్?కప్?నకు న్యూజిలాండ్ తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు మిచెల్ శాంట్నర్ ?ప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే ఇటీవల వెస్టిండీస్?తో టెస్టు సిరీస్‌లో అదరగొట్టిన పేసర్ జాకబ్ డఫ్ఫీకి ఈ జట్టులో చోటు దక్కింది. దీంతో 31ఏళ్ల డఫ్ఫీ తొలిసారి తన ?రీర్‌లో వరల్డ్‌కప్ టోర్నీ ఆడనున్నాడు. ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, డేవన్ కాన్వే, డారిల్ మిచెల్, టిమ్ సైఫర్ట్‌లతో బ్యాటింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తుంది. కాన్వేతోపాటు ఫిన్ అలెన్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇక ?ప్టెన్ శాంట్నర్, ఇష్ సోధి, మిచెల్ బ్రేస్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర నాలుగురు ఆల్‌రౌండర్లను ఎంపిక చేశారు. ఈ ప్లేయర్లు బ్యాటింగ్‌తోనే కాకుండా బౌలింగ్‌లోనూ రాణించగల సత్తా ఉన్నవాళ్లు. అలాగే మ్యాచ్ హెన్రీ, లాకీ ఫెర్గూసన్, ఆడమ్ మిల్నే, జిమ్మి నీషమ్ లాంటి టాప్ క్లాస్ బౌలర్లతో బౌలింగ్ విభాగం దుర్భేద్యంగా కనిపిస్తుంది. ఈ స్టార్ బౌలర్ల క్యాంప్‌లో ఆర్సీబీ స్టార్ జాకబ్ డఫ్ఫీ ఉండనున్నాడు. అలా బ్యాటింగ్, బౌలింగ్‌లో కివీస్ జట్టు పటిష్ఠంగా కనిపిస్తుంది.ఐపీఎల్ స్టార్ ఫ్రాంచైజీ ఇటీవల అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో జాకబ్ డఫ్ఫీని రూ.2 కోట్ల బేస్‌ప్రైజ్‌కు దక్కించుకుంది. గతేడాది డిసెంబర్‌లో అతడు వెస్టిండీస్?పై టెస్టు సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడాడు. ప్రస్తుతం భీకర ఫామ్‌లో ఉన్న డఫ్ఫీని కివీస్ బోర్డు వరల్డ్‌కప్ ఎంపిక చేసింది. 2025లో డఫ్ఫీ మొత్తం 39 ఇన్నింగ్స్‌ల్లో 17.11 యావరేజ్‌తో 81 వికెట్లు నేలకూల్చాడు. దీంతో అతడు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సర్ రిచర్డ్ హాడ్లీ 40ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. రిచర్డ్ హాడ్లీ 1985వ సంవత్సరంలో 29 ఇన్నింగ్స్‌లో 79 వికెట్లు తీసి ఈ రికార్డ్ నెలకొల్పాడు. ఇక ప్రస్తుతం అద్భుతమై ఫామ్?లో ఉన్న డఫ్ఫీని వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్‌నుంచే బరిలోకి దింపడం పక్కా!భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా వచ్చే నెల 07న టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ 08న జరగనుంది. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే శ్రీలంకలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. లేదంటే భారత్‌లోనే తుది పోరు ఉంటుంది. ఈ టోర్నీ కోసం ఇప్పటికే భారత్ సహా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికాతో సహా అనేక దేశాలు తమతమ జట్లను ప్రకటించేశాయి. ఇంకా మరికొన్ని జట్లు తమతమ స్క్వాడ్‌లను ప్రకటించాల్సి ఉంది.

వరల్డ్‌కప్‌కు న్యూజిలాండ్ జట్టు : మిచెల్ శాంట్నర్ (?ప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫ్ఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి

న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు సిద్ధమైన శ్రేయస్ అయ్యర్

భారత క్రిట్ జట్టుకు శుభవార్త, ఎందుకంటే వన్డే జట్టు వైస్?ప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఫిట్ అని ప్రకటించారు. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న భారత్-న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో అయ్యర్ ఆడవచ్చు. BCCI భారత జట్టులో చేర్చింది, అయితే శ్రేయస్ అయ్యర్ ఆడటం అతని ఫిట్‌నెస్ ఆధారంగా ఉంటుందని కూడా చెప్పింది. దైనిక్ జాగరణ్ ప్రకారం, న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌గా ఉన్నాడు. గత కొన్ని రోజులుగా BCCI సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతని శిక్షణ పూర్తయింది. నేషనల్ క్రిట్ అకాడమీ హెడ్ VVS లక్ష్మణ్ ఇ-మెయిల్ ద్వారా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ నివేదికను సమర్పించారు.భారత జట్టులోకి తిరిగి రాకముందు శ్రేయస్ అయ్యర్ 2 మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. అతను విజయ్ హజారే ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో పునరాగమనం చేశాడు. ఆ మ్యాచ్‌లో ముంబై తరపున ఆడుతూ అయ్యర్ 82 పరుగులు చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో మిగిలిన లీగ్ మ్యాచ్‌లకు అయ్యర్‌ను ముంబై జట్టుకు ?ప్టెన్‌గా నియమించారు. అతను జనవరి 8న పంజాబ్‌తో తన రెండో మ్యాచ్ ఆడనున్నాడు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో క్యాచ్ పడుతున్న సమయంలో శ్రేయస్ అయ్యర్‌కు గాయ-మైంది. రక్తస్రావం కారణంగా అతని పరిస్థితి చాలా తీవ్రంగా మారింది, అతను ICUలో కూడా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు సుదీర్ఘ చికిత్స ప్రక్రియ తర్వాత అయ్యర్ పూర్తిగా కోలుకున్నాడు. న్యూజిలాండ్ ODI సిరీస్ కోసం భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (?ప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (వైట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్?ప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వైట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

మహిళల కోసం జెమిమా రోడ్రిగ్స్ సరికొత్త అవతారం

మహిళా క్రికెటర్ జెమిమా రోడ్రిగ్స్ మైదానంలో ఎంత చురుగ్గా ఉంటారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆమె అదే ఉత్సాహంతో మహిళల సాధికారత, భద్రత దిశగా ఒక కీలక అడుగు వేశారు. మహిళల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా హెల్మెట్‌లను రూపొందించే ట్వారా కంపెనీతో జెమిమా దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆమె కంపెనీలో ఈక్విటీ భాగస్వామిగా వ్యవహరిస్తారు. మహిళలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, తమ రక్షణను తామే చూసుకోవాలనే స్ఫూహ కల్పించడంలో జెమిమా క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. ఈ భాగస్వామ్యం గురించి జెమిమా రోడ్రిగ్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "క్రీడలు మనకు క్రమశిక్షణ, నిలకడ, నమ్మకాన్ని నేర్పుతాయి. సామాన్య మహిళలకు వారి దైనందిన జీవితం కూడా ఇవే విషయాలను నేర్పుతుంది. మహిళలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటే వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అలాగే సరైన భద్రత ఉంటే వారికి మరింత ధైర్యం వస్తుంది. ట్వారా కంపెనీ ఈ రెండు అంశాలపై దృష్టి సారించింది. అందుకే ఈ భాగస్వామ్యం నాకు వ్యక్తిగతంగా చాలా సంతోషాన్ని ఇస్తోంది" అని ఆమె తెలిపారు. భవిష్యత్తులో మహిళా రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్లను తీసుకురావడంలో జెమిమా తన సలహాలను కూడా అందించనున్నారు. ట్వారా వ్యవస్థాపకురాలు అల్పనా పరీదా మాట్లాడుతూ.. జెమిమా వంటి స్ఫూర్తిదాయకమైన క్రీడాకారిణి తమ కంపెనీలో చేరడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. జెమిమాలో ఉన్న క్రమశిక్షణ, ఉత్సాహం, లక్ష్యం పట్ల ఉన్న స్పష్టత.. తమ కంపెనీ ఆలోచనలతో సరిగ్గా సరిపోతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ కంపెనీ హెల్మెట్‌లు ఆన్‌లైన్ ద్వారా దేశవ్యాప్తంగా 600కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

మా ఇంటి బంగారంతో సమంత పలకరింపు

సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

ధురంధర్ సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్నది. ఆ ఫిల్మ్ కలెక్షన్ల జోరు తగ్గడం లేదు. తాజాగా ఆ ఫిల్మ్ ఓ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన హిందీ భాష చిత్రంగా ధురంధర్ ఘనత సాధించింది. ఇప్పటి వరకు హిందీ భాషలో ధురంధర్ సినిమా రూ.1240 కోట్లు ఆర్జించినట్లు ఫిల్మ్ మేకర్స్ పేర్కొన్నారు. ఆదిత్య ధార్ డైరక్షన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా ప్రస్తుతం సంచలనాలు నమోదు చేస్తున్నది. జియో స్టూడియోస్ ప్రకారం ఆ ఫిల్మ్ కేవలం హిందీ భాషలోనే ఇప్పటి వరకు 1240 కోట్లు ఆర్జించింది. భారత్‌లో ఇప్పటి వరకు 968 కోట్లు ఆర్జించింది. ఇక విదేశాల్లో ఆ సినిమాకు 272 కోట్లు వచ్చాయి. దురంధర్ 2 చిత్రాన్ని మాత్రం హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆ ఫిల్మ్ ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానున్నది. అయితే తొలి పార్ట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న కారణంగా.. ఆ ఫిల్మ్ సీక్వెల్‌ను పలు ఇతర భారతీయ భాషల్లో రిలీజ్ చేసే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు. రిలీజైన తర్వాత ధురంధర్ చిత్రం హిందీ భాషలో పలు రికార్డులు నెలకొల్పింది. కేవలం 16 రోజుల్లోనే ఇండియాలో 500 కోట్లు వసూల్ చేసింది. ఇది బాలీవుడ్‌లో రికార్డు. ఇక ఆ తర్వాత అదే వేగంతో 600, 800, వెయ్యి కోట్ల క్లబ్‌కు చేరుకున్నది.

ఆ రెండు చిత్రాలకు హైకోర్టులో ఊరట

టికెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు

'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

ప్రేక్షక మహాశయులకు పండుగ షురూ..

రవితేజ కొత్త సినిమా ట్రైలర్ అదిరిపోయింది

సంక్రాంతికి మాస్ మహారాజా రవితేజ నుంచి వస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' (బీఎండబ్ల్యూ). కిశోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటించారు.

ఫ్యామిలీ ఆడియెన్స్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిన ఈ సినిమా సంక్రాంతి బరిలో నిలవగా, జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో పాటు 'బెల్ల బెల్లా', 'అద్దం ముందు నిలబడి', 'వామ్మో వాయ్యో' సాంగ్స్ చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. ఈ క్రమంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ట్రైలర్‌ను గమనిస్తే, ఈ సినిమా పూర్తిగా ఫ్యామిలీ ఆడియెన్స్‌ను లక్ష్యంగా చేసుకుని తెరకెక్కినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఓ వైపు ఇల్లాలు, మరో వైపు ప్రియురాలు మధ్య నలిగిపోయే పాత్రలో రవితేజ కనిపించారు. ఈ పాత్రలో ఆయన చూపించిన ఎమోషన్, ఎనర్జీ కథకు మంచి బలంగా నిలుస్తాయి. రవితేజ మార్క్ ఎనర్జీ, టైమింగ్‌తో కూడిన కామెడీ ట్రైలర్ అంతటా ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులను హండ్రెడ్ పర్సెంట్ ఎంటర్‌టైన్ చేసే కంటెంట్‌తో సినిమా రూపొందిందనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగిస్తోంది. ఈ మధ్య గన్నులు, కత్తులు, జాతర ఫైట్లు.. ఇలా తెగ చేసేసాను.. ఇక మా ఫ్యామిలీ డాక్టర్ బ్రేక్ తీసుకోమన్నాడు అంటూ రవితేజ డైలాగ్‌తో ట్రైలర్ షురూ అయింది. రామ్ లైఫ్‌లో ప్రేమ, పెళ్లి ఏదైనా సరే.. అది నాతోనే మొదలవుతుంది.. నాతోనే ఎండ్ అవుతుందని డింపుల్ అంటే, ఏ రిలేషన్ అయిన మనం కలిసే పర్సన్ బట్టి డిపెండ్ అయి ఉంటుంది.. అని ఆషికా రవితేజ లైన్ లోకి వచ్చింది. ఇలా వీరిద్దరితో సాగించిన రవితేజ యవ్వారం.. చివరకు ఎలాంటి స్టేజీకి వచ్చిందనేది ఇంట్రెస్టుగా చూపించారు. హీరోయిన్స్ డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ స్టైలిష్ లుక్స్‌తో ఇంప్రెస్ చేయగా, వెన్నెల కిషోర్, సునీల్, మురళి ధర్ గౌడ్ తమదైన కామెడీ టైమింగ్‌తో నవ్వులు పూయించారు. మొత్తంగా ట్రైలర్ చూస్తే, ఫ్యామిలీతో కలిసి థియేటర్‌కు వెళ్లేలా చేసే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే క్లారిటీ ఇస్తుంది. కథ విషయానికి వస్తే.. రామ్ పాత్రలో రవితేజ హ్యాపీ మ్యారీడ్ మ్యాన్‌గా కనిపిస్తాడు. అయితే బిజినెస్ పనిమీద స్పెయిన్‌కు వెళ్లి ఆషికా రంగనాథ్‌తో ఎఫైర్ పెట్టుకుంటాడు. ఓవైపు భార్య, మరోవైపు ప్రియురాలు ఎమోషన్స్ మధ్య నలిగిపోతూ, గైడెన్స్ కోసం ఒక సైకాలజిస్ట్ (మురళీధర్ గౌడ్)ని కలుస్తాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య రామ్ ఎలాంటి నిర్ణయాలతో లైఫ్ ముందుకు ఎలా లాగాడు అనేది మెయిన్ కాన్సెప్ట్ అని తెలుస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్క్రీన్ ప్లే, కామెడీ, ఎమోషనల్ సీన్స్ సినిమాకు మెయిన్ అస్సెట్‌గా నిలిచే ఛాన్స్ ఉంది.

దృశ్యం-3 ఏప్రిల్‌లో విడుదల

మలయాళం నుంచి క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చి దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ప్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడీ ప్రాంచైజీలో అందరినీ మెస్మరైజ్ చేసేందుకు మరోసారి దృశ్యం 3 కూడా వస్తోంది. మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 గత సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ఇక ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రకటన రానే వచ్చింది. దృశ్యం ఎంతోమందిని ప్రభావితం చేస్తూ ఇప్పటికీ క్యూరియాసిటీతో ఎదురుచూసేలా చేస్తున్న సినిమా అని అన్నాడు డైరెక్టర్ జీతూ జోసెఫ్. ఎలాంటి భారీ అంచనాలు పెట్టుకోకుండా చూసే ప్రాంచైజీ ఇదని.. దృశ్యం 3ఏప్రిల్ తొలివారంలో మీ ముందుకు వస్తోందని ప్రకటించాడు. మొత్తానికి మూవీ లవర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టు రిలీజ్‌కు సంబంధించి డైరెక్టర్ జీతూ జోసెఫ్ క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ చాలా రోజుల క్రితం షేర్ చేసిన ఫొటో ఒకటి ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. దశ్యం ప్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861